# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | శుక్రవారం | 22-12-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 313 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## అల్లు అర్జున్ ప్రెస్ మీట్ పై మంత్రి శ్రీధర్ బాబు స్పందన

సంధ్య థియేటర్ ఘటనపై అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు హీరో అల్లు అర్జున్ ప్రెస్ మీట్ పెట్టి వివరణ ఇచ్చిన సంగతి తెలిసిందే. అనుమతులు ఉన్నందునే తాను థియేటర్ వద్దకు వెళ్లానని, తొక్కిసలాట గురించి థియేటర్ లోపల పోలీసులు ఎవరూ తనతో మాట్లాడలేదని అల్లు అర్జున్ స్పష్టం చేశారు.

## మహిళలు డబ్బు కోసం దేహీ అనకూడదు

మహిళలు ఎప్పుడూ తమను తాము తక్కువ చేసుకోకూడదు. అవకాశాలు ఇవ్వాలేకానీ ఆడవారు అద్భుతాలు సృష్టిస్తారని సీఎం చంద్రబాబు అర్ధాంగి నారా భువనేశ్వరి అన్నారు. వారు ఎప్పుడూ డబ్బు కోసం దేహీ అనకూడదని అభిప్రాయపడ్డారు. కుప్పం నియోజకవర్గ పర్యటనలో భాగంగా 3వ రోజున ఆమె శాంతిపురం, మొరసనపల్లిలో పర్యటించారు.

# కువైట్ లో పర్యటిస్తున్న భారత ప్రధాని

- 43 ఏళ్ల తర్వాత తొలిసారి కువైట్ లో పర్యటిస్తున్న భారత ప్రధాని
- 1981లో కువైట్ లో పర్యటించిన ఇందిరాగాంధీ
- కువైట్ రాజుతో పలు అంశాలపై చర్చలు జరపనున్న మోదీ



న్యూఢీల్లీ,డిసెంబర్21,(నిజం చెపుతాం) భారత ప్రధాని నరేంద్ర మోదీ కువైట్ కు బయల్దేరారు. కువైట్ లో ఆయన రెండు రోజుల పాటు పర్యటించనున్నారు. భారత ప్రధాని కువైట్ లో పర్యటించనుండటం 43 ఏళ్ల తర్వాత ఇదే తొలిసారి. దీంతో, మోదీ పర్యటనకు ప్రాధాన్యత నెలకొంది. 1981లో అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ కువైట్ లో పర్యటించారు. 2009లో నాటి ఉప రాష్ట్రపతి హమీద్ అన్సారీ ఆ దేశంలో పర్యటించారు. కువైట్ పర్యటనలో ఆ దేశ రాజు అమీర్ షేక్ మెషల్ అల్ అహ్మద్ అల్ జబ్బర్ అల్ సభాతో మోదీ సమావేశమవుతారు. ఈ సందర్భంగా ఇరు దేశాల మధ్య బంధం మరింత బలోపేతమయ్యే దిశగా ఇరువురు చర్చలు జరపనున్నారు. వాణిజ్యం, పెట్టుబడులు, ఇంధన సహకారం, సంస్కృతి తదితర అంశాలపై ప్రధానంగా చర్చించనున్నారు. కువైట్ లో నివసిస్తున్న భారతీయులతో కూడా మోదీ సమావేశం కానున్నారు. వారిని ఉద్దేశించి ప్రసంగించనున్నారు.

## ఇకపై బెనిఫిట్ షోలు,

# టికెట్ రేట్ల పెంపు ఉండదు...

### మహిళ మృతి చెందినా అల్లు అర్జున్ థియేటర్ నుంచి వెళ్లలేదన్న రేవంత్

- అల్లు అర్జున్ పై రేవంత్ రెడ్డి ఫైర్..
- అల్లు అర్జున్ ను డీసీపీ బలవంతంగా కారు ఎక్కించారని వెల్లడి
- బయటకు వచ్చిన తర్వాత కూడా కారు రూఫ్ టాప్ నుంచి చేతులు ఊపారని ఆగ్రహం
- ప్రపంచంలో ఇలాంటి మనుషులు కూడా ఉంటారా?



హైదరాబాద్,డిసెంబర్21,(నిజం చెపుతాం) సినీ హీరో అల్లు అర్జున్ పై శాసనసభ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. అల్లు అర్జున్ మనిషేనా అని ప్రశ్నించిన రేవంత్... ప్రపంచంలో ఇలాంటి మనుషులు కూడా ఉంటారా? అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తొక్కిసలాటలో మహిళ చనిపోయిందని, థియేటర్ బయట పరిస్థితి బాగోలేదని, మీరు ఇక్కడ నుంచి వెంటనే వెళ్లిపోకపోతే పరిస్థితి అదుపుతప్పుతుందని డీసీపీ చెప్పినా... సినిమా చూసి వెళతానని అల్లు అర్జున్ చెప్పారని మండిపడ్డారు. మీరు వెళ్లకపోతే మిమ్మల్ని అరెస్ట్ చేయాల్సి వస్తుందని డీసీపీ హెచ్చరించి, ఆయనను బలవంతంగా కారులో ఎక్కించారని తెలిపారు. బయటకు వచ్చిన తర్వాత కూడా అక్కడి నుంచి నేరుగా వెళ్లిపోకుండా... కారు రూఫ్ టాప్ నుంచి బయటకు వచ్చి, చేతులు ఊపుతూ వెళ్లాడని విమర్శించారు. అంత జరిగిన తర్వాత కూడా చేతులు ఊపుతూ ఉన్నాడంటే ఏమనుకోవాలని ప్రశ్నించారు. ఒక మహిళ మృతికి అల్లు అర్జున్ కారణమని చెప్పారు. ఇకపై సినిమాలకు బెనిఫిట్ షోలు వేసుకోవడానికి, టికెట్ రేట్లను పెంచుకోవడానికి అనుమతించబోమని రేవంత్ స్పష్టం చేశారు. తాను ముఖ్యమంత్రిగా ఉన్నంత వరకు బెనిఫిట్ షోలు కుదరవని, టికెట్ ధరల పెంపు ఉండదని అన్నారు.



# అదొక యాక్సిడెంట్...

- నేను మాట్లాడుతున్నది ఏ వ్యక్తిని ఉద్దేశించి కాదు: అల్లు అర్జున్
- మంత్రులది కూడా అదే బాణీ
- అల్లు అర్జున్ పై తీవ్ర ఆరోపణలు చేసిన రేవంత్ రెడ్డి, అక్బరుద్దీన్ ఒవైసీ
- అసెంబ్లీలో ఇవాళ అల్లు అర్జున్ పై నిప్పులు చెరిగిన ముఖ్యమంత్రి
- తీవ్ర మనస్తాపంతో మీడియా ముందుకు వచ్చిన అల్లు అర్జున్

హైదరాబాద్,డిసెంబర్21,(నిజం చెపుతాం) తెలంగాణ అసెంబ్లీలో ఇవాళ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎంఐఎం ఫ్లోర్ లీడర్ అక్బరుద్దీన్ ఒవైసీ తదితరులు చేసిన తీవ్ర ఆరోపణల పట్ల టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తీవ్ర మనస్తాపంతో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఆ రోజున జరిగింది అత్యంత దురదృష్టకరమైన సంఘటన అని వెల్లడించారు. ఈ ఘటనలో రేవతి అనే మహిళ మృతి చెందడం తనను కలచివేసిందని, ఆమె కుటుంబానికి, ముఖ్యంగా ఆమె భర్తకు సంతాపం తెలియజేస్తున్నానని పేర్కొన్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వాళ్లబ్బాయి శ్రీతేజ్ త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నానని తెలిపారు. "జరిగిన ఘటనలో ఎవరి తప్పు లేదు... అదొక దురదృష్టకరమైన యాక్సిడెంట్. మేం ఒక మంచి సినిమా అందించాలని శ్రమించాం... థియేటర్ వాళ్లు కూడా ఒక మంచి సినిమా వేయాలని తాపత్రయపడ్డారు... పోలీసులు కూడా శక్తిమేర రక్షణ కల్పించాలని కృషి చేశారు... అయినప్పటికీ కూడా ఆ ఘటన జరిగింది. అందుకు ఎవరూ బాధ్యులు కారు. ఆ ఘటనకు దారి తీసిన పరిస్థితులు ఎవరి నియంత్రణలో లేవు. ఆ కుటుంబానికి జరిగింది తీరని నష్టం. అందుకు వారికి సంతాపం తెలియజేసుకుంటున్నాను. సినీ రంగానికి చెందిన వ్యక్తిగా నా జీవిత లక్ష్యమే... థియేటర్లకు వచ్చిన ప్రేక్షకులను ఎంటర్టయిన్ చేయడం.

## పుష్ప-2 సినిమాతో ఆఖరు...

# అవన్నీ ఆపేస్తున్నాం..

- బాలుడు శ్రీతేజ్ ను మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

హైదరాబాద్,డిసెంబర్21,(నిజం చెపుతాం) సంధ్య థియేటర్ తొక్కిసలాటలో తీవ్ర గాయాలతో ఆసుపత్రిపాలైన బాలుడు శ్రీతేజ్ ను తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఈ సాయంత్రం పరామర్శించారు. అనంతరం ఆయన ఆసుపత్రి వెలుపల మీడియాతో మాట్లాడారు. పుష్ప-2 ప్రీమియర్ షో చూసేందుకు రేవతి అనే మహిళ తన భర్త, కుమారుడితో శ్రీతేజ్ థియేటర్ వద్దకు వచ్చారని, అదే సమయంలో అల్లు అర్జున్ రావడంతో ఆయనను చూసేందుకు జనం ఎగబడ్డారని కోమటిరెడ్డి వెల్లడించారు. ఈ తొక్కిసలాటలో రేవతి, అమె కుమారుడు కిందపడిపోయారని... రేవతి మృతి చెందగా, శ్రీతేజ్ బాగా దెబ్బలు తగిలాయని వివరించారు. ఇంత జరిగినా హీరో గానీ, నిర్మాత గానీ ఏమీ పట్టించుకోకుండా వెళ్లి థియేటర్ బాల్కనీలో కూర్చుని సినిమా చూశారని కోమటిరెడ్డి ఆరోపించారు. థియేటర్ బయట పరిస్థితి ఏమీ బాగా లేదు సార్... మీరు వెళ్లిపోండి అని ఏసీపీ చెప్పినా వినిపించుకోకపోవడంతో, డీసీపీ వెళ్లి గట్టిగా మందలింపు ధోరణితో చెప్పాల్సి వచ్చిందని అన్నారు. అయినప్పటికీ, సినిమా అయిపోయే



దాకా చూసి, మళ్లీ వాహనం రూఫ్ టాప్ నుంచి చెయ్యి ఊపుకుంటూ వెళ్లారని మంత్రి కోమటిరెడ్డి పేర్కొన్నారు.



## అప్పు మీద చర్చించడానికి

# ఇప్పటికీ నేను రెడీ

## హరీశ్ రావు సవాల్

- గత ప్రభుత్వం రూ.6.40 లక్షల కోట్లు అప్పు చేసిందన్న రేవంత్ రెడ్డి
- సీఎం గోబెల్స్ ను మించిపోయారన్న హరీశ్ రావు
- తాము చేసిన అప్పు రూ.4.17 లక్షల కోట్లే అని స్పష్టీకరణ

హైదరాబాద్,డిసెంబర్21,(నిజం చెపుతాం) బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న పదేళ్లలో రూ.6.40 లక్షల కోట్ల అప్పులు చేశారని ఇవాళ అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించడం తెలిసిందే. అప్పులు చేసి కూడా ఇంకా సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని... కాంగ్రెస్ ప్రభుత్వం రూ.1.27 లక్షల కోట్ల అప్పు చేసిందని అంటున్నారని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. మీరు చేసిన అప్పులకు వడ్డీలు కట్టడానికే మేం అప్పులు చేయాల్సి వస్తోందని బీఆర్ఎస్ పై ధ్వజమెత్తారు. ఈ నేపథ్యంలో, మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు మీడియాతో మాట్లాడుతూ రేవంత్ రెడ్డిపై విమర్శనాస్త్రాలు సంధించారు. అబద్ధాలు చెప్పడంలో ముఖ్యమంత్రి గోబెల్స్ ను మించిపోయాడని అన్నారు.



## ఏపీలో మరోసారి భూకంపం..

- ప్రకాశం జిల్లాలో స్వల్ప భూప్రకంపనలు

ప్రకాశం జిల్లా,డిసెంబర్21,(నిజం చెపుతాం ఆంధ్రప్రదేశ్‌లో మరోసారి స్వల్ప భూకంపం సంభవించింది. ప్రకాశం జిల్లాలోని ముండ్లమూరు మండలంలో శనివారం ఉదయం స్వల్ప భూప్రకంపనలు నమోదయాయి. ముండ్లమూరు, తాళ్లూరు మండలాల్లో పలు చోట్ల భూమి కంపించింది.





## బాలుడు శ్రీతేజ్ హెల్త్ బులెటిన్

# విడుదల చేసిన కిమ్స్

హైదరాబాద్,డిసెంబర్21,(నిజం చెపుతాం) సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట ఘటనలో తీవ్రంగా గాయపడిన 9 ఏళ్ల బాలుడు శ్రీతేజ్ హైదరాబాదులోని కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సంగతి తెలిసిందే. కాగా, శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితిపై కిమ్స్ ఆసుపత్రి తాజాగా హెల్త్ బులెటిన్ విడుదల చేసింది. ప్రస్తుతం శ్రీతేజ్ ఆరోగ్యం నిలకడగా ఉందని వెల్లడించింది. శ్రీతేజ్ కు వెంటిలేటర్ తొలగించామని, వెంటిలేటర్ లేకుండానే శ్రీతేజ్ శ్వాస తీసుకోగలుగుతున్నాడని వివరించింది. శ్రీతేజ్ కు అప్పుడప్పుడు జ్వరం వస్తోందని, అయితే నిన్నటి కంటే ఇవాళ శ్రీతేజ్ ఆరోగ్యం మెరుగైందని కిమ్స్ ఆసుపత్రి పేర్కొంది.డిసెంబరు 4వ తేదీ రాత్రి హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్స్ లోని సంధ్య థియేటర్ లో పుష్ప-2 ప్రీమియర్ షో ప్రదర్శించారు. ఈ షోకి హీరో అల్లు అర్జున్ కూడా విచ్చేశారు. ఈ క్రమంలో, భారీ తొక్కిసలాట జరిగి రేవతి అనే మహిళ మృతి చెందింది. ఆమె కుమారుడు శ్రీతేజ్ కు తీవ్ర గాయాలయ్యాయి. బాలుడికి బ్రెయిన్ డ్యామేజి జరిగినట్టు సిటీ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ ఇటీవల వెల్లడించారు.

# అల్లూరి జిల్లాలో పవన్ పర్యటన

- ఓట్ల కోసం తాము పనిచేయడంలేదని స్పష్టీకరణ



అల్లూరి,డిసెంబర్21,(నిజం చెపుతాం ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అల్లూరి సీతారామరాజు జిల్లా బల్లగరువులో పర్యటించారు. అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ... పంచాయతీరాజ్ శాఖ తీసుకున్నందుకు తాను ప్రజలకు ఏదైనా చేయగలుగుతున్నాను అంటే అందుకు కారణం ప్రజలు ఓట్లేసి కూటమి ప్రభుత్వాన్ని గెలిపించడమేనని అన్నారు. అధికారంలో ఉండడం వల్లే ప్రజలకు మేలు చేయగలుగుతున్నానని వివరించారు. ఒకటి కాదు, రెండు కాదు... 164 అసెంబ్లీ సీట్లు, 21 ఎంపీ స్థానాలు ఇచ్చారని వ్యాఖ్యానించారు.

# బంగాళాఖాతంలో కొనసాగుతున్న వాయుగుండం

- విశాఖకు చేరువగా వచ్చే అవకాశముందంటున్న కొన్ని వెదర్ మోడల్స్

అమరావతి,డిసెంబర్21,(నిజం చెపుతాం) పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో కొనసాగుతున్న వాయుగుండం విశాఖపట్నంకు దక్షిణ ఆగ్నేయ దిశలో 430 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది. ఇది గంటకు 12 కిలోమీటర్ల వేగంతో పయనిస్తోందని ఐఎండీ అమరావతి విభాగం వెల్లడించింది. ఇది తూర్పు ఈశాన్య దిశగా పయనిస్తూ... దాని తీవ్రతను అనుసరించి తదుపరి 12 గంటల పాటు వాయుగుండంగానే కొనసాగుతుందని, ఆ తర్వాత సముద్రంలో క్రమంగా బలహీనపడుతుందని వివరించింది. కాగా, కొన్ని వెదర్ మోడల్స్ పేర్కొన్న ప్రకారం.... బలహీనపడిన అనంతరం ఇది విశాఖ తీరానికి చేరువగా వస్తుందని, ఉత్తరాంధ్రలో వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలుస్తోంది.

# విద్యార్థులు గణిత శాస్త్రంలో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు

**- శ్రీనివాస్ రామానుజన్ ను ఆదర్శంగా తీసుకోవాలి**

**- ఆకట్టుకున్న గణిత ప్రదర్శనలు -**

**- ప్రిన్సిపాల్ ఎన్. సుధాకర్**

చౌటుప్పల్,డిసెంబర్ 21(నిజం చెపుతాం): గణిత శాస్త్రంలో రాణించిన విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని మహాత్మ జ్యోతిబాపూలే ప్రిన్సిపల్ ఎన్. సుధాకర్ తెలిపారు. ఆదివారం గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని ఒకరోజు ముందుగా శనివారం కొత్తగూడెం పరిధిలోని మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాల కళాశాలలో ప్రిన్సిపాల్ ఎన్. సుధాకర్ గణిత ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో వారితో కలిసి శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ... ప్రతి విద్యార్థి గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ ను ఆదర్శంగా తీసుకొని గణితంపై ఆసక్తిని, మెలకువలను తెలుసుకొని ముందుకు సాగాలన్నారు. గణితం పట్ల విద్యార్థులు తమలో ఉన్న భయాన్ని పోగొట్టుకొని ఆసక్తిని పెంచుకుంటే ఎన్నో అద్భుతాలు సాధించడానికి అవకాశం ఉంటుందన్నారు. భారతదేశానికి చెందిన శ్రీనివాస్ రామానుజన్ చిన్న వయసులోనే గొప్ప గొప్ప సిద్ధాంతాలను కనుగొని దేశ విదేశాలలో భారతదేశ ఖ్యాతిని నిలిపిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు.గణిత ఎగ్జిబిషన్లో విద్యార్థులు తయారుచేసిన పలు ప్రయోగాలను చూసి విద్యార్థులను ఆయన అభినందించారు.



**ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శనలు...**

పాఠశాల విద్యార్థులు తాము తయారుచేసిన పలు ప్రయోగాలను పాఠశాలలో ఏర్పాటుచేసిన గణిత ప్రదర్శనలో గణిత సంకేతాలను,గణిత చిహ్నాలను,ప్రయోగాలను ప్రదర్శించి చూపరులను ఆకట్టుకున్నారు.గణిత ఉపాధ్యాయులు సుమలత,లావణ్య, శోభారాణి,పి.అనూష, మహేందర్ రెడ్డి, రాజేష్,మునిరాతి శేఖర్ ల ఆధ్వర్యంలో విద్యార్థులకు క్విజ్, గణిత ఉపన్యాస పోటీలను నిర్వహించారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ సుధాకర్,ఏటిపి అనురాగిణి,గణిత ఉపాధ్యాయుల చేతులమీదుగా బహుమతులను విద్యార్థులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు,పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయంగా ఎదుర్కోలేక కాంగ్రెస్ తెరతీసిన అక్రమ కేసుల డ్రామా ను ప్రజలు గమనిస్తున్నారు..

**- బిఆర్ఎస్వి యాదాద్రి భువనగిరి జిల్లా నాయకులు బంగారు వెంకటేష్**



సంస్థాన్ నారాయణపురం,డిసెంబర్21,(నిజం చెపుతాం):బీఆర్ఎస్ ని రాజకీయంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ని ఎదుర్కోలేక ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను లక్ష్యం చేసుకొని కాంగ్రెస్ ప్రభుత్వం తెరతీసిన అక్రమాకేసుల డ్రామాను ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని బిఆర్ఎస్వి యాదాద్రి భువనగిరి జిల్లా నాయకులు బంగారు వెంకటేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు.వారు మాట్లాడుతూ కేటీఆర్ ప్రశ్నలకు సమాధానం చెప్పలేక కక్ష సాధింపు చర్యలు చేస్తు%శీ%దన్నారు.2023 లో దేశంలో అనేక నగరాలను కాదని హైదరాబాద్ ను ఫార్ములా,ఈ రేస్ కోసం ఎంచుకోవడం మనకు గర్వకారణం.ఈ రేస్ నిర్వహించిన ప్రముఖ నగరాల్లో న్యూయార్క్,లండన్,బెర్లిన్,బీజింగ్ వంటి నగరాల సరసన హైదరాబాద్ ను నిలబెట్టింది కేటీఆర్.కానీ కాంగ్రెస్ రాగానే కేవలం కక్షసాధింపు గా ఈ రేస్ ను రద్దు చేసింది.ఇప్పుడు కేటీఆర్ మీద అక్రమ కేసులో నమోదు చేసింది ఈ రేవంత్ ప్రభుత్వం.అసలు రాష్ట్ర ప్రభుత్వం నేరుగా ఫార్ములా,ఈ రేస్ నిర్వాహకులకు కట్టిన ఫీజును పట్టుకొని అవినీతి అనడమే తప్పు.రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగా హైదరాబాద్,తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ ని దెబ్బ తీసే దుందుడుకు చర్యలు రేవంత్ రెడ్డి పతనానికి దారి తీస్తాయి.నిజం న్యాయస్థానాల సాక్షిగా తేలుతుంది.ప్రజా కోర్టులో కూడా రేవంత్ రెడ్డి కి శాస్తి జరగడం ఖాయం.అసెంబ్లీలో చర్చకు ధైర్యం చేయలేక రేవంత్ రెడ్డి,బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై అక్రమ కేసులతో భయాందోళనలకు గురిచేసే ప్రయత్నం చేయడం ఆయన అమాయకత్వం తప్ప మరొకటి కాదన్నారు.

# పేరుకే కుబేరులు అంబారికి పేదరికలు..

**- అయ్యప్ప దేవాలయానికి కోట్లలో ఆదాయం**

**- ఖర్చు పెట్టడంలో కమిటీ పెద్దల నిర్వాకం**

**- అయ్యప్ప స్వాములు లేకుండా అంబారి ఊరేగింపు**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో డిసెంబర్ 21(నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో గత పది సంవత్సరాలుగా శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం ఆధ్వర్యంలో భువనగిరి పట్టణ హనుమాన్ వాడ శ్రీ లక్ష్మీ నారాయణ దేవాలయం నుండి అంబారి ఊరేగింపు కొనసాగడం ఆనవాయితీగా వస్తుంది. ఈ అంబారీలో గరుడ పక్షి రావడం ఒక ప్రత్యేకత కానీ ఆలయ కమిటీ నిర్లక్ష్యం వలన అంబారీలో స్వాముల కనుమరువు. ఆలయానికి కోట్లలో ఆదాయం వస్తున్న ఖర్చు పెట్టడంలో కమిటీ వెనుకడుగు. అంబారీ పేరుతో 10 లక్షల ఖర్చు అంటూ. చెవులు కోరుకుంటున్న భువనగిరి పట్టణ పరిసర ప్రాంత అయ్యప్ప స్వాములు.





అంబారి ఊరేగింపులో ఆర్యవైశ్యులు తప్ప అయ్యప్ప స్వాములు లేని పరిస్థితి నెలకొంది. ఆర్యవైశ్యుల పెద్దరికం తప్ప అయ్యప్ప స్వాములకు కనీసం మర్యాద కూడా ఇవ్వలేదంటూ వాపోతున్న అయ్యప్ప స్వాములు. ఏనుగు అంబానికి అటవీ శాఖ అధికారులు పర్మిషన్ ఇవ్వలేదంటూ తోసిపుచ్చిన ఆలయ కమిటీ చైర్మన్ అధ్యక్షులు సభ్యులు, నేడు నిర్వహిస్తున్న అంబారీ ఊరేగింపులో దేవతా మూర్తుల వేషధారణ, గిరిజన మహిళల నృత్యాలు,మహిళల కోలాటాలు తప్ప భక్తి భావంతో భజనలు చేసేవారే కరువయ్యారు.

# ఉద్యమ కళాకారుల సదస్సుకు బయలుదేరిన ఉద్యమకారుల ఫోరం నాయకులు




వలిగొండ డిసెంబర్ 21 (నిజం చెపుతాం) హైదరాబాదంలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో శనివారం ఉద్యమ కళాకారుల ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సుకు ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజన్న ఆధ్వర్యంలో ఉద్యమకారుల ఫోరం నాయకులు పీర్లు బతుకమ్మలు బోనాలతో ప్రదర్శనగా బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలనే ఉద్దేశంతో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడానికి ఈ సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కో కన్వీనర్ శీలం స్వామి, యాదాద్రి భువనగిరి జిల్లా గౌరవ అధ్యక్షుడు కళ్లెం లక్ష్మారెడ్డి, జిల్లా అధ్యక్షుడు గంధమల్ల బాలయ్య, మహిళా అధ్యక్షురాలు గంధమల్ల మల్లమ్మ, వలిగొండ మండల అధ్యక్షుడు మారగోనిశ్రీనివాస్ గౌడ్, బత్తిని రవీందర్ గౌడ్, కదిరేని స్వామి, జిల్లా సాంస్కృతిక కార్యదర్శి మల్లం వెంకటేశం గౌడ్, సురపంగా గణేష్, ఎక్కలదేవి శ్రీనివాస్, ఐటిపాముల పుష్పమ్మ, కొండూరు సత్తయ్య, కిరణ్, యూసుఫ్, షేక్ నబి, శీలం ఇందిర, బురాని మున్నీ కౌర్, అంజమ్మ, శ్యామల, యాదమ్మ, బత్తుల మంగ తదితరులు బయలుదేరి వెళ్లారు

# ఐజీ ఆకస్మిక తనిఖీలు...







మిర్యాలగూడ డిసెంబర్ 21 (నిజం న్యూస్) మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్లో ఐజీ సత్యనారాయణ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా, పోలీస్ సిబ్బంది ఆయనకు గౌరవ వందనం సమర్పించారు. ఐజీ సత్యనారాయణ పోలీస్ కిట్లు, రికార్డులను పరిశీలించారు.ఈ తనిఖీల కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ కూడా పాల్గొన్నారు. మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు మరియు డివిజన్ పోలీస్ సిబ్బందిని ఐజీ అభినందించారు. అనంతరం, వాడపల్లి బోర్డర్ పోలీస్ స్టేషన్ మరియు చెక్ పోస్ట్ను పరిశీలించారు.ఐజీ సత్యనారాయణ మాట్లాడుతూ, గంజాయి మరియు పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతున్నామని, ఈ చర్యల్లో భాగంగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, గంజాయి రహిత రాష్ట్రంగా తెలంగాణను నిలబెట్టేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. అక్రమ రవాణాకు సహకరించిన అధికారులపై కూడా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ తనిఖీల సందర్భంగా, ఐజీ సత్యనారాయణ మాట్లాడుతూ, గత మూడు సంవత్సరాలుగా నేరాల పరిశీలనలో దొంగతనాలు, సైబర్ క్రైమ్, చీటింగ్ కేసులు పెరిగినట్లు గుర్తించామని, స్టేషన్ ఎస్హెచ్ఓలను ఎస్సై నుండి సీఐగా ప్రమోట్ చేయడానికి ప్రభుత్వానికి నివేదిక అందజేస్తున్నామని తెలిపారు. అక్రమ ధాన్యం రవాణా నివారణకు 24 చెక్ పోస్టులను ఏర్పాటు చేసి, దళారులు మరియు మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

# కామ్రేడ్ జయిని మల్లయ్య గుప్తా గారి 2వ వర్ధంతి



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో డిసెంబర్ 21(నిజం చెపుతాం)స్వాతంత్ర సమరయోధులు తెలంగాణ సాయుధ పోరాట యోధులు కామ్రేడ్ జయిని మల్లయ్య గుప్తా గారి 2వ వర్ధంతి శనివారం రోజు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయ ఆవరణలో జరిగింది. ఆయన వర్ధంతి సందర్భంగా గుప్తా గారి చిత్ర పటానికి పూలమాలలు వేసిన నివాళు లర్పించారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏషాల అశోక్ మాట్లాడుతూ...1964 సంవత్సరం భువనగిరిలో జరిగిన ఆంధ్ర మహా సభకు కామ్రేడ్ రావి నారాయణ రెడ్డి అధ్యక్షతన జరిగే సభ పిలుపునందుకొని సాయుధ పోరాటంలో ప్రత్యక్షంగా పాల్గొన్నారు. అని నిజాం రాచరిక పాలనకు వ్యతిరేకంగా ఉద్యమాలు నిర్వహించారని నిజాం పోలీసులు అరెస్టు చేసి జైలులో నిర్బంధించారని నిర్బంధాన్ని లెక్కచేయకుండా జైలు నుంచి పారిపోయాడని అన్నారు కుర్రారం రామిరెడ్డి దళంలో సభ్యుడిగా చేరి భూములు పంపకం చేయడంలో మల్లయ్య ముఖ్యమైన పాత్ర వహించారని అన్నారు. తదుపరి మొట్టమొదటి భువనగిరి పురపాలక సంఘ ఎన్నికలలో పోటీ చేసి కౌన్సిలర్ గా గెలుపొందాడని మత రాజకీయాలకు వ్యతిరేకంగా ఫ్యూడల్ వ్యవస్థకు వ్యతిరేకంగా భువనగిరి పట్టణంలో ప్రజలను చైతన్యం చేసినారని తెలిపారు.మలిదశ తెలంగాణ ఉద్యమంలో జూనియర్ కళాశాల గ్రౌండ్లో బహిరంగ సభ ఏర్పాటు చేసినారని పోలీసు నిర్బంధాలను లెక్కచేయకుండా ప్రజా ఉద్యమాలలో పాల్గొన్న గొప్ప నాయకుడని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షులు సోమన సబిత సిపిఐ భువనగిరి పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, పట్టణ కౌన్సిల్ సభ్యులు బద్దం వెంకటరెడ్డి,ఎండి.బాబా నాగపురి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆహారోత్సవం - విద్యార్థుల పోషకాహారం

మిర్యాలగూడ, డిసెంబర్ 21(నిజం న్యూస్ ). ప్రభుత్వ ఉన్నత పాఠశాల మిర్యాలగూడలో ఈ రోజు తెలంగాణ ఆహారోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధర్మనాయక్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా ఏఏపిసి చైర్మన్ భవాని హాజరై విద్యార్థులకు పౌష్టికాహారం ప్రాధాన్యతను వివరించారు.ఈ సందర్భంగా ధర్మనాయక్ మాట్లాడుతూ, "పిల్లల శారీరక, మానసిక అభివృద్ధి కోసం పోషకాహారం ఎంతో అవసరం. విద్యాశాఖ సూచనల మేరకు ప్రతి శనివారం పాఠశాలలో ఆహారోత్సవాన్ని నిర్వహించాలని నిర్ణయించాం. తల్లిదండ్రులు తమ పిల్లల కోసం పోషక పదార్థాలతో ప్రత్యేక వంటకాలను తయారుచేసి వాటిని ఇతరులతో పంచుకోవాలని సూచించాం" అన్నారు.రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొర్ర కృష్ణకాంత్ నాయక్ మాట్లాడుతూ, "పిల్లల ఎదుగుదల కోసం చిరుధాన్యాలు, విటమిన్లతో కూడిన ఆహార పదార్థాలు చాలా అవసరం. ఇది వారికి సక్రమమైన శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కల్పిస్తుంది" అన్నారు.ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి వివిధ రకాల ఆహార పదార్థాలను తయారుచేసి ఆహార పోషక విలువలను చర్చించారు. హాస్టల్ వెల్ఫేర్





అధికారి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు ఉపేందర్, ముంతాజ్, తావూర్యా, అశ్విని, స్పందన తదితరులు పాల్గొన్నారు.పాఠశాలలో పిల్లల కోసం తల్లిదండ్రులు తెచ్చిన వంటకాలలో పిండి పదార్థాలు, కూరగాయలు, ఎండు ఫలాలు, చిరుధాన్యాలు, పాల ఉత్పత్తులు వంటి వాటి ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమం తల్లిదండ్రులు, విద్యార్థులలో ఎంతో ఆసక్తిని కలిగించిందని కార్యక్రమ నిర్వాహకులు తెలిపారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత



మునుగోడు డిసెంబర్ 21 (నిజం న్యూస్): మన ప్రియతమ నాయకులు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సహకారంతో పులిపలుపుల గ్రామం పంచాయతీ పరిధిలోని అనంతుల జ్యోతి.26000 ఖమ్మంపాటి సురేష్.12000. మునీర్ భాష.24000. ఖమ్మంపాటి రాజు.17500 వి రాములు 5500. రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్)నుండి మంజూరయ్యాయి ఈరోజు మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు కాంగ్రెస్ నాయకులు ధోటి నారాయణ తో పాటు చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో . ముత్తార్ భాష. బొడ్డు పెల్లి నగేష్. జనగాం లింగస్వామి. బొలుగురు గోపి తదితరులు పాల్గొన్నారు...

# సాధన ఉన్నత పాఠశాలలో ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో డిసెంబర్ 21(నిజం చెపుతాం)భువనగిరి పట్టణ కేంద్రంలోని స్థానిక సాధన ఉన్నత పాఠశాల గణిత దినోత్సవం సందర్భంగా కరస్పాండెంట్ జిట్టా ధనాపరెడ్డి గణిత మేళాను ప్రారంభించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మానవ జీవితం ఉదయం లేచిన మొదలు సాయంత్రం పడుకునే వరకు ప్రతి పని గణితంతో ముడిపడి ఉందని గణిత శాస్త్ర ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. గణిత మేళాలో విద్యార్థులు తయారు చేసిన గణిత నమూనాలను ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఇందులో భాగంగా విద్యార్థిని విద్యార్థులు ప్రఖ్యాత గణిత శాస్త్ర వేత్త శ్రీనివాస రామానుజన్ నెంబర్ అయిన 1729 ఆకారంలో అమరి అందరినీ అలరించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ జిట్టా సంగీత గణిత 2025 సంబంధించిన నూతన క్యాలెండర్ ను ఆమె చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు గణిత శాస్త్రం పాఠాలను బోధించే ఉపాధ్యాయులు మలిపెద్ది వెంకట్ రెడ్డి,పుట్ట రవి,అలకొండ స్వప్న,షాయినీలను శాలువాలతో ఘనంగా సత్కరించి కేక్ కట్ చేసి పిల్లలకు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# కోదండ రామాలయం చుట్టూ విద్యుత్ దీపాలు



మిర్యాలగూడ డిసెంబర్ 21 (నిజం న్యూస్) స్థానిక 20 రెడ్డి కాలనీలోని శ్రీ కోదండ రామాలయం చుట్టూ ధనుర్మాస పూజల నిమిత్తం భక్తులు ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో ఉంచుకొని, ఈరోజు మున్సిపల్ కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో వీధి దీపాల ఏర్పాటుకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. శేఖర్ రెడ్డి మాట్లాడుతూ, తెల్లవారుజామున పూజలకు వచ్చే భక్తులు విద్యుత్ దీపాల లేమితో ఇబ్బందులు పడుతున్నారని, స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ సహకారంతో పెద్దలైట్లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.వార్డు ప్రజల సౌకర్యార్థం ఎప్పుడూ అందుబాటులో ఉంటూ సమస్యలు వెంటనే పరిష్కరిస్తున్న బిఎల్ఆర్ గారికి ప్రజలు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. అదనంగా, వార్డులో పెండింగ్‌లో ఉన్న అన్ని పనులను రాబోయే రెండు మూడు నెలల్లో పూర్తిచేస్తామని, ఇందిరమ్మ ఇండ్ల ఇంటింటి సర్వే కూడా కొనసాగుతోందని, అర్హులైన ప్రతివారికి ఇల్లు కేటాయిస్తామని శేఖర్ రెడ్డి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తాళ్ల వెంకటరెడ్డి, గుంటి జనార్దన్, సంతోష్, కిషోర్ రెడ్డి, చిట్ల శ్రీనివాస్, దైద శ్యాంసుందర్ రెడ్డి, గార్లపాటి దినేష్ రెడ్డి, వెల్డింగ్ శ్రీనివాస్, కంటమణి రాజశేఖర్, మెడికల్ సత్తి, ఓరుగంటి శివకుమార్, సముద్రాల మదన్ కుమార్, ఖర్జూర రవి తదితరులు పాల్గొన్నారు.

# జే.ఎం.జే పాఠశాలలో రసవత్తరంగా సాగిన క్రీడలు





ఆలేరు డిసెంబర్ 21 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక జే.ఎం.జే ఉన్నత పాఠశాలలో శనివారం నాడు పేరెంట్స్ స్పోర్ట్స్ మీట్ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ సిస్టర్ జయా భార్గవి మరియు తల్లిదండ్రులతో ఒలంపిక్ టార్చ్ ను వెలిగించిన అనంతరం క్రీడలను ప్రారంభించారు.ఉమెన్స్ కు రెడీ టు స్కూల్, క్యాచ్ ద బిస్కెట్,బిల్డింగ్ ఆక్టివిటీ, మెన్స్ కు గ్లాస్ కలెటింగ్, రోల్ ద బాల్ విత్ స్టిక్, సేక్ రేస్, కపుల్ గేమ్స్ మరియు టీమ్ గేమ్స్ కబడ్డీ,టగ్ ఆఫ్ వార్ క్రీడలను నిర్వహించారు.ఈ క్రీడలలో 300 మంది తల్లీ దండ్రులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ క్రీడలలో మెన్స్ కబడ్డి ఎంతో ఆసక్తిగా మరియు రసవత్తరంగా సాగింది. విద్యార్థులు ఇతర తల్లిదండ్రులు ఎంతో ఆసక్తితో తిలకించారు.ఈ క్రీడలో పోలెందర్ టీమ్ మొదటి స్థానం లో నిలవగా ద్వితీయ స్థానంలో హరికృష్ణ టీమ్ గెలుపొందింది.నేడు మొదటి,ద్వితీయ స్థానాల్లో గెలుపొందిన వారికి సోమవారం నాడు బహుమతులు అందిస్తామని,అలాగే ఈ ప్రోగ్రాం ను ఇంత విజయవంతంగా పూర్తి చేయడానికి సహకరించిన తల్లి దండ్రులు అందరికీ జే.ఎం.జే పాఠశాల తరుపున ప్రిన్సిపల్ సిస్టర్ జయ భార్గవి కృతజ్ఞతలు తెలియజేశారు.

# భూభారతి చట్టం హర్షనీయం : డాక్టర్ కంకల ఎలేందర్




యాదగిరిగుట్ట,డిసెంబర్ 21(నిజంచెపుతాం) తెలంగాణ ప్రభుత్వం ఆర్ ఓ ఆర్ 2024 భూభారతి చట్టాన్ని తీసుకురావటం హర్షనీయమని తెలంగాణ మలిదశ విద్యార్థి ఉద్యమకారుడు డాక్టర్ కంకల ఎలేందర్ పేర్కొన్నారు.తెలంగాణ అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ గత ప్రభుత్వంలో తీసుకువచ్చిన ధరణి చట్టం లోని లోపాలను సవరిస్తూ తెలంగాణ రైతులకు,ప్రజలకు మేలు చేసే విధంగా నూతన చట్టం ఉన్నదని అలాగే ప్రభుత్వ భూముల పరిరక్షణకు ఈ చట్టం ఉపయోగపడుతుందని అసైన్డ్ భూముల సమస్యను పరిష్కరిస్తూ భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

# కేంద్ర హెూం మంత్రి వెంటనే రాజీనామా చేయాలి

ఆలేరు డిసెంబర్ 21 (నిజం చెపుతాం) నవ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అహంకారంతో మాట్లాడిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేయిన ఆలేరు పట్టణ కాంగ్రెస్ నాయకులు.ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు ఆలేరు మాజీ ఎంపీపీ గంధమల్ల అశోక్ మరియు కాంగ్రెస్ పార్టీ ఆలేరు పట్టణ అధ్యక్షులు ఎంఏ.ఎజాస్ సహకారంతో ఆలేరు పట్టణంలో శనివారం నారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది.అనంతరం కేంద్ర హెూం మంత్రి అమిత్ షా అహంకారంతో మాట్లాడిన వాక్యాలపై నిరసిస్తూ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన ఆలేరు కాంగ్రెస్ పార్టీ నాయకులు.ఈ కార్యక్రమంలో ఆలేరు మండల ఎన్.ఎస్.యు.ఐ అధ్యక్షులు గంధమల్ల నవీన్ కుమార్,ఆలేరు మున్సిపల్ 7వ వార్డ్ సభ్యులు కాసుల భాస్కర్,యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అందే అఖిల్,ఎన్.ఎస్.యు.ఐ పట్టణ అధ్యక్షులు ఊత పవన్,మత్స్యశాఖ అధ్యక్షులు శ్రీనివాస్,బుగ్గ నవీన్,పర్శ నరేష్,గంధమల్ల అశోక్,వల్దేశి మహేష్,భాను ప్రసాద్,ఎస్సీ సెల్ అధ్యక్షులు సంగి రంజిత్,భీమవరం భార్గవ్,సిరిగిరి సారయ్య,తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర క్రాస్ కంట్రీ పోటీలను విజయవంతం చేయండి

## - ప్రగతి ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ అరిపుద్దీన్.



కల్వకుర్తి ప్రతినిది సిద్ధిక్ డిసెంబర్ 21 ( నిజం చెపుతాం ):-కల్వకుర్తి పట్టణ చరిత్రలో మొట్టమొదటి సారిగా జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర స్థాయి క్రాస్ కంట్రీ పోటీలను అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబోతున్నారు. ఈ పోటీలలో అథ్లెటిక్స్ రంగానికి సంబంధించిన తెలంగాణ రాష్ట్రం 33 జిల్లాల నుండి క్రీడాకారులు, క్రీడా అభిమానులు, ఫిజికల్ డైరెక్టర్లు, ప్రజా అధికారులు, ప్రజా ప్రతినిధులు , సోషల్ వర్కర్స్, తదితరులు పెద్ద ఎత్తున విచ్చేస్తున్నారు. కాబట్టి ఈ సదా అవకాశాన్ని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రతి అథ్లెటిక్ క్రీడాకారుడు ఈ పోటీలలో పాల్గొని విజయవంతం చేయగలరు అని ప్రగతి ఫౌండేషన్ చైర్మన్ డా. అరిపుద్దీన్ తెలిపారు.

# నేడు ఉద్యమ కళాకారుల సదస్సును జయప్రదం చేయండి

## -సంగిశెట్టి క్రిస్టఫర్



వలిగొండ డిసెంబర్ 21 (నిజం చెపుతాం)తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కళాకారులు తమ ఆటపాటలతో ఉద్యమాన్ని భుజాన వేసుకొని నడిపించిన ఉద్యమ కళాకారులకు న్యాయం చేయాలని కోరుతూ ఈరోజు హైదరాబాదులోని బాగ్ లింగంపల్లి ఓంకార్ భవన్ లో జరుగు తెలంగాణ ఉద్యమ కళాకారుల సదస్సును జయప్రదం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ పిలుపునిచ్చారు. ఆయన శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆదివారం జరుగు కళాకారుల ధూమ్ ధాం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. కళాకారులకు రావలసిన హక్కుల కోసం కృషి చేయాలని ప్రభుత్వం ఉద్యమకారులను, కళాకారులను ఆదుకోవాలని ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో అమిత్ షా చిత్రపటం దగ్ధం

## - అమిత్ షా ను వెంటనే బర్తరఫ్ చేయాలి-
## - మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు
## - అంబేద్కర్ పై అవమానకర వ్యాఖ్యలు చేస్తే చెప్పు దెబ్బలు తప్పవు
## - అంబేద్కర్ నిజంగా దేవుని కంటే ఎక్కువ-
## - బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనా రెడ్డి

చౌటుప్పల్,డిసెంబర్ 21(నిజం చెపుతాం)పార్లమెంట్ సమావేశాల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ పదేపదే అంబేద్కర్ ను ప్రస్తావించడం ఎందుకని ఇంకా వ్యంగ్యంగా అంబేద్కర్ ను అవమానించే విధంగా మాట్లాడిన కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పి ముక్కు నేలకు రాయాలని, అంబేద్కర్ ను అవమానిస్తే చెప్పు దెబ్బలు తప్పవని అమిత్ షా ను వెంటనే కేంద్ర మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి అన్నారు. శనివారం అంబేద్కర్ పై అమిత్ షా




వాక్యాలు నిరసిస్తూ చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం బ్లాక్, మండల అధ్యక్షులు ఊదరి నరసింహ,ఊదరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో చౌటుప్పల్ పట్టణంలోని బస్టాండ్ ఆవరణలో ఆందోళన కార్యక్రమం నిర్వహించి నిరసన చేపట్టి అమిత్ షా చిత్రపటాన్ని దగ్ధం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్,బిజెపి మతోన్మాద శక్తులు మొదటి నుండి భారత రాజ్యాంగాన్ని రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల దేవుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను అవమానించడం పనిపాటిగా పెట్టుకున్నారని దేశభక్తుల ముసుగులో ఉన్న దేశద్రోహులు దేశాన్ని పరిపాలిస్తున్నారని దేశాన్ని కులాలు మతాలు ప్రాంతాలు గా విభజించి పాలిస్తున్నారని విచ్ఛిన్నకర శక్తుల చేతిలో దేశం నలిగిపోతుందని,ప్రపంచ దేశాల ముందు భారతదేశ పరువు తీస్తున్నారని ఏకంగా కేంద్ర హెూం శాఖ పదవిలో ఉన్న అమీషా నేరుగా అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం నడుచుకోవాల్సింది పోయి వారిని అవమానించే విధంగా మాట్లాడడం నిజంగా సిగ్గుచేటు ఇంతకంటే దుర్మార్గం మరొకటి లేదని వెంటనే నరేంద్ర మోడీ అమిత్ షాను బర్తరఫ్ చేయాలని,అమిత్ షా వెంటనే ముక్కు నేలకు రాసి జాతికి బహిరంగ క్షమాపణ చెప్పాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్, మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, కౌన్సిలర్ బొడిగె బాలకృష్ణ,షాది ఖానా చైర్మన్ కరీం,మోగుదాల రమేష్ గౌడ్,ఊదరి వెంకటేష్ మహాజన్, చింతల సాయిలు,బక్క శ్రీనాథ్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాచకొండ భార్గవ్,కట్టెల లింగస్వామి,పెద్దగోని రమేష్ గౌడ్,ఆవుల ఏసుదాసు,చెరుకు లింగస్వామి,వీరమల్ల సత్తయ్య గౌడ్,కొంతం బుచ్చిరెడ్డి,ఐతరాజు లింగస్వామి,మాధగోని శేఖర్ గౌడ్,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కంచరకుంట్ల రామ్ రెడ్డి, ఎండి ఎజాజ్ దాసరి గణేష్,నెల్లి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన విద్యాభివృద్ధికి కొత్త మైలురాయి

## -శరత్ నాయక్ ను అభినందించిన బీసీ నేత లింగంగౌడ్



మిర్యాలగూడ డిసెంబర్ 21 (నిజం న్యూస్) నేషనల్ ఎడ్యుకేషన్ సొసైటీ ఫర్ ట్రైబల్ స్టూడెంట్స్ సభ్యుడిగా గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ శరత్ నాయక్ ఐఏఎస్ గారిని కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేయడం పట్ల బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ, "సామాన్య గిరిజన కుటుంబంలో జన్మించిన శరత్ నాయక్ గారు తాను సాధించిన విజయాలతో సమాజానికి ఆదర్శంగా నిలిచారు. ఆయన నూతన పదవిలో దేశంలోని గిరిజన జనాభా అధికంగా ఉన్న రాష్ట్రాల్లో విద్యా రంగ అభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తారు. ముఖ్యంగా మారుమూల గిరిజన ప్రాంతాల్లో గురుకుల పాఠశాలలు, కళాశాలలు ఏర్పాటు చేయడం ద్వారా గిరిజన విద్యార్థుల భవిష్యత్తు మెరుగవుతుంది" అని వ్యాఖ్యానించారు.శరత్ నాయక్ గారి స్ఫూర్తిదాయకమైన ప్రస్థానం ప్రాధాన్యతను గుర్తు చేస్తూ, లింగంగౌడ్ తదుపరి విజయాలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# శ్రీ సత్య దేవా సహిత అయ్యప్ప దేవాలయంలో అన్న ప్రసాద వితరణ

## - ఎరిమేలిలో ఉన్న వావర్ ను అయ్యప్ప స్వాములు ఎవ్వరు కూడా దర్శించుకోకూడదు

చౌటుప్పల్,డిసెంబర్ 21(నిజం చెపుతాం): చౌటుప్పల్ మండల కేంద్రంలోని అయ్యప్ప దేవాలయంలో శనివారం అన్న ప్రసాద వితరణనను కోగంటి సూర్యచంద్-సుష్మ దంపతులు కుటుంబ సభ్యులు అన్నప్రసాద వితరణ నిర్వహించినారు.ఈ సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి వేద పండితులతో ఆశీర్వాదం తీసుకున్నారు.ఈ సందర్భంగాఅన్నప్రసాద వితరణ దాత మాట్లాడుతూ శ్రీ పూర్ణా పుష్కలాంబ సమేత హరిహరపుత్ర అయ్యప్ప స్వామి వారి మాలవేసి మండల దినములు పవిత్ర దీక్షలు చేసి ఎరిమేలి మసీదులో ఉన్న వావర్ దర్శించుకుంటున్నారు. అయ్యప్ప స్వామికి ఎరిమేలి మసీదులో వావర్ కు ఎలాంటి గురు శిష్యుల సంబంధాలుగాని లేవు.కొంతమంది కావాలని సృష్టించినవి అందువలన అయ్యప్ప పవిత్ర మాలవేసి వావర్ దర్శించుకోవడం హిందూ ధర్మానికి విరుద్ధం అని ఎవ్వరు కూడా అయ్యప్ప స్వామి మాలాధారణ చేసిన హిందూ భక్తులు ఎవ్వరు కూడా వావర్ దర్శించుకోకూడదని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప దేవాలయం అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్ గురుస్వామి ఉపాధ్యక్షులు తుర్పటి శంకర్ గురుస్వామి ప్రధాన కార్యదర్శి చింతల సాయిలు గురుస్వామి మరియు గురుస్వాములు దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, ఉప్పు ఆంజనేయులు, డాక్టర్ సుమన్ కళ్యాణ్, సుక్క సుదర్శన్,పెద్దగోని రమేష్ గౌడ్,బోరెం రాజశేఖర్ రెడ్డి,కుంటల శశికాంత్,కొలను స్వామిదాస్,చోల్లేటి పాండురంగచారి,గంట నాగరాజు,పాశం కృష్ణ పాశం సాయి కుమార్,బైరు వెంకటేశం,తూర్పాటి గోపీచంద్ తదితరులు పాల్గొన్నారు.



# 5 లక్షల రూపాయలు భీమా చెక్కు



## - 5 లక్షల రూపాయల బీమా చెక్కును అందజేస్తున్న నేమూరి శంకర్ గౌడ్,పర్నె శివారెడ్డి

చౌటుప్పల్,డిసెంబర్ 21(నిజం చెపుతాం): ప్రతి జన సైనికుడికి,వీర మహిళలకు భరోసా కల్పించడమే ధ్యేయంగా జనసేన పార్టీ నాయకులు పర్నె శివారెడ్డి మునుగోడు నియోజకవర్గం లో 300 పైగా జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వాలు నమోదు చేశారు.జనసేన క్రియాశీలక సభ్యులు సంస్థాన్ నారాయణపురానికి చెందిన గంగాపురం వెంకటేశం కొద్దికాలం క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు.వారి కుటుంబ సభ్యులుగంగాపురం మౌనికకు రూ.5 లక్షల రూపాయల బీమా చెక్కు అందించేలా జనసేన పార్టీ తెలంగాణా రాష్ట్ర ఇంచార్జి నేమూరి శంకర్ గౌడ్ కృషి చేశారు.శనివారం మధ్యాహ్నం హైద్రాబాద్ లోని కేంద్ర పార్టీ కార్యాలయంలో ఈ భీమ చెక్కును అందచేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ప్రేమ్ కుమార్,రాధ రాజలింగం,కావ్య, నియోజకవర్గ నాయకులు రవీందర్ రెడ్డి,పర్నే శివారెడ్డి,తోర్పునూరీ లింగస్వామి గౌడ్, మెగావత్ రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బలిజపల్లి, జంగమాయపల్లి జంట గ్రామాలను వేరు,వేరు గ్రామ పంచాయితీలుగా కొనసాగించాలి



పెద్దమండడి మండల రిపోర్టర్ డిసెంబర్ 21 (నిజం చెపుతాం )పెద్దమండడి మండలం లోని జంట గ్రామలైన బలిజపల్లి జంగామాయపల్లి గ్రామాలను ఎప్పటిలాగే వేరు వేరు గ్రామపంచాయతీలు గా ఉంచాలని అభివృద్ధి నినాదంతో సాధించుకున్న హక్కును రాజకీయ లబ్ధికోసం,స్వార్థ రాజకీయాల కోసం కొందరి కుట్ర. ఉమ్మడి గ్రామపంచాయితిగా చేస్తే మరో లగచర్ల ఉద్యమం చేస్తాం.30ఏండ్లుగా పోరాటం చేసి గ్రామాల అభివృద్ధి కోసం తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత మా కలను గౌరవ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గారు నెరవేర్చి బలిజేపల్లి, జంగమాయపల్లి గ్రామాలను ప్రత్యేక గ్రామపంచాయతిలుగా చేశారని,వేరు వేరు గ్రామపంచాయతీలుగా ఏర్పాటు అయిన తర్వాత గ్రామాలు శరవేగంతో అభివృద్ధి చెందాయని రెండు గ్రామాల ప్రజలం ఐకమత్యంతో మెలుగుతున్నామని ఆటువంటి మామధ్య మనస్పర్థలు,విబేధాలు సృష్టించి మళ్ళీ రెండు గ్రామాలను కలిపి ఉమ్మడి గ్రామ పంచాయితీగా చేసి లబ్ధిపొందాలని స్థానిక ఎం.ఎల్. ఎ మేఘారెడ్డి,మాజీ %గ్రా.ఐ.జ% రమేష్ గౌడ్ కుట్ర పన్నుతున్నారని విట్ట.నరసింహ రెడ్డి రైతు బంధు అధ్యక్షులు గట్టు.నగేష్ మాజీ ఉప సర్పంచ్ విట్టా.సంజీవ్ రెడ్డి గ్రామ అధ్యక్షులు కుమ్మరి.బాలస్వామి ఆరోపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాభిప్రాయం తీసుకోకుండా ఏకపక్షంగా అధికారం ఉంది కదా అని తమ రాజకీయ లబ్ధికోసం గ్రామాల మధ్య చిచ్చుపెట్టడాన్ని సహించబోమని హెచ్చరించారు.ఎవరికివారు పంచాయితీ భవనాలు నిర్మించుకొని, రెవెన్యూ రికార్డు ఏర్పాటు చేసుకొని అభివృద్ధి దశలో కొనసాగుతున్న మాపట్ల రాజకీయ కుట్రలు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రజాభిప్రాయం తీసుకోకుండా మళ్ళీ ఉమ్మడి గ్రామ పంచాయితీ చేయడానికి నిర్ణయం తీసుకుంటే తీవ్ర స్థాయిలో ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈరోజు కలెక్టర్ గారిని కలసి వినతిపత్రం సమర్పించడం జరిగింది మా అభిప్రాయాలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లాలని డిమాండ్ చేశామని తెలిపారుఈ సమావేశంలో రాములు,బోయ.మంగయ్య,బోయ.రాములు,పి.కృష్ణారెడ్డి,జె.జగదీశ్వర్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి,నరేందర్ రెడ్డి,నరేష్, హరిజన్.వెంకటేష్,బి.రాజు తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే- సర్వర్ రాక అధికారుల అయోమయం



పెన్ పహాడ్ ప్రతినిధి డిసెంబర్ 21 ఇజం చెపుతాం: మండలంలో వివిధ గ్రామాలలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే సర్వర్ రాక అధికారుల అయోమయం అవుతున్నారు మండల పరిధిలోని 29 గ్రామపంచాయతీలలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే కొనసాగుతున్నది కార్యక్రమంలో భాగంగా శనివారం ధూపహాడ్ లో పంచాయతీ కార్యదర్శి బాసాని స్వప్న ప్రజల నుంచి వివరాలను సేకరించి యాప్ లో నమోదు చేశారు ప్రతి దరఖాస్తుదారుల ఇండ్లకు వెళ్లి పూర్తి వివరాలను ఇందిరమ్మ యాప్ లో నమోదు చేస్తున్నామని ఆమె తెలిపినారు ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో సర్వర్ రాక గ్రామములో జరుగుతున్న సర్వే సకాలంలో పూర్తి చేయలేక పోతున్నామని మండలంలో వివిధ గ్రామాలలో ప్రజలు సర్వేకు సహకరిస్తున్నారని సర్వర్ రాకపోవడం వలన అనేక ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందని మండల వ్యాప్తంగా సర్వే అధికారులు పంచాయతీ కార్యదర్శులు తెలిపినారు ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి బాసాని స్వప్న, గుంజ గోవిందరావు, లక్ష్మి, వేణు, పంచాయితీ సిబ్బంది గుగ్గిళ్ళ ఏడుకొండలు, నన్నెపంగ కిరణ్, మాతంగి సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# చిదేళ్ల పెద్ద చెరువు లో ఎటువంటి అనుమతులు లేకుండా వేసిన మోటార్లను తొలగించాలని అధికారులకు ఫిర్యాదు

పెన్ పహాడ్ ప్రతినిధి డిసెంబర్ 21 నిజం చెపుతాం:మండల పరిధిలోని చిదేళ్ల పెద్ద చెరువులో ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమ విద్యుత్ కలెక్షన్లతో భారీగా వేసిన మోటార్లు తొలగించాలని సంబంధిత అధికారులకు చెరువు కింద రైతులు గ్రామ ప్రజలు ఫిర్యాదు చేసినారు ఈ సందర్భంగా చెరువుకు దిగువ భాగంలో ఉన్న రైతులు మాట్లాడుతూ మోటార్లు కలెక్షన్లు వేయడం వలన చెరువులు నీరు లేకుండా పోవడం వలన చెరువు కింద పొలాలు చేసుకుంటున్నా రైతులకు గ్రామ ప్రజలకు సాగు తాగు నీరు లేకుండా పోతుంది రైతులు గ్రామ ప్రజలు తమ ఆవేదనను తెలిపినారు చీదెళ్ల గ్రామపంచాయతీలోని పెద్ద చెరువు నీటిని బోర్లు, ఓపెన్ వెల్ మోటర్లు పెట్టి అనుమతులు లేకుండా చెరువులో ఉన్న నీటిని మొత్తం పొలాల్లోకి నీటిని తరలిస్తున్నారు. దీని ద్వారా చెరువు కింద ఉన్న రైతులకు అపార నష్టం జరుగుతుందని కొంతమంది స్వార్థం వలన ఎక్కువమంది రైతులకు నష్టం జరిగే అవకాశం ఉన్నది వచ్చే ఎండల తీవ్రతకు ఎండాకాలం చెరువుల నీరు లేకపోవడం వలన పశువులకు గ్రామ ప్రజలకు తాగు నీరు ఇబ్బందులు వచ్చే అవకాశం ఉన్నదని ఉన్నంత అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగినది గ్రామ





ప్రజలందరూ దయచేసి సహకరించగలరని రైతుల ఆవేదన మోటార్ల ద్వారా చెరువులో ఉన్న నీటిని మొత్తం తోడేస్తూ ఉండటంతో చెరువులు ఇంకిపోయి భూగర్భ జలాలు అడుగంటు పోతున్నాయి. పశువులు, గ్రామ ప్రజలకు త్రాగడానికి చుక్క నీరు కూడా దొరకని పరిస్థితి ఏర్పడుతుంది వేలాది మంది ఆవేదన అధికారులకు ఫిర్యాదు చేయడంతో అధికారులు చిదేళ్ల గ్రామ పెద్ద చెరువు వద్దకు వచ్చి పరిశీలించినారు.

## అధికారుల వివరణ..

పెన్ పహాడ్ విద్యుత్ ఏ ఈ శ్రీనివాస్ వివరణ అనుమతులు లేకుండా విద్యుత్ చోరీ చేసిన వారిపై ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటాం నిబంధనల ప్రకారం విద్యుత్తు అనుమతులు లేకుండా మోటార్లు పెట్టిన వారి కలెక్షన్ తొలగిస్తామని ఆయన అన్నారుపెన్ పహాడ్ నీటిపారుదుల ఏఈ లింగా నాయక్ వివరణ:- అనుమతులు లేకుండా చెరువులోని నీటిని అక్రమంగా తరలించిన వారిపై ఉన్నత అధికారులు ఆదేశాల మేరకు కఠినమైన చర్యలు తీసుకుంటాం చెరువులో నీరు స్టోరేజీ చేయాలి గాని మోటార్ల ద్వారా పైప్ లైన్ల ద్వారా నిరు తీసుకుపోయే అనుమతులు లేవని ఆయన అన్నారులి

# పెన్ పహాడ్ పోలీస్ స్టేషన్ సిఐ రాజశేఖర్ ఆకస్మికతనికి





పెన్ పహాడ్ ప్రతినిధి డిసెంబర్ 21 నిజం చెపుతాం: పెన్ పహాడ్ పోలీస్ స్టేషన్ ను సిఐ రాజశేఖర్ ఆకస్మికంగా తనిఖీ చేసినారు రికార్డులను పరిశీలించారు అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజంలో అసాంఘిక శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండి శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలను భాగస్వామ్యం చేయాలని అన్నారు సమస్యల పరిష్కారం కోసం వచ్చే వారి దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిశీలించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చర్యలు చేపట్టాలన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ ఐ గోపికృష్ణ, ఏఎస్ఐ రాములు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# .అంబేద్కర్ పై అనుచిత వాక్యాలు చేసిన అమిత్ షాను మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలి

## - సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు రణపంగకృష్ణ

పెన్ పహాడ్ ప్రతినిధి డిసెంబర్ 21 నిజం చెబుతాం:పార్లమెంట్ సాక్షిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన అనుచిత వాక్యాలు దేశ ప్రజల మనోభావాలు తీవ్రంగా కలిసి వేశాయని అందుకు అమీస్చాను మంత్రి పదవి నుండి తక్షణం బర్తరఫ్ చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ .కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు శనివారం మండల కేంద్రంలో వివిధ కార్మికులతో మాట్లాడుతూ పార్లమెంట్లో అమిత్ షా మాట్లాడుతూ అంబేద్కర్ అని తలిచే కంటే దేవుళ్ళని తలిస్తే స్వర్గానికి పోతారంటూ వ్యాఖ్యానించడం అంబేద్కర్ అంబేద్కర్ అంబేద్కర్ అని తలచే కంటే తలిచే కంటే దేవుళ్లను కలిస్తే స్వర్గానికి పోతారని వ్యాఖ్యానించడం అంబేద్కర్ ను అభిమానించే కోట్లాదిమంది దళితులు గిరిజనులు బలహీన వర్గాల ప్రజల మనోభావాలను అవమానపరిచారని ఆవేదన



వ్యక్తం చేశారు.అమిత్ షా అంబేద్కర్ పై చేసిన వాక్యాలు వ్యక్తిగతం కాదని బిజెపి ఆర్ఎస్ఎస్ యొక్క మూల సిద్ధాంతంలో భాగమేనని అన్నారు గతంలో కూడా అనేకసార్లు కేంద్ర మంత్రులు ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగత్ సైతం రిజర్వేషన్లు సమీక్షించాలని భారత రాజ్యాంగాన్ని మార్చడానికి అధికారంలోకి వచ్చామని అంబేద్కర్ ఒక్కరే రాజ్యాంగాన్ని రాయలేదంటూ అనుచిత వ్యాఖ్యలు చేశారని గుర్తు చేశారు.అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని రద్దుచేసి ఆ స్థానంలో కోట్లాదిమంది దళితులు గిరిజనులు బలహీన వర్గాల ప్రజలను వేల సంవత్సరాలుగా బానిసలుగా మార్చిన అగ్రకుల మనుస్మృతిని తీసుకురావాలని ఉద్దేశంతోనే పదేపదే రాజ్యాంగంపై అంబేద్కర్ పై బిజెపి ఆర్ఎస్ఎస్ వీహెచ్పీ నాయకులు వ్యాఖ్యానిస్తున్నారు అమిత్ షా చేసిన వాక్యాలను ఖండించకపోగా ప్రధాని నరేంద్ర మోడీ సమర్థించే విధంగా మాట్లాడడం బాధాకరమని అన్నారు కేంద్ర హోం మంత్రి అమిత్ షాను మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేసేదాకా దళిత గిరిజన ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రానున్న కాలంలో పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని ఆయన డిమాండ్ చేశారు.

# భక్తిశ్రద్ధలతో ధనుర్మాస ఉత్సవాలు

హుజూర్ నగర్ డిసెంబర్ 21 నిజం చెపుతాం న్యూస్ స్థానిక%శీ%గా అతి పురాతనమై వెలుగొ%శీ%దుతున్న శ్రీ వేణుగోపాల, శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఇట్టి దేవాలయంలో పన్నెండు మంది వైష్ణవ అల్వార్లు కొలువై ఉండటం ఒక విశిష్టత. రామానుజుల వారి విగ్రహం ఎంతో ప్రాశస్యంగా ఉంది. ఒకే పీఠం మీద రుక్మిణి సత్యభామ సమేతంగా శ్రీ వేణుగోపాల స్వామి మూలమూర్తిగా ఉండటం ఈ దేవాలయం విశిష్టత. ఇట్టి సందర్భంగా శనివారం గరుడ వాహన సేవ జరిగింది. దేవాలయంలో ఉన్న పలు రకాల వాహనాలపై ప్రతి శనివారం స్వామి సేవ చేయడం ప్రాముఖ్యత సంతరించుకుంది. భక్తులే బోయిలుగా కీతా మల్లికార్జున రావు, విజయలక్ష్మి దంపతులు ఇట్టి వాహన సేవను జరిపించారు. సీతా లక్ష్మణ సమేతంగా రామచంద్ర స్వామి, గోదాదేవి మండపంలో భద్ర పీఠంపై వేంచేసి పూజలు జరిపారు. మహిళలు హారతులతో దేవాలయం చుట్టూ ముమ్మారు ప్రదక్షిణ గావించారు. ఉదయం భక్తుల గోత్రనామాలు, విష్ణు సహస్రం, గోదా, రామానుజ అష్టోస్తోత్రం చేశారు. మహిళలు తిరుప్పావైని శ్రావ్యంగా గానం చేశారు. భక్తుల జై శ్రీమన్నారాయణ, జయ జయ ధ్వనాలతో, ఆలయ ప్రాంగణం మార్మోగింది. ధనుర్మాసం సందర్భంగా దేవాలయాన్ని రంగు రంగుల విద్యుత్ దీపాలతో, మామిడి, పూలతో అలంకారం చేసారు. ఇట్టి కార్యక్రమంలో దేవాలయం ఈ.వో గుజ్జుల కొండారెడ్డి, కోట సూర్య ప్రకాష్ రావు, పొనుగుబాటి అశోక్, గుండా రమేష్ వంకాయల పద్మ, స్థానాచార్యులు, ఆలయ అర్చకులు మురళీ కృష్ణమాచార్యులు మొదలు పాల్గొన్నారు.

# రైతు భరోసా అందక- వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తున్న రైతులు

పెన్ పహాడ్ ప్రతినిధి డిసెంబర్ 21 నిజం చెపుతాం: రైతు భరోసా అందక వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తున్న రైతులు, రైతు భరోసా కోసం రైతుల ఎదురుచూపు లు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు మేము అధికారంలోకి వస్తే రైతు భరోసాను 7500 ఇస్తామని చేసిన వాగ్దానం ప్రకటనకే పరిమితమై నీటి మీద మూటలుగా మారింది, యాసంగి సీజన్ ప్రారంభమై రోజులు కావస్తున్నా వ్యవసాయ నాట్లు ముమ్మరంగా కొన సాగుతున్న నేటికి రైతుల అకౌంట్లో రైతు భరోసా జమ కాక రైతులు వడ్డీ వ్యాపారస్తులను ఆశ్రయిస్తున్నారు. ఏ పథకానికి లేని అభిప్రాయ సేకరణ రైతు సంక్షేమ పథకాలకు ఎందుకని రైతులు ప్రశ్నిస్తున్నారు. పంట వేసే ముందు ఇవ్వాల్సిన రైతు సాయం ఇవ్వకుండా రుణమాఫీ పేరుతో రైతులను ఆగం చేస్తున్నారని రైతు



భరోసా ఇవ్వకుండా కప్పిపుచ్చుకోవడం కోసం కాలయాపన చేస్తున్నారని విమర్శలు రైతుల నుండి, సర్వత్ర రైతు సంఘం నాయకుల నుండి, వినవస్తున్నాయి కొంతమంది నాయకుల పొంతనలేని ప్రకటనలు చేయడంతో అసలు వస్తాయా రావా అని సందిగ్ధంలో రైతులు కొట్టుమిట్టాడుతున్నారు. సేద్యం చేసే భూమికి ఇస్తామని ఒకసారి, 10 ఎకరాలు వరకేనని ఒకసారి, ఐదు ఎకరాల అని ఒకసారి చేస్తున్న ప్రకటనలతో రైతులు అయోమయానికి గురి అవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు యుద్ధప్రాద పదికన రైతు సహాయం అకౌంట్లో జమ చేసి వడ్డీ వ్యాపారుల కబంధహస్తాల నుండి రైతులను కాపాడాలని రైతులు రైతు సంఘం నాయకులు కోరుతున్నారు.

# వివిఎం స్కూల్లో ఘనంగా సెమీ క్రిస్మస్ పండుగ వేడుకలు

హుజూర్ నగర్ డిసెంబర్ 21 నిజం చెపుతాం న్యూస్ హుజూర్ నగర్ వివిఎం స్కూల్లో స్కూల్ ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా కన్నుల పండగ సెమీ క్రిస్మస్ పండుగను జరుపుకున్నారు స్కూలుపిల్లలు నృత్యాలు నాట్యాలతో. అలరించారు అనంతరం క్రీస్తు జన్మదిన నాటికను ప్రదర్శించారు ఎంతగానో ఆకట్టుకున్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈఓ సైదా నాయక్ హాజరయ్యారు అనంతరం కేక్ కట్ చేశారు స్కూల్ యాజమాన్యం వారు మాట్లాడుతూ తారతమ్య భేదాలు లేకుండా కుల మతాలకు అతీతంగా మానవులందరూ ఒక్కటే అని నిదర్శనగా ఈ పండుగను జరుపుకుంటారు మనుషులందరూ. ఈ చిన్నపిల్లల వాలే వారి కులం వారి మతం వారి ధనం ఇవన్నీ పక్కన పెట్టి అందరితో కలిసిమెలిసి ఈర్ష్యద్వేషాలు లేకుండా ఎలా ఐక్యతతో ఉంటారో .ప్రతి ఒక్కరూ ఈ చిన్న పిల్లలు లాగాఅదే విధంగా ఉండాలి ఎంత ఉన్నా మనుషులందరూ సమానమే అని





ముందుకు సాగాలి ఈ సెమీ క్రిస్మస్ ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే గొప్ప పండుగని ఆమె తెలియజేశారు ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్స్ విద్యార్థినీ విద్యార్థులు స్కూల్లో పని చేసేవారు తదితరులు పాల్గొన్నారు

# ఖైదీలకు ఉచిత న్యాయ సాయం అందిస్తాం



హుజూర్ నగర్ డిసెంబర్ 21 నిజం చెపుతాం న్యూస్ జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి శ్రీవాణి స్వతహాగా న్యాయవాదిని నియమించు కోవడానికి ఆర్థిక స్థోమత లేని ఖైదీలకు న్యాయ సేవ అధికార సంస్థ తరఫున ఉచిత న్యాయ ఉచిత న్యాయ సహాయం అందిస్తామని సూర్యాపేట జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి శ్రీ వాణి ఖైదీలకు వివరించారు. శనివారం స్థానిక సబ్ జైలును తనిఖీ చేసి ఖైదీలతో ఆమె మాట్లాడారు. క్షణికావేశం కారణంగా కేసులపాలై సమాజంలో అగౌరవపాలు కావద్దని ఆమె ఖైదీలకు హితవు చెప్పారు. జైలు జీవితం గడపడం మూలంగా జైల్లో ఉన్న వ్యక్తితో పాటుగా అతని కుటుంబం కూడా సమాజంలో చిన్న చూపుకు గురవుతుందని అది వారి యొక్క మానసిక ప్రవర్తనపై తీవ్ర ప్రభావం కలుగజేస్తుందని ఆమె వివరించారు. కక్షలు, పంతాలు, పట్టింపులు,కర్కశ స్వభావానికి దూరంగా ఉండాలని ఒక వ్యక్తి నేరం చేశాడా లేదా అనేది న్యాయస్థానంలో రుజువు కాకపోయినప్పటికీ అతని మనస్సాక్షికి ఖచ్చితంగా తెలుస్తుంది అన్నారు. సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా అనేకమంది ఖైదీలకు ఉచిత న్యాయ సహాయాన్ని ఇప్పటికే అందించామని భవిష్యత్తులో కూడా అదే వరవడి కొనసాగుతుందని ఆమె తెలిపారు. ఇంకా జైలులో ఏదైనా సమస్యలు ఉంటే తనకు ప్రత్యక్షంగా లేఖ ద్వారా తెలియపరచాలని ఆమె ఖైదీలకు సూచించారు. సబ్ జైలును క్షుణ్ణంగా పరిశీలించిన ఆమె సబ్ జైలు యొక్క నిర్వహణ, పచ్చదనం పరిశుభ్రత పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, మంత్రి ప్రగడ సుందర రాఘవరావు, రామినేని వెంకటేష్, జిల్లా ఉచిత న్యాయ సహాయ న్యాయవాదులు సత్యనారాయణ పిళ్ళే వెంకటరత్నం, భట్టిపల్లి ప్రవీణ్, సబ్ జైల్ సూపరింటెండెంట్ మంగ్తా నాయక్, జైల్ సిబ్బంది మంత్రిప్రగడ సీతా రామచంద్రరావు, ప్రవీణ్, రామకృష్ణ, సైదిరెడ్డి,మౌలాబి, శారద, న్యాయ సేవా అధికార సంస్థ సిబ్బంది కవిత, సుశీల, జానయ్య, పారా లీగల్ వాలంటీర్లు ఖాసీం, అమల తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును పంపిణీ కార్యక్రమం



హుజూర్ నగర్ డిసెంబర్ 21 నిజం చెపుతాం న్యూస్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అరుణ్ కుమార్ దేశ్ ముఖ్. హుజూర్ నగర్ మండలం బూరుగడ్డ గ్రామానికి చెందన ఇరుగు నవీన్ కు ఇటీవల యాక్సిడెంట్ జరిగి చికిత్స పొందుతూ ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. మంజూరైన రూ.15,000 చెక్కును శనివారం బాధితునికి అందజేశారు.ఈ పంపిణి కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు యరగాని భిక్షం,నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల హుజూర్నగర్ నందు ఘనంగా మెడిటేషన్ ఉత్సవాలు

హుజూర్ నగర్ డిసెంబర్ 21 నిజం చెపుతాం న్యూస్ ప్రపంచ మెడిటేషన్ డే సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల యందు మెడిటేషన్ డే ను ఘనంగా నిర్వహించారు, పాఠశాలలోని విద్యార్థినిలు మరియు పాఠశాల సిబ్బంది అందరూ కలసి ఉదయం ప్రార్థన సమయం ముగిసిన తర్వాత మెడిటేషన్ యొక్క ఆవశ్యకతను మరియు యోగా యొక్క ఆవశ్యకత గురించిఆర్ట్ ఆఫ్ లివింగ్వ్యవస్థాపకులు రవిశంకర్ గురూజీ శిష్యులైన సోమిరెడ్డి జయప్రతాపరెడ్డి గురూజీ ,మరియు హుజూర్నగర్ బ్రహ్మకుమారి సమాజం సభ్యురాలు కుమారి నిర్మల గారు, చేత పాఠశాలలో మెడిటేషన్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జయశంకర్ గురూజీ ప్రతాప రెడ్డి మరియు నిర్మల విద్యార్థుల చేత మెడిటేషన్ ,ధ్యానం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి



జయప్రద పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ శ్రీ జనార్దన్ రెడ్డి పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించారు.తదుపరి ప్రతాప్ రెడ్డి గురిజిని సన్మానించారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# ఆర్కిడ్ స్కూల్లో ఘనంగా మ్యాథ్స్ డే వేడుకలు

హుజూర్ నగర్ డిసెంబర్ 21 నిజం చెపుతాం న్యూస్ హుజూర్నగర్ పట్టణంలోని ఆర్కిడ్స్ స్కూల్ నందు మాథ్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు మాథ్స్ ప్రాజెక్టులు తయారు చేసుకొని స్కూల్ మైదానంలో ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కె.వి ప్రసాద్ విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టును గణిత ఉపాధ్యాయులు రాకేష్ , నాగమణి లతో కలసి పరిశీలించారు. విద్యార్థిని విద్యార్థులు తమ ప్రదర్శించిన ప్రాజెక్టుల గురించి వివరించారు.ప్రిన్సిపల్ కే వి ప్రసాద్ మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ 20 వ శతాబ్దంలో ప్రపంచ ప్రసిద్ధ గాంచిన గణిత మేధావుల్లో ఒకరిగా పేరొందిన గొప్ప వ్యక్తుల్లో భారతీయ సంతతికి చెందిన వారు అని, ఆయనలా మీరు గొప్ప స్థాయికి ఎదగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సరిత, నాగు, రాకేష్, శ్రీనివాస్, ప్రకాష్, భాష, కవిత, కరుణ శ్రీ, విజయలక్ష్మి, సౌజన్య, నాగేశ్వరి, విజయ,కుమారి, కుదంబి, విజయ తదితరులు పాల్గొన్నారుట

# లైబ్రరీ సైన్స్ లో రమేష్ కు డాక్టరేట్ పొందడం పట్ల హర్షం



హైదరాబాద్ డిసెంబర్ 21 నిజం చెపుతాం కుప్పం ద్రవిడియన్ యూనివర్సిటీ . రమేష్ కు గ్రంథాలయ శాస్త్రంలో డాక్టరేట్ ప్రకటించింది. " క్వాలిటీ ఆఫ్ వర్క్ లైఫ్ లైబ్రరీ ప్రొఫెషనల్ ఇన్ సెలెక్టెడ్ అటానమస్ ఇంజనీరింగ్ కాలేజ్ లైబ్రరీస్ ఇన్ హైదరాబాద్ రీజియన్" అనే అంశంపై డాక్టర్ ఎం. అంజయ్య పర్యవేక్షణలో ఆయన చేసిన పి హెచ్ డి పరిశోధనకు గాను డాక్టరేట్ లభించింది లైబ్రేరియన్ గా 25 సంవత్సరాల అనుభవం గల రమేష్ ప్రస్తుతము హైదరాబాద్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ కళాశాలలో గ్రంథ పాలకునిగా పనిచేస్తున్నాడు గత 25 సంవత్సరాలలో పలు జాతీయ అంతర్జాతీయ సెమినార్లలో పాల్గొని పలు ప్రశంస పత్రాలను అందుకున్నాడు ఇతడు గ్రంథాలయ శాస్త్రానికి చేసిన సేవకు గాను ఇటీవల మద్రాస్ లైబ్రరీ అసోసియేషన్ ద్వారా ఉత్తమ గ్రంథపాలకునిగా అవార్డు అందుకున్నాడు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ అరవింద్ కుమార్ మరియు వివిధ విభాగ అధిపతులు కళాశాల సిబ్బంది అభినందించారు

# మాస్టర్ మైండ్స్ పాఠశాలలో గణిత దినోత్సవ సంబరాలు




కోదాడ, డిసెంబర్ 21 (నిజం చెపుతాం)కోదాడ మాస్టర్ మైండ్స్ పాఠశాలలో ఈరోజు గణిత దినోత్సవం ను నిర్వహించుకున్నారు. గణిత ఎగ్జిబిషన్లో విద్యార్థులు ప్రదర్శించిన నమూనాలు చాలా బాగున్నాయి అని, ప్రతిభ అభినందనీయమని పాఠశాల ప్రిన్సిపాల్ పి. కిరణ్ కుమార్ అన్నారు. గణిత పితామహుడు శ్రీరామానుజన్ జయంతి సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణితం పై ఆసక్తి ఉంటే రాణింపు సులభమేనన్నారు. అన్నింటికంటే గణితమే సులభంగా నేర్చుకోవచ్చు అన్నారు ఎగ్జిబిషన్లో నమూనాలని పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు శ్రీవిద్య, ప్రమోద్, శ్రీనివాస్ మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా పిల్లుట్ల శ్రీనివాస్ నియామకం



కోదాడ, డిసెంబర్ 21 (నిజం చెపుతాం బీసీ కులాల హక్కుల కోసం కోదాడ పట్టణాన్ని వేదికగా చేసుకొని జిల్లా వ్యాప్తంగా అనేక పోరాటాలు చేసిన పిల్లుట్ల శ్రీనివాస్ సేవలను గుర్తించి బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా పిలుట్ల శ్రీనివాస్ ను నియమించారు. ఈ మేరకు శనివారం హైదరాబాద్ పట్టణంలోని బీసీ సంక్షేమ సంఘ కార్యాలయంలో నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం పిల్లుట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ తన పై నమ్మకంతో రాష్ట్ర కోఆర్డినేటర్ గా బాధ్యతలు అప్పగించిన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్యకు కృతజ్ఞతలు తెలియజేశారు. గత కొన్ని ఏండ్లుగా తన జీవితాన్ని బీసీ కులాల హక్కుల కోసం ఆర్ కృష్ణయ్య అలుపెరగని పోరాటం చేస్తున్నారని,బీసీల సమస్యలపై ఆర్.కృష్ణయ్య పిలుపుతో ఏ ఉద్యమానికైనా సిద్ధం అన్నారు.రాజ్యధికారంలో వాటా కన్నా చట్టసభల్లో బీసీలకు 50 శాతం ఇవ్వాలని, కానీ తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బడుగులకు 21 సీట్లు మాత్రమే ఇచ్చారని గుర్తు చేశారు. ఆర్ కృష్ణయ్య ఆదేశాలతో చట్టసభల్లో 50 శాతం వాటా కోసం పోరాటాన్ని ఉధృతం చేస్తామని, గ్రామ, మండల, జిల్లా కమిటీలు వేసి బీసీ సంఘాలను మరింత పటిష్టం చేస్తామని పిల్లుట్ల శ్రీనివాస్ తెలిపారు.

# వాహనాలను సీజ్ చేసిన ఎక్సైజ్ శాఖ అధికారులు




హుజూర్ నగర్ డిసెంబర్ 21 నిజం చెపుతాం న్యూస్ నేరేడుచెర్ల గ్రామం మరియు మండలంకి చెందిన కంకిపటి శివ గోవిందుహైదర్ ఖాన్ గూడ నల్గొండ జిల్లా కు చెందిన జాకీర్ పాషాఎల్బీనగర్ నగర్ గరిడేపల్లి మండలంకు చెందిన ఒగ్గు బాలకృష్ణ అనే ముగ్గురు వ్యక్తులు తమ ద్విచక్ర వాహనం హొండా ఆక్టివ్ మరియు గూడ్స్ క్యారియర్ టాటా ఇంట్ర పై సుమారు (2026)కేజీల బెల్లం మరియు (100) కేజీల పటిక తరలిస్తూ ఉండగా పటిక, బెల్లం తో పాటు రెండు వాహనాలను సీతల్ తండ వద్ద సీజ్ చేయడమైనది. నిందితుల పై కేసు నమోదు చేయడమైనది.ఈ దాడుల్లో ఎస్సై వెన్నెల సిబ్బంది నాగయ్య, నాగరాజు, రవి కుమార్ గోపి రెడ్డి బాలు పాల్గొన్నారు.

# చలి మంచు ప్రభావంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న కల్వకుర్తి జనం - జర్నలిస్ట్ సిద్ధిక్.

**- జాతీయ రహదారుల పై జాగ్రత్తలు పాటించండి.**

**- మార్నింగ్ వాక్ కు వెళ్లేవాళ్లు రోడ్డు పై వాహనాలతో ప్రమాదాలకు గురైయే అవకాశం ఉంది.**



కల్వకుర్తి ప్రతినిధి సిద్ధిక్ డిసెంబర్ 21 ( నిజం చెపుతాం ):కల్వకుర్తి పట్టణంలో పరిసరా ప్రాంతాలలో చలి ప్రభావం తీవ్రంగా ఉంది అని జర్నలిస్ట్ సిద్ధిక్ అన్నారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ సిద్ధిక్ మాట్లాడుతూ కల్వకుర్తి పట్టణంలోని ప్రజలు మంచు ప్రభావంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉ. 5 గంటల నుంచి ఉ. 8.30 వరకు చలితోపాటు మంచి ప్రభావం తీవ్రంగా ఉంది. సితకాలం సందర్భంగా వాతావరణం చల్లగా ఉష్ణోగ్రతలు నమోదైయి అవకాశం ఉంది. పట్టణానికి 3 జాతీయ రహదారులు ఉండటంతో వాహనాదారులు రోడ్డు పై మంచుతో ప్రభావం వల్ల కనబడకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. ఫుట్ పాత్ పై పాదాచారులు మార్నింగ్ వాక్ కి వెళ్లే ప్రజలు రోడ్ పై అప్రమత్తంగా ఉండాలి.వాహనాల దీపాలు వేసుకున్నప్పటికీ ముందున్న వాహనం కనబడకపోవడం తో ప్రజల ఇబ్బందులు పడుతున్నారు. ఈ సందర్భంగా జాగ్రత్తలు ఎంతగానో పాటించాల్సిన అవసరం ఉంది. అతివేగం కాకుండా హెడ్ లైట్స్ వేసుకొని హారన్ వాడుతూ వెళ్లలాని సూచనలు, జాతీయ రహదారుల పై ప్రమాదాలు జరగకుండా నియమాలు పాటించవలసిన అవసరం ఉంది. అంబులెన్స్ సౌకర్యాలు అందుబాటులో ఉంచవలసిన అవసరం ఉంది. ప్రజలు చలి ప్రభావాన్ని తట్టుకునేందుకు పౌష్టికాహారాలతో పాటు స్వెటర్ , నెత్తికి వొలెన్ టోపీ, మఫ్ లర్ వాడాలని సూచించారు. ఈ చలికాలంలో దోమల భారిన మలేరియా టైఫాయిడ్ ఇతర విషపు జరాల బారిన పడకుండా ప్రజలు జాగ్రత్త వహించాలని సూచించారు.

# కల్వకుర్తి లో ఘనంగా శ్రీనివాస రామానుజన్ 137 వ జయంతి వేడుకలు...

కల్వకుర్తి ప్రతినిధి సిద్ధిక్ డిసెంబర్ 21 ( నిజం చెపుతాం ):కల్వకుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ రామిరెడ్డి సారు అధ్యక్షతన శ్రీనివాస్ రామానుజన్ 137 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామిరెడ్డి శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి మాట్లాడారు. ప్రపంచ గణిత మేధావి,గణిత శాస్త్ర మాంత్రికుడు,భారతదేశ కీర్తి ప్రతిష్టల్నిప్రపంచ గణిత శిఖరాలపై ద్విగుణీకృతం చేసిన వారుశ్రీనివాస రామానుజన్ అని పేర్కొన్నారు. విద్యార్థులు రామానుజన్ ని ఆదర్శంగా తీసుకొని చక్కటి క్రమశిక్షణతో, పట్టుదలతో చదివి మంచి ర్యాంకులు సాధించి కళాశాలకు మంచి పేరు తేవాలని విద్యార్థులను ఆశీర్వదించారు.చిత్తు కాగితాల పై వేలాది మ్యాథమెటిక్స్ఫార్ములాల్ని రాసిన ధీశాలి.తన పేదరికం లెక్కలకు అడ్డురాలేదని వైస్ ప్రిన్సిపాల్ వేణుసార్ పేర్కొన్నారు.బట్టల కొట్టులో గుమస్తాగాపనిచేసిన అతని కొడుకుఅవలీలగా గణిత అనంతాన్ని చాటి చెప్పిన గణిత శాస్త్ర రణధీరుడు 1729 సంఖ్యనేతన పేరు సింబల్ గా మార్చుకున్నమహా మనిషి మన రామానుజన్ అని సీనియర్ లెక్చరర్ సదానందం గౌడు తెలియజేశారు. అనంతరం కళాశాల విద్యార్థులు ,లెక్చరర్స్ స్వతాగా



బెస్ట్ మ్యాథమెటిక్స్ లెక్చరర్ అయిన కళాశాల ప్రిన్సిపాల్ రామిరెడ్డి కు శాలువాతో సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు రమకాంత్, మల్లేష్,రాజేష్ ,పరుషరాం,శ్రీనివాస్ ,




భీమేశ్వర్, లక్ష్మీ కాంత్ సాగర్ ,మహబూబ్ అలీ ,లక్ష్మయ్య మొదలగు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# గణిత,సైన్స్ ల్యాబ్ లను ప్రారంభించిన దాత కోవూరు మోహన్ రావు

కల్వకుర్తి ప్రతినిధి సిద్ధిక్ డిసెంబర్ 21 ( నిజం చెపుతాం ):కల్వకుర్తి మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేడు గణిత,సైన్స్ ల్యాబ్ లను ప్రారంభించారు. దాత కోవూరు మోహన్ రావు వారి కుటుంబ సభ్యులు ఆర్థిక సహాయం అందించి నేడు వారు పాఠశాలకు విచ్చేసి మ్యాస్,సైన్స్ ల్యాబ్ లను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరీక్షల విభాగ అధికారి రాజశేఖర్ రావు, సైన్స్ అధికారి రాజశేఖర్ రావు ఏ. ఎం. ఓ సర్పంచ్ మండల విద్యాధికారి శంకర్ నాయక్ పాల్గొన్నారు వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన గణితమేళా సందర్శకులను ఆకట్టుకున్నది విద్యార్థుల యొక్క ప్రతిభను ఏర్పాటు చేసిన మేళాను తిలకించి పలువురు ప్రశంసించారు పాఠశాల విద్యార్థులచే ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి అని పాఠశాల



ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామస్తులు పాల్గొని విజయవంతం చేశారు.

# మెనూ ప్రకారం నాన్యమైన భోజనం అందించలేని ఎస్టి హాస్టల్ వార్డెన్ పై తగిన చర్యలు తీసుకోవాలి

**- భూపాలపల్లి జిల్లా కలెక్టర్ గారు వెంటనే స్పందించాలి**

**- ఎస్టీ హాస్టల్ అధికారి డీ డీ తక్షణమే స్పందించాలి**

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) డిసెంబర్ 21: భూపాలపల్లి జిల్లా కేంద్రం లో ఉన్న ఎస్టీ హాస్టల్ విద్యార్థుల స్థితిగతులను పరిశీలించి హాస్టల్లో తనిఖీ చేసిన ఏంఎస్ఎఫ్ మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా నాయకులు విద్యార్థులతో మాట్లాడుతూ ఎస్టీ హాస్టల్లో ఉన్న పలు సమస్యలు తెలుసుకున్నారు. హాస్టల్ విద్యార్థులు ఎంఎస్ఎఫ్ నాయకులకు హాస్టల్లో మెనూ ప్రకారం ఆహారం అందించటం లేదు అని తెలియజేశారు. విద్యార్థులు విద్యార్థులకు ఉన్న హక్కులను తెలుసుకునే భాధ్యత మీ పై ఉందని ఈ సందర్భంగా విద్యార్థులకు అవగాహనా కల్పించారు ఎంఎస్ఎఫ్ నాయకులు హాస్టల్లో మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం మీకు అందించే భాధ్యత మీ వార్డెన్ పై ఉంది అని ఒక వేల హాస్టల్లో నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందించకపోతే ఎస్టీ హాస్టల్ అధికారికి గాని, జిల్లా కలెక్టర్ కి గాని కంప్లైంట్ చేసే హక్కు భాధ్యత మీపై



ఉంది అని విద్యార్థులకు అవగాహనా కల్పించిన ఏంఎస్ఎఫ్ జిల్లా నాయకులు అంబాల అనిల్ కుమార్ జిల్లా వ్యాప్తంగా విద్యార్థుల కోసం మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ చేస్తున్న పోరాటాలను ఈ సమావేశంలో విద్యార్థులకు తెలియజేశారు. ఎస్టీ హాస్టల్లో కూడా కమిటీ వేస్తామని, ఆ కమిటీలో పనిచేయడానికి విద్యార్థులు సిద్ధంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ భూపాలపల్లి జిల్లా నాయకులు విద్యార్థులు యూవత మరియు తదితరులు పాల్గొన్నారు.

# సి ఎం కప్ పోటీలో చెస్ విభాగం లో రాష్ట్ర స్థాయి కి ఎంపికైన తెలంగాణ మైనారిటీ గురుకుల విద్యార్థిని సముద్రాల సాయి ప్రియా

**- అభినందించిన ప్రిన్సిపల్ శ్రీ పాల**

నర్సంపేట టౌన్ రిపోర్టర్ డిసెంబర్ 21(నిజం న్యూస్ ).పల్లెల నుంచి ప్రపంచస్థాయి విజేతలకొరకు సీఎం కప్ అనే నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జిల్లా స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలలో నర్సంపేట తెలంగాణ మైనారిటీ గురుకులం నర్సంపేట కి చెందిన ఎనిమిదొవ తరగతి చదువుతున్న సముద్రాల సాయి ప్రియా జిల్లా స్థాయి చెస్ ఫైనల్స్ లో గెలిచి రాష్ట్ర స్థాయి కి ఎంపికైందని ప్రిన్సిపాల్ శ్రీపాల తెలిపారు.జిల్లా లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సాయి ప్రియను పి ఈ టి సంధ్యారాణి, ఉపాధ్యాయ బృందం, తోటి విద్యార్థులు, కుటుంబ సభ్యులు అభినందించారు.



# వార్షిక తనీఖీల్లో భాగంగా... గోదావరిఖని ఏసిపి కార్యాలయమును తనిఖి చేసిన సిపి






నిజం చెపుతాం. రామగుండం డిసెంబర్ 21. వార్షిక తనీఖీల్లో భాగంగా.. రామగుండము పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్,గోదావరిఖని ఏసిపి కార్యాలయమును రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్,ఐజి తనీఖీ చేశారు.తనీఖీ లో భాగంగా,ఏసిపి కార్యాలయమునకు చేరుకున్న పోలీస్ కమిషనర్కి, ఏసీపి మొక్కను అందజేసి స్వాగతం పలకారు. అనంతరం పోలీస్ కమిషనర్ ఏసిపి కార్యాలయమునకు సంబంధించిన రికార్డులను పరిశీలించడంతో పాటు,ఏసిపి అధ్వర్యంలో దర్యాప్తు జరిగిన కేసుల ప్రస్తుత స్థితిగతులపై,గ్రేవ్ కేసుల్లో నిందితుల అరెస్టు,దర్యాప్తు జరుగుతున్న తీరును సీపీ ఏసీపీ రమేష్ ని,అడిగి తెలుసుకొవడంతో పాటు,పెండింగ్లో వున్న ఎస్సీ ఎస్టీ కేసులు,ఇతర గ్రేవ్ కేసుల వివరాలకు సంబంధించిన రికార్డులను పోలీస్ కమిషనర్ పరిశీలించారు.ఈ సందర్భంగా గోదావరిఖని సబ్%-%డివిజనల్ పోలీస్ అధికారులతో కమిషనర్ మాట్లాడుతూ...శాంతి భద్రతల విషయంలో పోలీస్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని, నేరాల కట్టడి కొసం అధికారులు సమిష్టిగా సమన్వయము తో మరింత శ్రమించడంతో పాటు,నేరం జరిగిన వెంటనే అధికారులు వేగంగా స్పందించాలని, చట్టాలను అతిక్రమించే చర్యలకు పాల్పడే వారిని ఎట్టిపరిస్థితిలో వదలవద్దని,పోలీస్ స్టేషన్ల పరిధిలో ఏం జరుగుతోందని ఎప్పటికప్పుడు పరిశీలించడంతో పాటు,ముందస్తూ సమాచార సేకరణ అవరమని, క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ ఓపిక, సహనంతో ప్రజలు ఇచ్చే ఫిర్యాదుల పరిశీలించాలని పోలీస్ కమిషనర్ అధికారులకు తెలిపారు.నేరాల నియంత్రణకు విసబుల్ పోలీసింగ్,నిరంతర పెట్రోలింగ్ తో పాటు, ఆకస్మిక వాహన తనిఖీ లు నిర్వహించాలని ముందస్తు నేరా నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలనీ సూచించారు.ఈ తనీఖీలో పెద్దపల్లి డీసీపీ చేతన ఐపిఎస్., గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్,గోదావరిఖని1టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్ర సేనా రెడ్డి,గోదావరిఖని2టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ రావు,మంథని సీఐ రాజు, తదితరులు పాల్గోన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



గూడూరు ప్రతినిధి డిసెంబర్ 21 నిజం చెబుతాం గూడూరు గ్రామ పంచాయతీ పరిధిలోని వడ్డెరి కాలనీకి చెందిన నిరుపేద కుటుంబ వాసి అయిన గిరిశెట్టి యాకమూర్తి తండ్రి గిరిశెట్టి నర్సయ్య అనారోగ్యంతో ఇటీవలే మరణించగా వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను కలిసి, పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ.., ఆర్థిక సాయంతో పాటు అర క్వింటా బియ్యాన్ని అందజేసిన గూడూరు మాజీ ఎంపీపీ, సర్పంచ్ నూనావత్ రమేష్ నాయక్ వారితో పాటు రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎం డి యాకుబ్ పాషా, మండల సీనియర్ నాయకులు కన్నెబోయిన వెంకన్న, గూడూరు బ్లాక్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ పెసరి శివ, మాజీ వార్డు సభ్యుడు హెచ్ శివ గోపగాని యాదగిరి మండల మల్లేష్ ఇనుముల శీను, నవీన్, బండారి యుగంధర్, గొడుగు మునేష్, దోమ సతీష్ శీను, రమేష్, మూడు మహేష్, వాంకుడోత్ సురేష్, వాంకుడోత్ చందు తదితరులు పాల్గొన్నారు.

# పుస్తకాల పండుగను విజయవంతం చేద్దాం...

## -గ్రంథాలయ ఉద్యమకర్త, కవి కాసుల రవికుమార్




నర్సంపేట టౌన్ రిపోర్టర్ డిసెంబర్ 21(నిజం న్యూస్ )ప్రతి ఏటా ఎందరో మంది పుస్తక ప్రియులను ఆకర్షించే హైదరాబాద్ బుక్ ఫెయిర్ ఈనెల 19న ప్రారంభమైందని, 11 రోజులపాటు కొనసాగనున్న బుక్ ఫెయిర్ ను విద్యార్థులు, తల్లిదండ్రులు, పుస్తక ప్రియులు పెద్ద సంఖ్యలో సందర్శించి విజయవంతం చేయవలసిందిగా ప్రముఖ గ్రంథాలయ ఉద్యమకర్త, కవి కాసుల రవికుమార్ కోరారు. ఈనెల 23న హైదరాబాద్ బుక్ ఫెయిర్ లో నిర్వహించనున్న సదస్సులో రవికుమార్ ప్రసంగించనున్నారు. ప్రతి ఏటా నిర్వహించబడే అతిపెద్ద పుస్తకాల పండుగను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని గ్రంథాలయాలను అభివృద్ధి చేయడంతో పాటు, పుస్తక పఠనాన్ని పెంపొందించాలని ఆయన అన్నారు. లీడ్ లైబ్రరీ ఆధ్వర్యంలో త్వరలో మరిన్ని గ్రంథాలయాలను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన ఈ సందర్భంగా తెలిపారు. లీడ్ లైబ్రరీ ఆధ్వర్యంలో 'బుక్ ఫెయిర్ ను సందర్శిద్దాం' అనే పోస్టర్ ను నిర్వాహకులు కాసుల రవికుమార్ శోభారాణిలు ఆవిష్కరించారు

# శాంతిభద్రత పరిరక్షణలో అలసత్వానికి అవకాశం ఇవ్వొద్దు..

(నిజం చెపుతా%శీ%). రామగుండం డిసెంబర్ 21.కన్విక్షన్ రేట్ పెంచాలి.నేరస్తులకు న్యాయస్థానం ద్వార శిక్ష పడే విధంగా పోలీస్ అధికారులు బాధ్యతగా కృషి చేయాలి.నేరాల నియంత్రణ కు మెరుగైన ప్రోయాక్టివ్ పోలీసింగ్ నిర్వహించాలి:పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్.రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి , మంచిర్యాల జోన్ పరిధిలోని డిసిపి ఎసిపి,సీఐ,పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ అధికారులతో వార్షిక నేరా సమీక్షా ఆన్లైన్ జూమ్ మీటింగ్ ద్వారా యు ఐ కేసులు,గ్రేవ్ యు ఐ లాంగ్ పెండింగ్లో కేసుల పరిష్కారం, ఎస్ సి/ఎస్ టి యు ఐ కేసులు, ఉమెన్ ఎగైనెస్ట్ కేసులు, ఫోక్సో కేసుల పరిష్కారం, ఎన్ డి పి ఎస్యాక్ట్ కేసుల, ఎన్ డి పి ఎస్ యాక్ట్ కేసుల,ఎన్ హెచ్ ఆర్ సి, ఎస్ హెచ్ ఆర్ సి, మరియు మహిళా కమిషన్‌కు సంబంధించిన అప్పీల్ పిటిషన్ పెండింగ్,ఎన్ బి డబ్ల్యూ సమాచారం, ఎన్ఫోర్స్మెంట్ వర్క్, లా అండ్ ఆర్డర్ ఇష్యూ తదితర అంశాలపై రామగుండము పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్,(ఐజి) వార్షిక నేరా సమీక్షా నిర్వహించడం జరిగింది. ప్రతి కేసులలలో డి సి పి, ఎసిపి, సిఐ ల స్థాయిలో రివ్యూ చేసి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు.అండర్ ఇన్వెస్టిగేషన్లో ఉన్న కేసులను త్వరగా డిస్పోజల్ చేయాలన్నారు.పోక్సో, ఎస్సీ,ఎస్టీ గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేయాలన్నారు.ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండడంతో పాటు పూర్తి పారదర్శకంగా కేసును ఇన్వెస్టిగేషన్ చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, మహిళలకు సంబంధించిన కేసులను త్వరితగతికన పరిష్కరించాలి. నేరాల నియంత్రణకు విసబుల్ పోలీసింగ్, నిరంతర పెట్రోలింగ్ తో పాటు,ఆకస్మిక వాహన తనిఖీ లు నిర్వహించాలి, సాంకేతిక వ్యవస్థ కూడా ఉపయోగించుకోవాలి అన్నారు. సమన్స్, ఎన్ బి డబ్ల్యూ వారంట్స్ ఎగ్జిక్యూటివ్ చేయాలని,క్రైమ్ అగైనెస్ట్ ఉమెన్ కేసుల్లో త్వరగా ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలని ప్రోయాక్టివ్ పోలీసింగ్ పై అధికారులు సిబ్బంది దృష్టిసారించాలని సూచించారు.క్షేత్రస్థాయిలో అధికారులు సిబ్బంది ప్రజలతో మంచి సత్సంబంధాలు ఏర్పాటు చేసుకోవాలని శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజల్ని భాగస్వామ్యం చేయాలని సిపి అధికారులకు సూచించారు. మహిళలు చిన్నారులపై నేరాలకు పాల్పడే వారిపై కఠినమైన చర్యలు అవలంబించాలన్నారు.నేరాలు జరుగుతున్న తీరు,ఎక్కువగా నేరాలు జరుగుతున్న ప్రాంతాన్ని గుర్తించి తీసుకోవాల్సిన నివారణ చర్యలపై చర్చించారు.నూతన సంవత్సరం నుండి అధికారులు చేస్తున్న విధుల పర్ఫామెన్స్ ఆధారంగా గ్రేడింగ్ ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు.శాంతి భద్రతలకు భంగం కలిగించే రౌడీలు, అసాంఘిక





శక్తులు, మావోయిస్టులపై దృష్టి కేంద్రీకరించాలి కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.నేరాల నియంత్రణకు విసబుల్ పోలీసింగ్, నిరంతర పెట్రోలింగ్ 24%ఇ%7 నిర్వహిస్తు సాంకేతిక వ్యవస్థ కూడా ఉపయోగించుకుంటూ నిరంతరం గస్తీ నిర్వహిస్తూ.. ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో ఉండి, ముందస్తు నేరా నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలనీ సూచించారు. ప్రాపర్టీ కేసులలో ప్రివెంట్ యాక్షన్ తీసుకోవాలి. ప్రత్యేక టీం లను ఏర్పాటు చేసి నిందితులను పట్టుకోవాలి రికవరీ శాతాన్ని పెంచాలి.డయాల్ 100 కు వచ్చే ఫోన్లకు ప్రతిస్పందన సమయాన్ని మెరుగుపరుచుకునే విషయంలో దృష్టి సారించాలని సూచించారు.ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించి డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించి,ప్రజల సమస్యలను చట్టపరిదిలో తీర్చాలనిప్రతి పోలీసు స్టేషన్ పరిధిలో ముఖ్యమైన ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. ట్రాఫిక్ ఎన్ఫోర్స్మెంట్ ను పెంచాలి. ట్రాఫిక్ అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలి.రోడ్డు ప్రమాదాల ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి రోడ్డు ప్రమాదాలలో మరణాల సంఖ్యను తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని, రహదారి భద్రతను మరింత మెరుగుపరిచేందుకు ఇతర ప్రభుత్వ విభాగాలతో కలిసి చర్యలు చేపట్టాలని ప్రమాదాల నివారణకు కృషి చేయాలి అని సూచించారు.జి 2/ సిసిసి పిటిషన్లు పెండింగ్ లేకుండా త్వరత గతికన పూర్తి చేయాలి.ప్రజావాణి,సి సి సి ద్వారా వచ్చిన పిటిషన్ లు త్వరితగతికన విచారణ జరిపి చట్ట పరిధిలో బాధితులకు న్యాయం జరిగేలా చూడాలి.

దానికి సంబందించిన రిప్టై లను పంపించాలిఎవరైనా తప్పి పోయినట్లు ఫిర్యాదు అందినచో ఆలస్యం చేయకుండా కేసు నమోదు చేసి తప్పి పోయిన వ్యక్తి యొక్క వివరాలతో కూడిన ఫోటో అన్ని పోలీస్ స్టేషన్ల కు పంపించి సంబంధిత వెబ్ సైట్ లో పొందు పరచాలని ఆదేశించారు.అదే విధంగా అసహజ మరణాలు దర్యాప్తు చేయునపుడు మృతుని మరణానికి గల కారణాలను లోతుగా పరిశోధించి,సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి తగు విధంగా పరిష్కరించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ల పరిధిలో గంజాయి,పేకాట,పిడిఎస్ రైస్, గుడుంబా,వైట్ కాలర్ నేరాలను,ఇతర చట్ట వ్యతిరేకమైన నేరాల అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా పెట్టాలి వారిపై నజరు పెట్టాలని,కేసులు నమోదు చేయాలని ఇతర చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరించడంతో పాటు వారిపై పీడీ యాక్ట్ క్రింద నమదు చేయాలని సిపి అధికారులకు ఆదేశించారు.భూ,సివిల్ కేసుల్లో ఎస్ఓపి ప్రకారం పాందర్శకంగా విచారణ చేపట్టాలన్నారు. ఈ ఆన్లైన్ జూమ్ మీటింగ్ లో పెద్దపల్లి డిసిపి చేతన ఐపిఎస్,అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి.రాజు,స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, కమిషనరేట్ పరిధిలోని ఏసీపీలు,ఎ ఆర్ ఏసీపీ లు ప్రతాప్,సుందర్, ఇంటిలిజెన్స్ ఎఒ తసాస్ మాలిక్ ,ఏ ఓ.శ్రీనివాస్, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ సతీష్, వివిధ వింగ్స్ ఇన్స్పెక్టర్ లు చంద్రశేఖర్ గౌడ్, కృష్ణ శ్రీనివాస్,శ్రీధర్,టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్,ఐటీ అండ్ కమ్యూనికేషన్ ఇన్స్పెక్టర్ రాంప్రసాద్,ఆర్ఐ లు వామన మూర్తి,శ్రీనివాస్, సంపత్,మల్లేశం, సూపరింటెండెంట్ మనోజ్ కుమార్,సిసి హరీష్,తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ స్టూడెంట్ మేనేజ్మెంట్ హాస్టల్ సొంత భవనం కొరకు జిల్లా ఎస్సీ అధికారికి వినతి పత్రం



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) డిసెంబర్ 21: భూపాలపల్లి జిల్లా కేంద్రంలోనీ కలెక్టర్ ఆఫీసులో షెడ్యూల్ కులాల జిల్లా అధికారి సునీత నీ మర్యాదపూర్వకంగా కలిసి భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఉన్న ఎస్సీ స్టూడెంట్ మేనేజ్మెంట్ హాస్టల్ లో విద్యార్థులు అద్దె భవనాల్లో ఎలాంటి సౌకర్యాలు లేకుండా, ఇరుకు గదుల్లో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని, హాస్టల్ విద్యార్థులు ఉపయోగించుకునే వస్తువులు, ఆట వస్తువులు, డైనింగ్ టేబుల్, చదువుకోవడానికి లైబ్రరీ, విద్యార్థులకు ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని ఇచ్చే ఆట వస్తువులు ఇలాంటివి ఏమీ రాకపోవడానికి కారణం సొంత భవనం లేకపోవడం వల్లనే అని మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ అంబాల అనీల్ కుమార్ గారు షెడ్యూల్ కులాల జిల్లా అధికారితో మాట్లాడారు. విద్యార్థులు ఉంటున్న అద్దె భవనాల్లో ఉన్న సమస్యలన్నీ జిల్లా అధికారి దృష్టికి తీసుకుపోయారు. అద్దె భవనాల్లో విద్యార్థులు పడుతున్న సమస్యలన్నీ విన్న షెడ్యూల్ కులాల జిల్లా అధికారి సునీత మాట్లాడుతు.. నా బాధ్యతగా నేను కలెక్టర్ గారి దృష్టికి తీసుకుపోతానని హామీ ఇచ్చారు. త్వరలోనే విద్యార్థుల సమస్యలు పరిష్కరిస్తాము. విద్యార్థులకు సొంత భవనాన్ని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. మీ బాధ్యతగా మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కలెక్టర్ ని కలవండి అని సునీత మేడం మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ వారితో కోరారు. ఈ కార్యక్రమంలో మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ భూపాల్ పల్లి జిల్లా సీనియర్ నాయకులు అంబాల అనిల్ కుమార్ పాల్గొన్నారు ఎంఆర్పిఎస్ భూపాలపల్లి మండల అధ్యక్షులు సిరిపంగ చంటి పాల్గొన్నారు.

# విద్ధ కర్మ, అగ్రికర్మ ద్వారా 80 శాతం రోగాలను నయం చేయవచ్చు...

**- మోకాళ్ళ నొప్పులు, నడుము నొప్పులు, మెడ నొప్పులను ఈ వైద్యం ద్వారా నయం చేయవచ్చు.**
**- పక్షవాతం, ముఖపక్షవాతం, ఒక కాలు, ఒక చెయ్యి పడిపోవడం లాంటి వాటిని నయం చేయవచ్చు.**
**- ఈ చికిత్స ద్వారా 80 శాతం మందికి గుర్రపు మూతులను నయం చేశాము.**
**- ఈ చికిత్స చేయడం ద్వారా వాతం, కపం, పిత్తం, వీటిపై ఎక్కువ మొత్తం ప్రభావం చూపి నొప్పులను తగ్గిస్తుంది.**
**- 80శాతం రోగాలను ఈ చికిత్స ద్వారా నయం చేయవచ్చు.**
**- డాక్టర్, వసుంధర దేవి. విద్ధ కర్మ, అగ్రికర్మ వైద్యురాలు.**





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 21,( నిజం న్యూస్).విద్ధకర్మ, అగ్రికర్మ వైద్యం ద్వారా 80 శాతం రోగాలను నయం చేయవచ్చు. విద్ధా కర్మ. అగ్రికర్మ మన పూర్వీకులు మనకు అందించిన అతి పురాతనమైన వైద్యం. ఈ వైద్యం భారతదేశంలో ఒక్క పాట్నాలోనే ఉంది. కెసిఆర్ ప్రభుత్వంలో ఈ విద్యను రాష్ట్రంలో కూడా ప్రవేశపెట్టాలని అప్పటి ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు పాట్నా నుండి సంబంధిత డాక్టర్లను పిలిపించి మన రాష్ట్రంలోని యువత ఈ విద్యను అభ్యసించేలాగా చేశారు. విద్ధకర్మ, అగ్రికర్మ నేర్చుకున్న డాక్టర్ వసుంధర దేవి గత మూడు నాలుగు సంవత్సరముల నుండి మహబూబాబాద్ జిల్లాలోని గూడూరు మండలంలో, ప్రస్తుతం కొరివి మండలం లో ఈ విద్ధ కర్మ, అగ్రికర్మ ల ద్వారా ప్రజల రోగాలను నయం చేస్తున్నారు. కెసిఆర్ ప్రభుత్వం పోయిన తదుపరి ఈ విద్యను అటుకెక్కించారు. రాష్ట్రంలో ఎందరో మోకాళ్ల నొప్పులతో వివిధ రోగాలతో ఆసుపత్రుల చుట్టూ తిరుగుతూ వేలాది రూపాయలు ఆస్పత్రులకు ఖర్చు చేస్తూ ఉన్నారు. ఎంతటి తీవ్రమైన రోగమైన ఈ విద్ధకర్మ, అగ్రి కర్మ ల ద్వారా సుమారు ఐదు, ఆరు సిట్టింగులలో న్యాయం చేయవచ్చని డాక్టర్ వసుంధర దేవి "నిజం" ప్రతినిధికి తెలిపారు. ఆయుర్వేద వైద్యశాల, యునాని లాంటి వైద్యశాల లు ప్రక్కన ఉన్న చిన్న పల్లెటూరులో ఉండటం వల్ల అవి కనుమరుగయ్యే అవకాశం ఉంది. అదే జిల్లా హెడ్ క్వార్టర్ లో గనుక ప్రజలకు అందుబాటులో ఉంటే బాగుంటుందని పట్టణ ప్రజలు భావిస్తున్నారు. ఇది ఇలా ఉంటే, ఈ అతి పురాతనమైన వైద్యాన్ని భారతదేశ ప్రజలకు అందనివ్వ వద్దని దురాశతో ఆనాడు భారతదేశాన్ని ఆక్రమించి తన ఏలు బడిలోనికి తెచ్చుకున్న మహమ్మద్ బిన్ తుగ్లక్, ఈ గ్రంథాలను కాల్చి వేయడం జరిగినట్టు తెలుస్తుంది. గుర్రపు మూతులు వచ్చిన 80 శాతం మంది ప్రజలకు ఈ చికిత్స ద్వారా వ్యాధి న్యాయం చేయడం జరిగిందని వసుంధర దేవి తెలిపారు. సమయాభావం వల్ల ప్రతిరోజు సుమారు 20 నుండి 25 మందికి ఈ చికిత్సను అందిస్తున్నా నని డాక్టర్ వసుంధర దేవి తెలిపారు. మహబూబాబాద్ జిల్లాలో ఉన్నటువంటి ప్రభుత్వ ఆసుపత్రి విద్ధ కర్మ, అగ్రి కర్మ లాంటి డాక్టర్లు ఉంటే మోకాళ్ళ నొప్పులతో, మెడ నొప్పులతో ఇంకా ఇతర బాధలతో బాధపడే రోగులకు ఎంతో మేలు జరుగుతుంది అని ప్రజలు కోరుకుంటున్నారు. అయ్యా! జిల్లా కలెక్టర్ గారు, తమరు ఈ విషయంలో శ్రద్ధ తీసుకొని మహబూబాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ డాక్టర్ల నియామకం జరిగేలాగా చూడాలని, లేదా డాక్టర్ వసుంధర దేవి నీ అయిన ఈ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చేలాగా తమరు చర్యలు తీసుకోవా లని ప్రజలు వేడుకుంటున్నారు.

# రాత్రి వేళల్లో కూడా.. కళ్యాణ లక్ష్మి పెండింగ్ ఫైళ్ళను ఎంక్వైరీ చేసిన రామగుండం రెవెన్యూ ఇన్స్పెక్టర్ అలీ



(నిజం చెపుతా%శీ%).రామగుండం డిసెంబర్ 21.రామగుండం తహసీల్దార్ కుమార స్వామి ఆదేశాల మేరకు,రామగుండం మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని వివిధ డివిజన్లలో పెండింగులో ఉన్న కళ్యాణ లక్ష్మి లబ్ధిదారుల సరైన వివరాలను నమోదు చేయడానికి శుక్రవారం రాత్రి సమయంలో.. రామగుండం రెవెన్యూ ఇన్స్పెక్టర్ అలీ,స్థానిక 44వ, డివిజన్ తిలక్ నగర్లో లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి, సంభందిత సరైన పత్రాలను పరిశీలించి, వివరాలను నమోదు చేయడం జరిగింది.ఈ సందర్భంగా స్థానిక 44వ,డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పోరేటర్ ఎండీ. ముస్తఫా మాట్లాడుతూ...రామగుండం మండల తహసీల్దార్ కార్యాలయంలో ప్రజలు అప్లై చేసుకున్న ఏ ఒక్క ఫైలు పెండింగులో ఉండకూడదనే లక్ష్యంతో రెవెన్యూ ఇన్స్పెక్టర్ అలీ,రాత్రి సమయంలో కూడా ..కళ్యాణ లక్ష్మి లబ్ధిదారుల ఇంటింటికి స్వయంగా వచ్చి మరీ విచారణ చేస్తూ,పూర్తి పారదర్శకంగా సరైన వివరాలను నమోదు చేయడం జరిగిందని, సమయాన్ని సైతం లెక్కచేయకుండా రాత్రి వేళల్లో కూడా పెండింగ్ ఫైళ్ళను క్లియరెన్స్ చేస్తున్న ఇలాంటి యువ అధికారి అలీ,మన రామగుండం మండల రెవెన్యూ కార్యాలయంలో పనిచేస్తుండడం చాలా హర్షణీయమని,ఏవైనా సర్టిఫికెట్ల కోసం ప్రజలు మండల కార్యాలయానికి పదే పదే తిరగాల్సిన అవసరం లేకుండా పోతుందని అన్నారు.

# ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సేవలను జిల్లాలో మరింత విస్తృతం చేయాలి...

**- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 21, (నిజం న్యూస్)ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధ్యక్షతన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో తో కలిసి శనివారం ఐ.డి.ఓ.సి లోని కలెక్టర్ చాంబర్ లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, మహబూబాబాద్ ద్వారా నిర్వహిస్తున్న పలు కార్యక్రమాలను అభినందించారు. ముఖ్యంగా సెప్టెంబర్ నెలలో వరద బాధితులకు వారి గ్రామాలను సందర్శించి అత్యవసర సరుకులు, దుప్పట్లు, ఉన్ని దుప్పట్లు, వంట సామాగ్రి, దుస్తులు సకాలంలో అందచేశారని, జిల్లాలో నిర్వహిస్తున్న రక్తదాన కార్యక్రమాలపై జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలోని బ్లడ్ బ్యాంక్ లో సరిపడా రక్త నిల్వలు లేవని యువత ముందుకు వచ్చి మరిన్ని రక్త దాన కార్యక్రమాలు నిర్వహించాలని, స్వచ్ఛంద సంస్థలు యువజన సంఘాల వారితో సమావేశం నిర్వహించాలని సూచించారు.మహబూబాబాద్ రెడ్ క్రాస్ సొసైటీ ఆదివాసీ మండలాల్లోని వృద్ధులకు చలి మరియు వర్షాల నుండి రక్షణగా దుప్పట్లు, దోమతెరలు టార్పాలిన్ లు, హైజీన్ కిట్స్ అందచేయటం మంచి కార్యక్రమం అని అన్నారు. టీవీ వ్యాధితో బాధపడుతున్న వారికి పోషక విలువలు కలిగిన పదార్థాలు గతంలో వలే మరి ఒక్కసారి ఇవ్వాలని తెలిపారు. గంగార%శీ% మండలంలోని 15 నుండి 20 సంవత్సరాల చిన్నారులకు పోషకాహారం అందచేయలని సూచించారు.గతంలో రాష్ట్ర గవర్నర్ రెడ్ క్రాస్ అధ్యక్షులు మహబూబాబాద్ జిల్లాకు ఇచ్చిన అవార్డులను, ప్రశంస పత్రాలు ఒక ప్రత్యేక కార్యక్రమంలో అందజేసేందుకు ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ సమీక్షా సమావేశంలో రెడ్ క్రాస్ చైర్మన్ పి. వర ప్రసాద్ , వైస్ చైర్మన్ డాక్టర్ నెహ్రూ



, కోశాధికారి మాధవ పెద్ది వెంకట్ రెడ్డి, ఎంసి సభ్యులు గొర్రె వెంకన్న, విశ్వేశ్వర రావు, డాక్టర్ సిహెచ్. సూర్య కుమారి,న్యాయ సలహా దారు కొండపల్లి కేశవరావు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ.. ధ్యానాన్ని జీవితంలో భాగంగా చేసుకోవాలి

(నిజం చెపుతా%శీ%).రామగుండం డిసెంబర్ 21. ప్రతి ఒక్కరూ.. ధ్యానాన్ని జీవితంలో భాగంగా చేసుకోవాలని, రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ అన్నారు. శనివారం రామగుండం కమిషనరేట్ లో అధికారులు,సిబ్బందితో కలిసి ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆర్గనైజేషన్ వాలంటీరీస్, రామ్ మోహన్ బండా, ఓం ప్రకాష్ నిర్వహించిన మెడిటేషన్ లో పాల్గొన్నారు.డిసెంబర్ 21 ప్రపంచ ధ్యాన దినోత్సవంగా.. ఐక్యరాజ్యసమితి ప్రకటించడంతో,రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు,రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో.. తొలి ధ్యాన దినోత్సవాన్ని నిర్వహించినట్లు తెలిపారు.యోగ ప్రాచీన భారతదేశంలో ఉద్భవించిన,ఆధ్యాత్మిక, భౌతిక అభ్యాసం అన్నారు. నిత్యం ధ్యానం చేయడం ద్వారా.. మానసిక ప్రశాంతత పొందవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ, అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, ఏఆర్. ఏసీబీ ప్రతాప్ ,ఏఓ. శ్రీనివాస్, సంపత్, మల్లేశం, సూపరిండెంట్, ఇంద్రసేనారెడ్డి, ఆర్ఎస్.ఐ అనిల్ ,ఓం



ప్రకాష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రమంత్రి ఆమిత్ షా ను మంత్రి పదవి నుండి తొలగించాలి కేవిపిస్ డిమాండ్

వేలేరు డిసెంబర్ 21(నిజం న్యూస్ )హన్మకొండ జిల్లా వేలేరు మండల కేంద్రములోని ఈరోజు పార్లమెంట్ సమావేశాల సందర్భంగా ఆయన డా. బిఆర్ అంబేద్కర్ పేరును ప్రస్తావిస్తుంటే ఆయన పేరును ప్రతిసారి ప్రస్తావించడం వల్ల లాభం ఏమిటి అని అనుచిత్వా వ్యాఖ్యలు చేయడం పైన

వేలేరు మండల కేంద్రంలో %ఖఖూ% మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ యొక్క కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల కార్యదర్శి వేల్పుల రవి మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత అయిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ దేవుడు దేవాలయాల కంటే గొప్పవాడని ప్రజల మనసులోని ఉన్నది, ఒకరు చెప్పితే వచ్చేది కాదు ఒకరు నేర్పిస్తే ఉన్నది కాదు ఎందుకంటే భారత రాజ్యాంగంలో స్వేచ్ఛను, సమానత్వాన్ని ,సౌభ్రతత్వాన్ని తో పాటు మనిషి ఆర్థికంగా తోటి మనిషిని మనిషి గౌరవించాలి గౌరవించబడాలి, ప్రతి మనిషి జీవించడానికి కూడు గుడ్డ నీడ కావాలి అంటే భారత రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రాథమిక హక్కుల వల్లనే ఈరోజు మనిషి జీవించ గలుగుతున్నారు అని ఆయన అన్నారు.ఇలాంటి పరిణామాలు చోటు చేసుకోకుండా వెంటనే కేంద్ర మంత్రి పదవి నుంచి ఆయన తొలగించాలని డిమాండ్ చేశారు.ఈ యొక్క కార్యక్రమంలో మునిగాడప నరసయ్య, పెండ్యాల భాస్కర్, సుంకారపల్లి వెంకన్న, జాన్నారపు రమేష్, వెంకటాద్రి, శ్రీనివాస్, సాగర్, సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.

## బీరు సీసాలో పాకురు పట్టిన చెత్త



గూడూరు ప్రతినిధి డిసెంబర్ 21 నిజం చెబుతాం గూడూరు మండల కేంద్రంలోని స్థానిక శ్రీ వెంకటేశ్వర వైన్ షాపులో బిరు కొనుగోలు చేసిన యువకుడికి చేదు అనుభవం ఎదురైంది. చల్లటి బీరు తాగి సేద తీరుదామనుకున్న సమయంలో ఆ సీసాలో పేరుకుపోయిన పాకూరు చెత్తను చూసి అవ్వాక్కయ్యాడు. తాగుదామని మూత తీసి చూసేసరికి చెత్త భారీ మొత్తంలో కదలాడుతుంది. ఈ విషయంపై షాపు యజమానికి వివరణ కోరగా అది సర్వసాధారణంగా ఏర్పడుతుంది దానికి మా ప్రమేయం లేదని షాపు యజమాని జవాబు ఇచ్చారు. యువకులు ఆందోళనకు దిగడంతో బీరుకు బదులు మరో బీరు ఇచ్చి యువకులను అక్కడి నుండి పంపేశారు

## డబ్బాల చిరు వ్యాపారులకు బిజెపి అండగా ఉంటుంది

తొర్రూర్ డిసెంబర్ 21 (నిజం చెప్పుతాం) తొర్రూరు పట్టణంలో స్థానిక మేన్ రోడ్డు లో గత 40 సంవత్సరాలనుండి ప్రధాన రహదారి ప్రక్కన గుమ్చిలు డబ్బాలలో వ్యాపారాలు నిర్వహిస్తున్న వ్యాపారస్తులను ఖాళీ చేయించేందుకు కొంత మంది వ్యక్తులు కుట్రలు పన్నుతూ బెదిరింపులకు పాల్పడుతున్నారని సంబంధిత డబ్బా వ్యాపారాలకు మద్దతుగా బిజెపి ఉంటుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగ రామ్మోహన్ రెడ్డి అన్నారు. ఈరోజు రోడ్డు వెడల్పులో సగం పైగా స్థలం కోల్పోయిన డబ్బాల వ్యాపారసముదాయాన్ని బిజెపి నాయకులు పరిశీలించారు. గత నలభై సంవత్సరాలనుండి వ్యాపారం చేసుకుంటున్న చిన్న వ్యాపారస్తులు వీధిన పడే దుస్థితి నెలకొందని అన్నారు. సుమారు 22 డబ్బాలు తొలగించే ప్రయత్నం ఎవరైనా చేస్తే బిజెపి ఆధ్వర్యంలో ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.గత నలభై ఏళ్లుగా రెక్కాడితే కానీ డొక్కాడని పేదలు డబ్బాలను నమ్ముకొని తమ జీవనోపాధిని కొనసాగిస్తున్నారు అని,ఈ డబ్బాలను తొలగిస్తే వారు సర్వం కోల్పోయి ఆ కుటుంబాలు రోడ్డన పడి వారి జీవితాలు ఛిద్రం అయ్యే దుస్థితి నెలకొంటుంది అని, ఎమ్మెల్యే గారు,స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపాలిటీ అధికారులు మానవతా దృక్పథంతో స్పందించి చిరు వ్యాపారులకు న్యాయం చేసి ఆదుకోవాలని లేని యెడల బీజేపీ నేతృత్వంలో ఉద్యమానికి స్వీకారం చుట్టి వారికి మద్దతుగా పోరాడుతామని, చిరు వ్యాపారులను బెదిరింపు లకు గురిచేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కాగు నవీన్, అర్బన్ మండల ప్రధాన కార్యదర్శి పైండ్ల రాజేష్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు మంగళపల్లి యాకయ్య, బూత్ కమిటీ అధ్యక్షులు నడిగడ్డ సందీప్ తదితరులు పాల్గొన్నారు



## పౌష్టికాహారం, పోషకాలపై అవగాహన తప్పనిసరి

### - జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్. ఏ , రవీందర్ రెడ్డి.



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 21, (నిజం న్యూస్)పౌష్టికాహారం, పోషకాలపై విద్యార్థులకు అవగాహన తప్పనిసరని జిల్లా విద్యాశాఖ అధికారి అన్నారు. శనివారం డోర్నకల్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో జరిగిన పేరెంట్ టీచర్స్ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్. ఏ , రవీందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని గణిత దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన గణిత మేళ (లో కాస్ట్, నో కాస్ట్, టిఎల్ఎం) ను ప్రారంభించి, విద్యార్థులతో సంభాషించారు. 10 మంది (తల్లి దండ్రులు లేని లేదా సింగిల్ పేరెంట్ కలిగిన) పూర్వ విద్యార్థులు, స్కూలు టీచర్లు దాతలుగా ఇచ్చినటువంటి సైకిళ్ళను బాలికలకు పంపిణీ చేశారు. %ాూజ% విద్యార్థులు 87మందికి లయన్స్ క్లబ్ వారి సౌజన్యంతో స్టడీ మెటీరియల్ అందజేశారు.అనంతరం తల్లిదండ్రులతో మాట్లాడుతూ విద్యార్థి దశలో పౌష్టికాహారం అందించడం ద్వారా వారి ఎదుగుదల మెరుగ్గా ఉంటుందని, తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు పండ్లు, కూరగాయల్లో ఉండే పోషకాలపై అవగాహన కల్పించారు. అలాగే, ప్రచార కరపత్రాల ద్వారా వాటి అవసరాన్ని తల్లిదండ్రులు, విద్యార్థులకు పరిచయం చేశారు. అంతేకాక తల్లిదండ్రులు తీసుకొచ్చిన ఆహారం ప్రత్యేకతలు, వాటి తయారీ విధానం, అందులోని పోషక విలువలను వారితోనే చెప్పించారు. ఆపై ప్రశ్న, జవాబుల రూపంలో ఆ విశేషాలను అందరూ తెలుసుకునేలా స్ఫూర్తిదాయకమైన సందేశాన్ని అందించారు. తరువాత విద్యార్థుల ప్రదర్శనలను, సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యమంలో డీఎస్ఓ అప్పారావు , డోర్నకల్ మున్సిపల్ చైర్ మెన్,వైస్ చైర్మెన్, వార్డ్ కౌన్సిలర్ తో పాటు దాతలు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఖబర్దార్ అంబేద్కర్ ద్రోహుల్లారా!...

**- కిసాన్ పరివార్ సీఈఓ డాక్టర్ వివేక్.**

**- కేంద్రంలో కేంద్ర మంత్రి అమిత్ షా అంబేద్కర్ ను కించపరుస్తూ మాట్లాడిన మాటలను వెనక్కి తీసుకోవాలని భారీ నిరసన ర్యాలీ.**

**- మద్దతు తెలియజేసిన దళిత,గిరిజన,ప్రజా,విద్యార్థి సంఘాలు.**





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి. డిసెంబర్ 21,( నిజ0 న్యూస్)అంబేద్కర్ ను అవమానించిన అమిత్ షా ను బర్త్ రఫ్ చేయాలని, అదే విధంగా అతని పై ఎస్సి, ఎస్టీ కేసు నమోదు చేయాలని,మతోన్మాదుల నుండి దేశాన్ని రక్షించుకోవాలని సామాజిక దళిత, గిరిజన,ప్రజా,విద్యార్థి సంఘాల నేతల ఆధ్వర్యంలో కిసాన్ పరివార్ సభ్యుడు ( ఎల్ ఎస్ ఓ జిల్లా అధ్యక్షుడు)గుగులోతు శివవర్మ నాయక్ అధ్యక్షతన ర్యాలీ జరిగింది. ముఖ్య అతిథిగా కిసాన్ పరివార్ సీఈఓ డాక్టర్ వివేక్ హాజరై నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో బస్ స్టాండ్ సెంటర్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు.రాజ్యాంగ నిర్మా త అంబేద్కర్ పై కేంద్ర హెూంమంత్రి అమిత్ షా చేసిన అవమానకర వ్యఖ్యలపైతక్షణమేచర్యలుతీసుకోవాలనిశనివారం అంబేద్కర్ విగ్రహం వద్ద సామాజిక ప్రజాసంఘాల నాయకులు కార్యకర్తలు అంబేద్కర్ చిత్ర పటాలు చేబూని భారీ నిరసన చేపట్టారు,అమిత్ షా ఖబడ్దార్ , అంబేద్కర్ జిందాబాద్, రాజ్యాంగం వర్ధిల్లాలి, అంటూ నినాదాలతో మానుకోట పట్టణంలో మార్మోగించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి ఘన నివాళులర్పించారు. సామాజిక ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీ లో ముఖ్య అతిథిగా హాజరైన కిసాన్ పరివార్ సీఈఓ డాక్టర్ వివేక్ మాట్లాడుతూ,వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పై అమిత్ షా అహంకారపూరితమైన మరియు తిరస్కార స్వరంతో, అమిత్ షా మాట్లాడడం తన అహంకారాన్ని రుజువు చేసిందన్నారు, భారతదేశ లౌకిక ప్రగతిశీల రాజ్యాంగ రూపశిల్పి పైన చూపిన అగౌరవాన్ని, అపహాస్యం చేయడానికి ప్రయత్నించారని విమర్శించారు.ఈ అవమానకరమైన వ్యాఖ్యలకు బాధ్యత వహిస్తూ హెూం మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని, క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ వ్యాఖ్యలు కేవలం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పైన చేసినవి మాత్రమే కాదని,సామాజిక న్యాయం కోసం పోరాటాన్ని కొనసాగిస్తున్న లక్షలాది మంది అణగారిన వ్యక్తులకు జరిగిన అవమానమన్నారు, తక్షణమే అతన్ని బర్తరఫ్చేయాలన్నారు. భారత రాజ్యాంగంపై బీజేపీ చేస్తున్న దాడికి వ్యతిరేకంగా భారత ప్రజల నుంచి పెరుగుతున్న ప్రతిఘటన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు చేశారన్నారు, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ హిందూత్వ శక్తులచే నిరంతరం దాడికి గురవుతున్న భారత రాజ్యాంగంలోపొందుపరచబడిన నిశ్చయాత్మక చర్యల నిబంధనల పరిరక్షణ కోసం పోరాడటానికి లక్షలాది మందిని ప్రేరేపించారని చెప్పారు.. భారత ప్రజలపై మనువాద భావజాలాన్ని రుద్దేందుకు ఈ శక్తులు విశ్రాంతంగాపనిచేస్తున్నాయనిచెప్పారు..దళిత,గిరిజన,ప్రజా సంఘాల,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నేతలు మహమ్మద్ ఫరీద్, సీనియర్ జర్నలిస్టు డివై గిరి,ఎల్ హెచ్ పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమా నాయక్, కిషన్ నాయక్,నీరుడు సమేల్, కన్నా,విద్యార్థి జన సమితి మనోజ్, లు మద్దతు పలికి మాట్లాడారు.అమిత్ షా బిజెపి పార్టీ వారి ఆలోచనలు కులతత్వంతో ఉన్నాయని, రాజ్యాంగం పట్ల నిజమైన గౌరవం లేదని ఇది మరోసారి రుజువయిందన్నారు.ఎన్నికల సమయంలోనే కాకుండా ఆర్ఎస్ఎస్/బిజెపి తరచుగా వ్యక్తం చేసే అసహనం, భారతదేశంలో సామాజిక న్యాయం , సమానత్వం కోసం డాక్టర్ అంబేద్కర్ పోరాడి నడిపిన ఉద్యమాలు ఆదర్శాల పట్ల వారి లోతైన ద్వేషాన్ని వెల్లడిస్తుందన్నారు.. మతోన్మాదుల నుండి దేశానికి ప్రమాదం పొంచి ఉందని అమిత్ షా విద్వేషాలకు కారకుడని విమర్శించారు. తక్షణమే అమిత్ షా ను బర్తరఫ్ చేయాలని చేసే వరకు ఉద్యమాలను కొనసాగిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కిసాన్ పరివార్ సభ్యులు విష్ణు నాయక్, గోర్ సేన బిచ్చు నాయక్,హరి నాయక్,ఎల్ హెచ్పిఎస్ జిల్లా నేతలు శ్రీను నాయక్, ఎల్ ఎస్ ఓ జిల్లా నాయకులు గుగులోతు వెంకటేష్ నాయక్,బానోతు జవహర్లాల్ నాయక్, కిసాన్ పరివార్ టీమ్ సభ్యులు ఎడలి వెంకన్న, గణేష్, వెంకటేశ్వర్లు, రామ్మూర్తి,రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బిట్స్ లో ఘనంగా జాతీయ గణితశాస్త్ర దినోత్సవ వేడుకలు



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) డిసెంబర్ 21: స్థానిక భూపాలపల్లి పట్టణంలోని బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ లో ముందస్తుగా జాతీయ గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. భారత గణిత శాస్త్రవేత్త అయిన శ్రీనివాస రామానుజన్ జయంతి ఎంర్వదినాన్ని పురస్కరించుకొని, పాఠశాలలో శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి స్థానిక ప్రిన్సిపాల్ రాజేష్ కుమార్ పూలమాలను వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులను ఉద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లడుతూ.. శ్రీనివాస రామానుజన్ జీవిత విశేషాలను, అతను సాధించిన విజయాలను గుర్తు చేసుకుంటూ, భారత ప్రభుత్వం ఆయన జన్మదినాన్ని జాతీయ గణిత శాస్త్ర దినోత్సవంగా జరుపుకోవడం చాలా అభినందనీయమని, గణితం అంటే విద్యార్థులకు ఉండాల్సింది భయము కాదు ఇష్టమని, అతి చిన్న వయసులోనే అనేక విజయాలు సాధించిన రామానుజన్ ని ప్రేరణగా తీసుకొని ముందుకు కొనసాగాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో గణిత శాస్త్ర ఉపాధ్యాయులు ఎండి. చాంద్ పాషా, ఎం. శ్రీకాంత్, కె.రాజకుమార్ మరియు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## గణితంలో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు..

### - తొర్రూర్ ప్రభుత్వ డిగ్రీ ప్రిన్సిపాల్ డాక్టర్ రాములు

తొర్రూర్ డిసెంబర్ 21 (నిజం చెప్పుతాం) మనిషి దైనందిన జీవితం గణితంతో ముడిపడి ఉందని, గణితంలో రానిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి రాములు తెలిపారు. డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం జాతీయ గణిత దినోత్సవ వేడుకలు నిర్వహించారు. గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు గణితం పై మక్కువ పెంచుకోవాలన్నారు. నిరంతరం సాధన చేస్తే గణితం సులభతరం అవుతుందన్నారు. లెక్కల్లో రాణిస్తే పోటీ పరీక్షలలో అత్యుత్తమ మార్కులు సాధించవచ్చు అన్నారు. గణితంలో నైపుణ్యం పెంపొందించుకుంటే ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయి అన్నారు. ఆ దిశగా విద్యార్థులు కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని ప్రిన్సిపల్ సూచించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు శాంతి కుమార్, వాళ్యనాయక్. అంజుమ్ ఆరా. రజిత, వెంకన్న, విజయ్, శారద,రాధికతో పాటు ఇతర అధ్యాపకులు, అధ్యాపకేతర ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా గణిత దినోత్సవం..







మహబూ బా బాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 21, (నిజం న్యూస్).మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని గిరిజన సంక్షేమ కార్యక్రమాల గురుకుల పాఠశాల, కళాశాలలో గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం ప్రిన్సిపాల్ గండి అశోక్ కుమార్ అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రీజనల్ కోఆర్డినేటర్ హరి సింగ్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ నారాయణ నాయక్ ముఖ్య అతిథులుగా హాజరై శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణిత పితామహుడు శ్రీనివాస రామానుజన్ ను ఆదర్శంగా తీసుకొని ప్రతి విద్యార్థి చదువులో ముందుండాలని అన్నారు. పేదరిక నిర్మూలన చదువుతోనే సాధ్యమని పేర్కొన్నారు ప్రతి విద్యార్థి తమ యొక్క మేధాస్సును ఉపయోగించి చదువులో అత్యుత్తమ ప్రతిభను కనపరచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు మురళీధర్,డాక్టర్ హాట్కర్ బాలాజీ నాయక్ ఒక్కడు మారినా చాలు ఫౌండేషన్ వ్యవస్థాపకులు వాంకుడోత్ గోపీనాథ్ నాయక్, గోపికృష్ణ, స్రవంతి, జయ, జోష్ణ డిప్యూటీ వార్డెన్ సునీత రాహుల్, బాలాజీతోపాటు.ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## గీతాంజలి హైస్కూల్లో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం





నర్సంపేట టౌన్ రిపోర్టర్ డిసెంబర్ 21(నిజం న్యూస్ ) నర్సంపేట పట్టణంలోని స్థానిక గీతాంజలి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో ప్రముఖ గణిత శాస్త్ర పితామహుడు శ్రీ శ్రీనివాస రామానుజన్ గారి పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరుపుకున్నారని పాఠశాల ప్రిన్సిపల్ శ్రీ గూడూరు ప్రవీణ్ కుమార్ గారు తెలిపారు.ఈ కార్యక్రమంలో పిల్లలు సుమారుగా 150 గణిత శాస్త్ర మోడల్స్ మ్యాథమెటిక్స్ ఎక్స్పో లో భాగంగా ప్రదర్శించారు. వివిధ రకాల గణితశాస్త్ర సూత్రాలు మరియు పరిశోధనలు తయారుచేసి అది ఉపయోగించే విధానంలను తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు శ్రీనివాస రామానుజన్ మ్యాథమెటిక్స్ టాలెంట్ టెస్టును, మ్యాథమెటిక్స్ మోడల్స్ ప్రదర్శనలను నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీ వేములపల్లి సుబ్బారావు గారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ పిల్లలందరికి రామానుజన్ గారు గణిత శాస్త్రానికి చేసిన సేవలను వివరించి, గణిత శాస్త్రం సులువుగా నేర్చుకోవచ్చునని అలాగే రామానుజం గారు అతి చిన్న వయసులో గొప్ప గణిత శాస్త్ర మేధావి అయిన విధానం గురించి పిల్లలకు వివరించడం జరిగింది. పిల్లలందరూ మరో రామానుజన్ లాగా తయారు కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీ వేములపల్లి సుబ్బారావు గారు, ప్రిన్సిపల్ శ్రీ గూడూరు ప్రవీణ్ కుమార్ గారు, ఇంచార్జ్ రాధా గణిత శాస్త్ర ఉపాధ్యాయులు పవన్, కృష్ణ ,బిక్షపతి, లతా, జ్యోతి, సమత, ఆరిఫా మరియు ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఏకశిలా ఏంజిల్స్ పాఠశాలలో ముందస్తు జాతీయ గణిత దినోత్సవం

**మహబూబాబాద్ బ్యూరో డిసెంబర్ 21 (నిజం న్యూస్) శ్రీనివాసరామానుజన్ జయంతిని పురస్కరించుకొని స్థానిక ఏకశిలా ఏంజిల్స్ పాఠశాలలో వేడుకలను ఘనంగా జరుపుకున్నారు . ముందుగా శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకల్లో భాగంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు . ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ గారు మాట్లాడుతూ ప్రసిద్ధ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ పుట్టినరోజు సందర్భంగా డిసెంబర్ 22న జాతీయ గణిత దినోత్సవంగా ప్రతి సంవత్సరం జరుపుకుంటారని తెలియజేశారు .అదేవిధంగా ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన గొప్ప గణితశాస్త్ర మేధావులలో ఒకరని ఆయన కనుగొన్న సూత్రాలు చాలా అపూర్వమైనవని సంఖ్యాశాస్త్రంలో ఎనలేని కృషి చేసి 20వ శతాబ్దంలో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన గొప్ప మేధావులలో ఒకరుగా నిలిచిన గణిత శాస్త్రవేత్త రామానుజన్ అని అన్నారు . ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులు వివిధ రకాల గణిత నమూనాలను ప్రదర్శించారు. విద్యార్థుల చేసిన సంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకర్షించాయి .ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కే .రమేష్ రెడ్డి గారు ఇన్చార్జిలు మయూరి , ఐస్లీన్ మరియు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు**



# సేవాలాల్ బంజారా సంఘం 10వ వార్షికోత్సవ మహాసభలు



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 21,( నిజ%శీ% న్యూస్)వ్యవస్థాపక అధ్యక్షులు మోతిలాల్ నాయక్ ,రాష్ట్ర అధ్యక్షులు: గాంధీ నాయక్ మాట్లాడుతూ ,రేపు జరగబోయే 10వ వార్షికోత్సవ సభను సేవాలాల్ బంజర సంఘం సైనికులు సైన్యాధిపతులు అనుబంధ సంఘాల ప్రతినిధులు సేవాలాల్ బంజారా సంఘం శ్రేయోభిలాషులు మేధావులు గిరిజన నాయకులు విద్యార్థులు విద్యావంతులు ఉద్యోగస్తులు భారీ సంఖ్యలో పాల్గొని పదో వార్షికోత్సవ సభను విజంతం చేయాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాను. మహిల అధ్యక్షురాలు: సక్రి బాయ్ . విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు: చందు నాయక్. గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు రామ్ లాల్ నాయక్. రాస్తా వర్కింగ్ ప్రెసిడెంట్ రాజేష్ నాయక్. మహిళ ఉపాధ్యక్షురాలు జుక్కి బాయ్ .శాంతి బాయ్ .ప్రధాన కార్యదర్శి సరిత బాయ్ .గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి దేవుల నాయక్. యూత్ లీడర్ రామ్ నాయక్. పీక నాయక్. రాము నాయక్. తదితరులు పాల్గొన్నారు.

# అంతా మాఇష్టం.. చెలరేగిపోతున్న ఇసుక మాఫియా..!

**- ఎమ్మెల్యే పేరును వాడుతున్న కొందరు లీడర్లు**
**- అధికార పార్టీ లీడర్ల అండతో రవాణా**
**- రాత్రి అయితే చాలు.. ట్రాక్టర్లు రయ్**
**- రాత్రి ఆకేరు వాగులో దందా దారులు**
**- అధికారుల అండదండతో విచ్చలవిడిగా ఇసుక తోకలు**

నర్సింహులపేట, డిసెంబర్ 21 నిజం చెబుతాంఇసుక స్మగ్లర్లు ఆకేరు వాగును చెరబడుతున్నారు. ఈ వాగులో ఇసుక తవ్వకాలకు ఎలాంటి అనుమతుల్లేనప్పటికి ఇష్టారాజ్యంగా తవ్వకాలు జరుపుతూ లూటీ చేస్తున్నారు. నర్సింహులపేట మండలంలోని జయపురం, కౌసల్యాదేవిపల్లి, రామన్నగూడెం, కొమ్మలవంచ, బొజ్జన్నపేట గ్రామాల్లో అనధికార ఇసుక ర్యాంపులు కొనసాగుతున్నాయి. ఈ గ్రామాలకు ఆనుకుని ఉన్న ఆకేరు వాగు నుంచి నిత్యం పదుల సంఖ్యలో ట్రాక్టర్లతో వేలాది ట్రిప్పుల ఇసుకను తరలిస్తున్నారు. జయపురం, కౌసల్యాదేవిపల్లి, రామన్నగూడెం, కొమ్మలవంచ, బొజ్జన్నపేట గ్రామాల్లో నుంచి ఇసుక అక్రమ రవాణా రేయిభవళ్లు సాగుతోంది. అక్రమంగా ఇసుక ర్యాంప్ ఏర్పాటు చేసి త్రవ్వకాల నిర్వహిస్తున్నారు. అయినప్పటికీ అధికారులు అంటి ముట్టనట్టుగా వ్యవహరిస్తున్నారని విమర్శలు వెతుకుతున్నాయి. జయపురం, కౌసల్యదేవిపల్లి గ్రామాలలో డంప్ చేస్తుండటం



గమనార్హం. ఇప్పటికే గ్రామంలోని 40నుంచి 50 ప్రాంతాల్లో భారీ డంపులు చేయడం విశేషం. ఇది బహిరంగ రహస్యమే అయినా పోలీస్, రెవెన్యూ, మైనింగ్, పంచాయతీ అధికారులకు మాత్రం కనీసం కానరాకపోవడం కాసింత ఆశ్చర్యకరంగానే ఉంది.

## అధికారులకు మాముళ్ల వర్షం..!

రాజకీయ నాయకులకు కాసుల వర్షం కురిపించే వ్యాపారం ఏదైనా ఉందా అంటే అదే ఇసుక దందానే. అందుకే అధికారంలోకి వస్తే చాలు నాయకులంతా ఇసుకను దోచుకుంటూ ఉంటారు. లేదా ఇసుక మాఫియాకు సహకరిస్తూ చేతికి మట్టి అంటకుండా మేనేజ్ చేస్తుంటారు. ఇసుక దందాను అడ్డుకోవాల్సిన అధికారులు చర్యలు తీసుకోకుండా ఉండేందుకు, తనిఖీలు చేపట్టకుండా ఉండేందుకు ట్రాక్టర్ యజమానుల నుంచి నగదు నజరానలు అందుతున్నట్లు సమాచారం. రాజకీయ ఒత్తిళ్లంటూ చర్యలకు దూరంగా ఉంటూ ఉన్నతాధికారులను సైతం మస్కా కొట్టిస్తున్నట్లుగా సమాచారం.అదే సమయంలో ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతున్న వారు డోర్నకల్ ఎమ్మెల్యే డా. రామచంద్ర నాయక్ పేర్లు చెబుతూ దందా సాగిస్తున్నట్లుగా తెలుస్తోంది. రెవెన్యూ, పోలీస్, పంచాయతీ, మైనింగ్ అధికారులకు భారీ మొత్తంలోనే మాముళ్లు అందుతున్నట్లుగా ఆరోపణలున్నాయి. అలాగే ఓ రెవెన్యూ అధికారి తన కింది స్థాయి సిబ్బందితో ఎప్పటికప్పుడు ఇసుక రవాణా గురించి ఆరా తీస్తూ వసూళ్లకు తెగబడుతూ చర్యలకు దూరంగా ఉంటున్నట్లు సమాచారం. వివిధ శాఖల అధికారుల వైఖరి దాదాపుగా ఇదేవిధంగా ఉందని ఆయా గ్రామస్థుల నుంచి విశ్వసనీయంగా తెలిసింది. దీంతో చర్యలు తీసుకోవాల్సిన ఉన్నతాధికారులు సైతం ఇసుక అక్రమ రవాణాపై దృష్టి సారించకపోవడంపై విమర్శలు వినిపిస్తున్నాయి. మైనింగ్ అధికారులు ఐదు గ్రామాల పరిధిలోని ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహిస్తే కోట్ల విలువ చేసే ఇసుక డంపులు బయట పడుతాయని, ప్రభుత్వానికి ఆదాయంగా మారడమే కాకుండా అక్రమాలకు కళ్లెం వేసినట్లవుతుందని హితవు పలుకుతున్నారు. తదితర గ్రామాల నుండి ఇసుక అక్రమ రవాణా రోజు రోజుకు అధికమవుతుందని మండల ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ప్రకృతి సంపదను కొల్లగొట్టకుండా చూడాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ఆన్లైన్ పార్ట్ టైం జాబ్ పేరుతో... మోసగాళ్ల చేతిలో చిక్కుకున్న గృహిణి

(నిజం చెపుతాం).రామగుండం డిసెంబర్ 21.మంచిర్యాల జిల్లాకు చెందిన,ఒక గృహిణి ఆన్లైన్ పార్ట్ టైం జాబ్ పేరుతో సైబర్ మోసగాళ్ళ చేతిలో చిక్కుకొని 31,60,900 లక్షల రూపాయలు మోసపోయనని తేది: 21-10-2024 రోజున, రామగుండం పోలీస్ కమీషనరేట్ గోదావరిఖనిలోని,సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ కి వచ్చి పిర్యాదు చేయగా..వెంటనే,డిజి,షికా గోయల్ మేడం ఆదేశాల మేరకు, రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్,ఐజీ ఆదేశాల మేరకు సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ డి.ఎస్.పి యం.వెంకటరమణ మరియు ఇన్స్పెక్టర్ జె. కృష్ణమూర్తి,కేసు నమోదు చేసి సిబ్బంది కుమార్,శ్రీనివాస్ తో కలిసి పరిశోధన ప్రారంబించి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిందితుడుని సోహెల్ రెస్టారెంట్ మాలక్ పేట్ హైదరాబాద్ నందు మహమ్మద్ అవాద్, సన్నాఫ్.హనీఫ్ అలీ, వయస్సు: 21 సంవత్సరాలు, కులం: ముస్లిం, వృత్తి: ఏసీ టెక్నీషియన్ మరియు జొమాటో డెలివరీ బాయ్ ఆర్/ఓ.హౌస్ నెంబర్. 17-5-76 డబీర్పూరా, మతాకి ఖిడికి కాలనీ (రైన్ బజార్ పిఎస్), ఎం ఎం టి ప్లే గ్రౌండ్ దగ్గర, చార్మినార్, హైదరాబాద్ జిల్లా తెలంగాణా రాష్ట్రం ను పట్టుకొని విచారించగా మహమ్మద్ అవాద్ తన పేరు మీద 3 అకౌంట్లను ఓపెన్ చేసి ఇలియాస్ అనే వ్యక్తి కి ఇవ్వగా అట్టి అకౌంట్ లోకి సైబర్ నేరగాళ్ళు మోసం చేసి, మహమ్మద్ అవాద్ అకౌంట్ లోకి వేసి,ఒక లక్షకి 300 రూ.ల చొప్పున కమీషన్ ఇస్తారు అని చెప్పగా సులభంగా,ఉచితంగా డబ్బులు వస్తున్నాయి అని, అకౌంట్స్ ఓపెన్ చేసి సైబర్ నేరస్తులకి ఇవ్వడం జరిగింది అని తెలిపాడు. మంచిర్యాల కి చెందిన బాధితురాలు పిర్యాదు లో ఇచ్చిన సమాచారం ఆధారంగా..డబ్బులు పంపిన అకౌంట్ ఆధారంగా నిందితుడిని పట్టుకొని అరెస్ట్ చేసి జ్యుడిషియల్ రిమాండ్ కు పంపించడం జరిగిందని సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ డి.ఎస్.పి యం.వెంకటరమణ,ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ...అత్యాశ కు పోయి సులభంగా డబ్బులు వస్తున్నాయి అని ఆశ పడి ప్రజలు ఎవరు కూడా తమ పేరు మీద ఉన్న బ్యాంక్ అకౌంట్ తీసి వివరాలు గాని,సిమ్ కార్డ్స్ గాని, ఇవ్వకూడదని సైబర్ మోసాలకు పాల్పడే వారి చేతులో మోసపోయి ఇబ్బంది లకు గురవకుండా జాగ్రత్తగా ఉండాలి.ల్ అని సూచించారు. యం.వెంకటరమణ.డిఎస్పి,ఎస్.హెచ్.ఓ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ రామగుండం.

# మానవ సేవే మాధవ సేవ....

**- ఆదివాసీలకు వికాస తరంగిణి వితరణ..**

చర్ల డిసెంబర్ 21 (నిజం న్యూస్) ఆపదలో ఉన్న పేదవారికి ఆపన హస్తం అందించడం మానవ ధర్మమని మానవసేవే మాధవ సేవగా భావించి వికాస తరంగిణి సేవా మార్గంలో ముందుకు సాగుతుందని కొత్తగూడెం వికాస తరంగిణి అధ్యక్షురాలు రమాదేవి పేర్కొన్నారు కొత్తగూడెం వికాస తరంగిణి చర్ల వికాస తరంగి సంయుక్త ఆధ్వర్యంలో మనలోని అత్యంత మారుమూల బక్క చింతలపాడు గ్రామంలో ఆదివాసీలకు దాదాపు 80 వేల రూపాయల విలువైన రగ్గులు దుస్తులు చీరలను పంపిణీ చేశారు గ్రామంలో శనివారం చర్ల మండల వికాస తరంగిణి అధ్యక్షులు గుంజి పురుషోత్తం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కొత్తగూడెం వికాస తరంగిణి శాఖ వితరణగా నిలిచింది. గ్రామంలో శనివారం వికాస తరంగిణి చర్ల మండల అధ్యక్షుడు గుంజి పురుషోత్తం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో దాదాపు రూ.80,000 విలువైన చీరలు, దుస్తులు, రగ్గులను ఆదివాసీలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొత్తగూడెం వికాస తరంగిణి అధ్యక్షురాలు రమాదేవి మాట్లా డారు వికాస తరంగిణి ఎన్నో గ్రామాలలో అనేక సేవా కార్యక్రమాలను చేపట్టిన వివరించారు జీవితంలో సేవ చేయడం మహాభాగ్యం అన్నారు జీవితం కరిగే ముంచని దానిని నలుగురికి పంచడం ద్వారానే ఆ జీవితానికి సార్ధకత చేబోతుందన్నారు రానున్న రోజుల్లో జిల్లాలో మారుమూల ప్రాంతాల పేద ప్రజలకు మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని వివరించారు ఈ సందర్భంగా వికాస తరంగణి సభ్యులు మాట్లాడారు ఇంత మారుమూల ప్రాంతంలోని ఆదివాసీలకు సేవలందించడం ఎంతో సంతృప్తిని ఇస్తుందని పేర్కొన్నా దాతలు తాటిపల్లి శంకర్ బాబు, బోగా శ్రీనివాస్, అన్నవరపు విద్యాసాగర్,



కుదుమూరి శ్రీనివాస్,లగడపాటి రమేష్ లు అందించిన వీటిని ఆదివాసీలకు పంపిణీ చేశారు. వికాస్ తరంగిణి బాధ్యులు శ్యామ్, శంకర్, మనికరావు అశోక్, మల్లికార్జున్, వి వి రమణ తదితరులు పాల్గొన్నారు..

# గిరిజన సంక్షేమ సిఆర్టి ల సమస్యలు పరిష్కరించాలి- టిపిటిఎఫ్

భద్రాచలం డిసెంబర్ 21 (నిజం చెబుతాం న్యూస్ )ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:గిరిజనసంక్షేమవిద్యాసంస్థలలోపనిచేస్తున్న కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్ల (సిఆర్టి) సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి బుటారి రాజు ఉపాధ్యాయ దర్శిని సంపాదక వర్గ సభ్యులు మునిగడప రామాచారి లు ప్రభుత్వాన్ని కోరారు. ఐటీడీఏ కార్యాలయం ముందు తమ దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోరుతూ సిఆర్టి లు చేస్తున్న ధర్నాకు మద్దతు తెలిపి వారిని ఉద్దేశించి బుటారి రాజు మునిగడప రామాచారి లు మాట్లాడుతూ.అధికారంలోకి వచ్చి ఒక సంవత్సరం గడిచినప్పటికీ నూతన ప్రభుత్వం గత ప్రభుత్వం మాదిరిగానే కాంట్రాక్టు ఉద్యోగులను పట్టించుకోకపోవడం బాధాకరమని, గత ప్రభుత్వ విధానాలను ప్రస్తుత పాలకులు కూడా కొనసాగిస్తున్నారని, గిరిజన సంక్షేమ సిఆర్టి లకు రెండు సంవత్సరములు గడిచిన పిఆర్సి బకాయిలు చెల్లించకపోవడం, సుమారు గత ఏడు నెలల నుండి నెలవారి జీతములు విడుదల చేయకపోవడం విచారకరమని, అతి తక్కువ నామమాత్రపు వేతనంతో పని చేస్తున్న వీరికి నెలనెలా జీతం చెల్లించకపోవడం ప్రభుత్వ సాచివేత ధోరణికి నిదర్శనమని అన్నారు. సరిపడా విద్యాసంస్థలు పనిభారం ఉన్నప్పటికీ వీరి సర్వీసును రెగ్యులరైజ్ చేయకపోవడం, సమస్యలు పరిష్కరించకపోవడం, వారు పనిచేస్తున్న పోస్టు యొక్క కనీసవేతనమునుచెల్లించకపోవడం రెగ్యులర్ ఉపాధ్యాయులతో సమానంగా పనిచేస్తున్నప్పటికీ వీరికి అన్ని రకాల ఆర్థిక లాభాలు సౌలభ్యాలు కల్పించకపోవడం ప్రభుత్వ శ్రమదోపిడికి నిదర్శనమని, రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు ఉధృతరూపం దాల్చడానికి ముందే ప్రజా ప్రభుత్వం అని తమకు తామే అభివర్ణించుకుంటున్న పాలకులు సిఆర్టి లతో చర్చలు చేసి వారి



సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

# బయ్యారం మండలానికి చెందిన కల్పనాదేవికి డాక్టరేట్



బయ్యారం:డిసెంబర్. 21.(నిజం చెపుతాం)కాకతీయ విశ్వవిద్యాలయ ఫార్మసీ విభాగ పరిశోధక విద్యార్థిని గంగావత్.కల్పనా దేవి కి విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ కట్ల రాజేందర్ డాక్టరేట్ ప్రకటించినట్లు శనివారం తెలిపారు.డాక్టర్ జి.కల్పనా దేవి "డెవలప్ మెంట్ ఆఫ్ న్యూ ఆక్సిజన్ అండ్ నైట్రోజన్ కంటయినింగ్ హెటిరోసైక్లిక్ కాంపౌండ్స్ ఫర్ యాంటి ఇనమేటరీ యాక్టివిటి" అనే అంశంపై విశ్రాంత ఆచార్యులు ఎ.సారంగపాణి పర్యవేక్షణలో పిఎచ్ డి పూర్తీ చేశారు. మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం గంధంపల్లికి చెందిన డాక్టర్ జి. కల్పనా దేవి ని తల్లిదండ్రులు గంగావత్ కాంతి ,నాగ్యానాయక్ కష్టపడి స్కూల్ స్థాయి నుంచి యూనివర్సిటీ స్థాయి వరకు ప్రభుత్వ స్కూల్స్,కాలేజిల్లో చదివించినట్లు తెలిపారు. డాక్టరేట్ సాధించిన కల్పనా దేవి ని పలువురు బోధనా,బోధనే తర సిబ్బంది, పరిశోధకులు,విద్యార్థులు,గ్రామస్థులు,కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి భూక్యా ప్రవీణ్ నాయక్, తదితరులు అభినందించారు.

# పార్లమెంటులో కేంద్ర హెూమ్ మంత్రి అమిషా హెూమ్ మినిస్టర్ పదవికి రాజీనామా చేయాలి

**- అమిత్ షా అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు పై అఖిలపక్ష నాయకులు డిమాండ్**
**- సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొమ్ము శ్రీను,**
**- సిపిఐ ఎంఎల్ ప్రజా పొంద మాస్ లైన్ జిల్లా నాయకులు తిమ్మిడి హనుమంతరావు,**
**- డీఎస్పీ జిల్లా నాయకులు ఎన్న బోయిన రమేష్**
**- బి ఆర్ ఎస్ మండల నాయకులు గంట కృష్ణ**

తిరుమలాయపాలెం డిసెంబర్ 21 నిజం చెప్పుతాం న్యూస్,,తిరుమలాయపాలెం మండల కేంద్రంలో అమిత్ షా దిష్టిబొమ్మను దగ్ధం జరిగింది ఈ యొక్క కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొమ్ము శ్రీను సిపిఐ ఎంఎల్ ప్రజా పొంద మాస్ లైన్ జిల్లా నాయకులు తిమ్మిడి హనుమంతరావు బీఎస్పీ జిల్లా నాయకులు ఎన్నబోయిన రమేష్ బి ఆర్ ఎస్ మండల నాయకులు గంట కృష్ణ పాల్గొని ప్రసంగించారు వారు మాట్లాడుతూ పార్లమెంటులో అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన హెూమ్



మినిస్టర్ అమీషా వెంటనే పదవికి రాజీనామా చేయాలని దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు అమిత్ షా తన మనువాద సిద్ధాంతాన్ని బయట పెట్టాడని రాజ్యాంగాన్ని మార్చాలని చేసే కుట్రలో భాగంగా తన ఆలోచనను బయటపెట్టాడని ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే భవిష్యత్తులో దేశ ప్రజలు తిరగబడవలసి వస్తుందని వారు హెచ్చరించారు అనంతరం ఆయన దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది యొక్క కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు అంగిరేకుల నరసయ్య బింగి రమేష్ తుళ్లూరు నాగేశ్వరరావు వర్షపొంగు వీరన్న తంగెళ్ల రమేష్ నెరుసుల వెంకటేష్ పప్పుల ప్రసాద్, దాసరి మహేందర్ దొడ్డ లింగస్వామి సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు గొర్రెపాటి వీరస్వామి దుర్గా రాములు అల్లి యశోద నందిపాటి రామకృష్ణ పూలపొంగు ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు

# ఉపాధ్యాయ విద్యార్థుల తల్లి తండ్రుల సమావేశం ప్రతి మూడో శనివారం



చెన్నారావు పేట్ రిపోర్టర్ డిసెంబర్ 21(నిజం చెపుతాము ) ప్రాథమిక పాఠశాల ఉప్పరపల్లి ప్రధానోపాధ్యాయులు శ్రీ పరుపాటి సుధాకర్ రెడ్డి అధ్యక్షతన ప్రతినెల మూడవ శనివారం జరిగే ఉపాధ్యాయ తల్లిదండ్రుల సమావేశము జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కమ్యూనిటీ మొబిలైజేషన్ ఆఫీసర్ కె సుభాష్ మరియు చెన్నారావుపేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి పాపమ్మ హాజరై, తల్లిదండ్రులకు పౌష్టికాహార దినోత్సవం యొక్క ప్రాధాన్యత మరియు విద్యార్థులకు పోషక ఆహార పదార్థాలు అందించినట్లయితే విద్యార్థులు మానసికంగా మరియు శారీరకంగా దృఢంగా ఉంటారు అని తెలియజేశారు. పాఠశాలలో విద్యార్థుల యొక్క ప్రతిభను గుర్తించి అభినందించారు. ఈ సమావేశంలో తల్లిదండ్రులు మాట్లాడుతూ పాఠశాలలో అసంపూర్తిగా నిలిచిపోయిన నాలుగు రూముల భవనం పూర్తి చేయాలని అధికారులను కోరడం జరిగింది. అలాగైతే విద్యార్థుల సంఖ్య కూడా పెరుగుతుంది అని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, కలం ఫౌండేషన్ సభ్యులు మరియు మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు..

**- ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి.**

భద్రాచలం డిసెంబర్ 21 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలంపురుషోత్తపట్నం గ్రామంలోమాజీముఖ్యమంత్రి.,వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వైయస్ జగన్మోహన్ రెడ్డి, బర్త్ డే సందర్భంగా,ఎటపాకమండలంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వారు, అన్ని పంచాయతీల నుంచి, పురుషోత్తపట్నం లో వైఎస్ఆర్, విగ్రహం వద్ద, ముందుగా వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి, అనంతరంభారీగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభిమానుల మధ్య, కేరింతలతో ఎంతో ఉత్సాహంగా, భారీ కేకును కట్ చేయడం జరిగింది. అనంతరం అందరూ కలిసి భద్రాచలం నందు గల నన్నపనేని మోహన్ జడ్పీ హైస్కూల్లో పేద పిల్లలకి నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిల్లు, జామెంట్రీ బాక్సులు, పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎటపాక ఎంపీపీ కాకా కామేశ్వరి, స్థానిక సర్పంచ్ బుద్ధ ఆదినారాయణ, స్థానిక ఎంపీటీసీ, గొంగడి వెంకటరామిరెడ్డి, రాయనపేట ఎంపీటీసీ, సోయం వెంకటరమణ, నెల్లిపాక ఎంపీటీసీ, బూరం అంజలి,



పార్టీ జిల్లా కార్యదర్శి, దామెర్ల రేవతి, ఉప సర్పంచ్, తోట శశి కుమార్, మాజీ సొసైటీ చైర్మన్, ఆకుల వెంకటరమణ,మర్మం శంకర్, అన్నెం జయచంద్రారెడ్డి, భోగాల వీరారెడ్డి, కుందూరు రామిరెడ్డి, సా రెడ్డి పెద్ద శ్రీనివాస్ రెడ్డి, బా రెడ్డి లక్ష్మారెడ్డి, ప్రగల్ల రమేష్, కమ్మీల రామ్మోహన్రావు, మద్దెల రాముడు, నూతలపాటి బాలస్వామి, ఆకుల కామేష్, దామెర్ల దుర్గయ్య, రాజారావు, ముత్తి బోయిన రాము, కాకాని సురేష్, ముక్కా శీను, యేసుపాక వెంకటేశ్వర్లు, రమణారెడ్డి,కోడూరి నవీన్ కుమార్ కొప్పుల వెంకటేశ్వరరావు కన్నాయిగూడెం మణి, దుద్దుకూరు వెంకటేశ్వరరావు, నూతనపాటి రామారావు, వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, వేమిరెడ్డి పండు, బాసిరెడ్డి సుబ్బమ్మ, అన్నెం నాగమణి, అన్నెం మంగమ్మ, అన్నెం లక్ష్మి, కర్ణ లక్ష్మి, సోము సీతమ్మ, గొంగడి సీతమ్మ. ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# ముమ్మరంగా దాన్యం.. కొనుగోళ్లు..



చర్ల డిసెంబర్ 21 (నిజం న్యూస్ ) సత్యనారాయణపురం సొసైటీ పరిధిలోని తేగడ. చిన్న మెడిసి లేరు. సత్యనారాయణపురం.. ఆర్ కొత్తగూడెం. కుదునూరు. మామిడిగూడెం. కుర్నాపల్లి. పులి గుండాల కొనుగోలు సెంటర్లలో 274 మంది రైతుల వద్ద నుండి 72 లారీలు 49.910 బ్యాగులు .19.970 క్వింటాల ధాన్యం రైతుల వద్ద నుండి ఇప్పటివరకు కొనుగోలు చేయగా 4.63.16.000 విలువగల ధాన్యం కొనుగోలు చేసినట్లు సి. ఈ. ఓ. దొడ్డి రామచంద్ర ప్రభు తెలిపారు. చర్ల సొసైటీ పరిధిలోని చర్ల. కొయ్యూరు. ఉప్పరిగూడెం. దోసెల్లపల్లి సెంటర్ల నుండి 109 మంది రైతుల వద్ద నుండి 15.404 బ్యాగులు. 6. 1 60.60 రైతుల వద్ద నుండి కొనుగోలు చేయగా 1.42.63.360 కోట్ల రూపాయల విలువ గల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు సీఈవో ఎస్ డి జిలాని తెలిపారు.

# న్యాయ అవగాహన సదస్సు...

**- భద్రాచలం జడ్జి శివ నాయక్**



చర్ల డిసెంబర్ 21 (నిజం న్యూస్) మండలంలోని అటవీ ప్రాంత గిరిజన గ్రామం చింత గుప్పలో శనివారం న్యాయ అవగాహన సదస్సు జరిగింది ఈ సదస్సుకు భద్రాచలం జ్యూడిషనల్ ఫస్ట్ మెజిస్ట్రేట్ శివ నాయక్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని. పలు సూచనలు సలహాలు చేశారు అనంతరం వైద్య శిబిరం నిర్వహించి రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమం డి ఎం అండ్ హెచ్ ఓ. భాస్కర్ నాయక. న్యాయవాదులు. సీఐ రాజు వర్మ ఎస్సై నర్సిరెడ్డి. డాక్టర్ దివ్య నయన.నగేష్. వైద్య అధికారులు. సిబ్బంది. గ్రామస్తులు పాల్గొన్నారు

# సింగరేణి బొగ్గు రవాణాకు పూర్తి సహకారం



**- డిమాండ్ మేరకు రేకులను అందుబాటులో ఉంచేలా చర్యలు**

**- సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ కు దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ హామీ**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: డిసెంబర్ 21 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లారానున్న రోజుల్లో థర్మల్ కేంద్రాల్లో బొగ్గు డిమాండ్ పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో బొగ్గు రవాణా సాఫీగా సాగేందుకు ఇకపై రోజుకు కనీసం 40 రేకులను అందుబాటులో ఉంచాలని సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ ను కోరారు. దీనిపై దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ సానుకూలంగా స్పందించారు. రైల్ నిలయంలో ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ.. సింగరేణితో ఇంధన సరఫరా ఒప్పందం ఉన్న థర్మల్ కేంద్రాలకు తగినంత బొగ్గును సరఫరా చేయడం కోసం రోజుకు 40 రేకుల అవసరం ఉందన్నారు. దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ స్పందిస్తూ దేశ ఇంధన అవసరాలను తీర్చడంలో సింగరేణి, దక్షిణ మధ్య రైల్వే ఎన్నో ఏళ్లుగా సమన్వయంతో సేవలు అందిస్తున్నాయని, ఇకపైనా డిమాండ్ మేరకు రేకులను పెంచడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో సింగరేణి జీఎం(మార్కెటింగ్) రవి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కాకతీయ హై స్కూల్ అన్వల్ డే ప్రోగ్రాంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి





షాద్ నగర్ నిజం చెపుతాం డిసెంబర్ 21 షాద్ నగర్ టౌన్ గ్రీన్ పార్క్ గార్డెన్ లో కాకతీయ హై స్కూల్ అన్వల్ డే సెలబ్రేషన్ ప్రోగ్రాంలో పాల్గొన్న షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి గ.. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ కాకతీయ హై స్కూల్ యాజమాన్యానికి శు భాకాంక్షలు తెలుపుతు ప్రతి విద్యార్థులకు మంచి విద్యను అందించి ఉన్నతస్థాయికి తీసుకురావాలని కోరారు, అలాగే విద్యార్థుల తల్లిదండ్రులు కూడా తమ పిల్లలపై దృష్టి ఉంచాలని కోరారు, అలాగే విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరాలంటే ఉపాధ్యాయులది ఎంత ప్రోత్సాహం వుంటదో తల్లిదండ్రులకు కూడా అంతే బాధ్యత ఉంటుంది అని తెలిపారు.. కాకతీయ స్కూల్ విద్యార్థులకు మంచి చదువు చదువుకుని స్కూల్ తో పాటు తమ తల్లితండ్రులకు మంచి పేరు తేవాలని కోరారు.. మాజీ ఎమ్మెల్యే గారిని బొకేతో సన్మానించిన స్కూల్ యాజమాన్యం.. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు..

# శాంతియుత సహజీవనమే క్రిస్మస్ సందేశం..

**- మాదిగ జేఏసీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి సిద్దెల తిరుమలరావు**

**- బాపూజీ నగర్ లో ఘనంగా సెమీ క్రిస్టమస్ వేడుకలు**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: డిసెంబర్ 21 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం శాంతియుత సహజీవనమే క్రిస్మస్ సందేశంమని,మాదిగ జేఏసీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి సిద్దెల తిరుమలరావు అన్నారు. శనివారం బాపూజీ నగర్ లోని ఆయన స్వగృహంలో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. క్రీస్తు జనన సన్నిదేశాన్ని చాటే, పశువుల పాక ఆయన జన్మించినట్లు చాటిన నక్షత్రం తో పాటు రంగురంగుల విద్యుద్దీపాలను ఏర్పాటు చేశారు.ముందుగా క్రిస్మస్ పర్వదినం సందర్భంగా క్రైస్తవులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ వేడుకలను పురస్కరించు కొని దేవుని కుమారునిజన్మదినం లోక రక్షకునికి ఆత్మీయ స్వాగతం పలికారు. పశువుల పాకలో బాల ఏసు కీర్తనలు నిర్వహించారు. పరిశుద్ధ గ్రంథము బైబిల్ వాక్యాల గ్రంథ పఠనం చేసారు . ఏసు ప్రభువును కొలుస్తూ భక్తులు ఆలాపించిన దైవభక్తి గీతాలు, కీర్తనలు అలరించాయి. ఈ సందర్భంగా పాస్టర్లు డేవిడ్ , ఇసాక్, పరంజ్యోతి, గ్రేస్ మిషన్ స్కూల్ ఇన్చార్జి పుల్లారావు, శిరీష, సామెల్ ఏసుక్రీస్తు జన్మదిన విశిష్టతను వివరించారు. అనంతరం తిరుమలరావు మాట్లాడుతూ..ఏసుక్రీస్తు విశ్వ మానవాళికి జ్ఞానము, సూక్తులతో మంచి మార్గాన్ని ప్రబోధించాడని, ప్రపంచానికి శాంతి, ప్రేమ పూర్వక జీవన మార్గాన్ని ఉపదేశించాడన్నారు. మనుషుల్లో దేవుడిగా జన్మించి మానవత్వపు పరిణామాలను విశ్వవ్యాప్తం చేశాడన్నారు.నిన్ను వలె నీ పొరుగువారిని,ప్రేమించాలంటూ ప్రేమ తత్వాన్ని లోకానికి పరిచయం చేసి సర్వమానవాళినీ పాపం నుంచి విముక్తి కల్పించడానికి శిలువపై తననుతానుఆర్పించుకున్న దైవ కుమారుడు ఏసుక్రీస్తు అని తెలిపారు. లోకరక్షకునిగా అందరికీ సత్య మార్గాన్ని ప్రబోధించిన ఆయన జన్మదినంగా ఆచరించే క్రిస్మస్ వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఏ మతం అయినా విశ్వ శాంతినే కోరుతుందన్నారు. శాంతియుత సహజీవనమే క్రిస్మస్ సందేశం కాగా, సకల జనులూ సంయమనంతో కలిసిమెలిసి ఉండాలన్న క్రీస్తు బోధనలు మానవాళికి ఆచరణీయమన్నారు. ఈ సందేశ కర్య క్రమంలో దైవ సెవకులు నేహాన్య, ఆనంద్, బోయిల్ల రమణయ్య, చేపల మడుగు అంజయ్య, గం గాధర్ మహారాజు, పి. రాజు, కే. వేణు తో పాటు అనేక మంది క్రీస్తు ప్రభోదకులు పాల్గొన్నారు.

# ఆశ్రమ పాఠశాల ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్

**- తరగతి గదులను,హాస్టల్ గదులను వంటశాలను తనిఖీ**

**- విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్**





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: డిసెంబర్ 21 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ అన్నపురెడ్డిపల్లిలోని సాంఘిక,సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలను మరియు కళాశాలను ఆకస్మిక తనిఖీలు చేయడం జరిగింది.ముందుగా తరగతి గదులకు వెళ్లి అక్కడ ఉపాధ్యాయుల బోధనా విధానాన్ని పరిశీలించి,విద్యార్థులను వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు.అనంతరం విద్యార్థుల అందరితో సమావేశమయ్యారు.హాస్టల్లో ఉంటూ చదువుకునే విద్యార్థులు కష్టపడి చదువుకొని తమ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రమశిక్షణతో మెలుగుతూ ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా విని ప్రతి ఒక్కరూ ఉన్నత స్థాయికి చేరేలా మెలగాలని తెలియజేశారు.మన తల్లిదండ్రులను చదువు చెప్పే గురువులను జీవితంలో ఏ స్థాయికి చేరినా మరువకూడదని తెలిపారు.చదువుతోపాటు క్రీడలలో కూడా రాణించాలని సూచించారు.సినిమాలలో చూపించే మంచిని మాత్రమే తీసుకొని ఆ మార్గంగా స్ఫూర్తిని పొందాలని,హీరో లాగా నిజజీవితంలో ఫీలయ్యి చెడు మార్గంలో నడిస్తే చివరికి జీరో అవుతారని అన్నారు.అనంతరం వంటశాలను స్టోర్ రూమ్ మరియు డైనింగ్ హాలును పరిశీలించి అక్కడి అధికారులకు పలు సూచనలు చేశారు.తెలంగాణ ప్రభుత్వం నూతనంగా అమలు చేస్తున్న కొత్త మెనూ అమలు గురించి అడిగి తెలుసుకున్నారు.అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజన కార్యక్రమంలో పాల్గొని వారితో కలిసి విందులో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్పై న్సెక్టర్నాగరాజు,జూలూరుపాడుసిఐఇంద్రసేనారెడ్డి,అన్నపురెడ్డిపల్లి ఎస్సై చంద్రశేఖర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు లక్ష్యం దిశగా దూసుకుపోవాలి

**- పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు**

**- బోనకల్ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు శిక్షణ**





బోనకల్ , డిసెంబర్ 21 : నిజం చెపుతాం: విద్యార్థులు లక్ష్యం దిశగా దూసుకుపోవాలని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు, పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు తెలిపారు. శనివారం బోనకల్ జూనియర్ కళాశాలలో ఎఫర్ట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించడంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపల్ లింగమనేని నళినిశ్రీ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పల్లా కొండలరావు మాట్లాడుతూ విద్యార్థులు రోజుకు 24 గంటలు పని చేయాలన్నారు. నిద్ర కూడా పనేనన్నారు. ఎపుడు, ఎక్కడ, ఎలా, ఏం చేయాలో తెలుసుకుని ప్రవర్తించాలన్నారు. ఆర్థిక కుబేరుడు అంబానీకైనా అప్పుల అప్పారావుకైనా రోజుకు 24 గంటలే ఉంటాయన్నారు. ఎంత డబ్బు వెచ్చించినా ఒక్క క్షణాన్ని కూడా ఎవరూ కొనలేరన్నారు. రోజులో లక్ష్యాన్ని ఆటంకపరచే చెత్త పనులు మానేయడం, మంచి పనులలో నైపుణ్యం పెంచుకోవడం ద్వారా మిగిలే సమయాన్ని సద్వినియోగం చెసుకోవడం ద్వారా కొత్త మంచి పనులు చేపట్టవచ్చుని సూచించారు. ప్రతి రాయిలో ఓ శిల్పం ఉన్నట్లే ప్రతి మనిషిలో ఓ జీనియస్ దాగి ఉంటాడన్నారు. తనలోని జీనియస్ ను వెలికి తీయడం ద్వారా ప్రతి వ్యక్తి తనకు తాను మేలు చేసుకోవడంతో పాటు కుటుంబానికి, సమాజానికి, ప్రకృతికి మేలు చేసేలా నాయకత్వ లక్షణాలు మెరుగుపరచుకోవాలని కోరారు. మాదక ద్రవ్యాల వాడకంను అరికట్టడంపై విద్యార్థులు ధైర్యంగా వ్యవహరించాలని బోనకల్ ఎస్.ఐ మధుబాబు కోరారు. డ్రగ్స్ నియంత్రణ కోసం ప్రభుత్వం, పోలీసులు చేస్తున్న కృషిని వివరించారు. కళాశాల విద్యార్థులు పావని తదితరులతో మాట్లాడించి డ్రగ్స్ నియంత్రణపై వారేం చేయాలో నేర్పించారు. విద్యార్థులు తమ కెరీర్ పై దృష్టి సారించాలని, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఆడపిల్లలు ప్రేమ పేరుతో వంచనకు గురవుతున్న సంఘటనలను వివరించారు. విద్యార్థుల్లో నేరప్రవృత్తి అలవాటు కాకుండా సమాజంలో అందరూ బాధ్యత తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫర్ట్ ఆర్గనైజేషన్ డైరెక్టర్ కారుమూరు విజయ్ కుమార్, కళాశాల ఎన్.ఎస్.ఎస్ బాధ్యులు ఉన్నం రామకృష్ణ, ఎఫర్ట్ ఆర్గనైజేషన్ బాధ్యులు ముత్తారపు కరుణ, అరుణ కుమారి, నర్సమ్మ, గురవమ్మ, రాణి, కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

# ఐ డి ఓ సి కార్యాలయంలో ఘనంగా సెమీ క్రిస్టమస్ వేడుకలు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: డిసెంబర్ 21 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐడిఓసి కార్యాలయ ఉద్యోగుల ఆధ్వర్యంలో శనివారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో ఘనంగా సెమీ క్రిస్టమస్ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత సెమీ క్రిస్టమస్ కేక్ ను కలెక్టర్ కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సెమీ క్రిస్టమస్ వేడుకల్లో పాల్గొనడం ఎంతో ఆనందకరంగా ఉందన్నారు. క్రిస్టమస్ పండుగ శాంతి, సంతోషానికి, త్యాగానికి, ప్రేమ, కరుణకు తార్కాణంగా జరుపుకుంటామన్నారు. క్రీస్తు జీవనగమనం అందరికీ ఆచరణీయమని అన్నారు. క్రిస్మస్ పండుగ రోజును సంతోషంగా, ఆహ్లాదకర వాతావరణంలో కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా జరుపుకోవాలని ఆకాక్షించారు. క్రీస్తు బోధనలు మంచి మార్గంలో నడిపిస్తాయన్నారు. అందరూ ఐకమత్యంతో మెలుగుతూ ఎదుటివారిని క్షమించే గుణాన్ని అలవరచుకోవాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ అందరికీ క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, సిపిఓ సంజీవరావు, ఏవో రమాదేవి మరియు కార్యాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల ఓదార్పు స్ఫూర్తిదాయకం

**- మణుగూరు ఏరియా జిఎం దుర్గం రాంచందర్ ప్రశంస**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: డిసెంబర్ 21 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ఏరియా సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల ఓదార్పు స్ఫూర్తిదాయకమని మణుగూరు ఏరియా జిఎం దుర్గం రాంచందర్ అన్నారు. శనివారం సాయంత్రం జిఎం కార్యాలయ ఆవరణలో జరిగిన ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ పొడుపు గంటి రమేష్ (45)కుటుంబానికి సహోద్యోగుల (ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు మరియు పర్మినెంట్ గార్డులు) ఒక లక్ష ఇరవై ఐదు వేల నాలుగు వందలు ఆర్థిక సహకారం రమేష్ సతీమణి సోమలక్ష్మి, కుమారులు శివకుమార్ , సాయికుమార్ లకు అందజేసే కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. చిరుద్యోగులైన పెద్ద మనసుతో తోటి వారికి సహాయ పడటం అనేది చక్కని మానవత్వం అని ఆయన ప్రైవేట్ సెక్యూరిటీ కార్డులను సింగరేణి సెక్యూరిటీ గార్డులను ఆయన అభినందించారు. ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ శ్రద్ధ చూపాలని ఆయన కోరారు.అదేవిధంగా తండ్రి చనిపోయి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న ఇద్దరు ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు కె ఆర్ కె రాజు కు పదిహేను వేల ఎనిమిది వందలు మరియు కే రామకృష్ణ కు పదిహేను వేల రూపాయలు ముఖ్య అతిథి చేతులు మీదుగా వారి వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ సతీమణి సోమలక్ష్మి మాట్లాడుతూ ఆపదలో ఆదుకున్న అందరికీ కృతజ్ఞతలు తెలిపింది.తన పెద్ద కుమారుడికి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుగా ఉపాధి కల్పించి తమ కుటుంబాన్ని ఆదుకోవాలని చేసిన విజ్ఞప్తికి జీఎం సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ ఓ టు జి ఎం డి శ్యాంసుందర్, ఏరియా అధికార ప్రతినిధి సలగల రమేష్, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ కట్ల శ్రీనివాస్, గుర్తింపు సంఘం నాయకులు వై రామ్ గోపాల్, మేకల ఈశ్వర్,ప్రాతినిధ్య సంఘము నాయకులు వత్సవాయి కృష్ణంరాజు, పిఏ రాంబాబు,విశ్వాస్ యూత్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు యస్ డి నా సర్ పాషా, మంగీలాల్, జమేదారులు దశరథం, రాములు, బి జగన్ నాయక్,సూపర్వైజర్లు రామ్ అవతార్, డి సుధాకర్, షేక్ రబ్బాని షేక్, పి సుధీర్, వి శ్రీనివాస్, ఎన్ సుధాకర్, జె నరసింహారావు, ఏ ప్రవీణ్, పి వీరబాబు, కే సంతోష్, వి సాయిరాం, పి మధుబాబు, తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్ స్థాయిలో ప్రజావాణి

**- ఇబ్రహీంపట్నం ఆర్డిఓ అనంతరెడ్డి...**

మాడ్గుల డిసెంబర్ 21 (నిజం చెపుతాం): ప్రజల సౌలభ్యం కోసం డివిజనల్ స్థాయిలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఇబ్రహీంపట్నం ఆర్డిఓ అనంతరెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం జిల్లాస్థాయిలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా నాలుమూలల నుండి జిల్లా కేంద్రానికి రావడానికి ఇబ్బంది పడుతున్న ప్రజలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ ఆదేశానుసారం ఇకనుండి ప్రతి సోమవారం డివిజనల్ స్థాయిలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి ఆదేశానుసారం ఇబ్రహీంపట్నం ఎంపీడీఓ కార్యాలయంలో ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఫిర్యాదులను స్వీకరించనున్నట్టు ఆయన తెలిపారు.ఈ అవకాశాన్ని ఇబ్రహీంపట్నం డివిజన్ లోని అన్ని మండలాల ప్రజలు వినియోగించుకోవాలని ఆయన సూచించారు.

# అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకుంటున్న అధికారులు...




శేరిలింగంపల్లి, డిసెంబర్ 21( నిజం చెపుతాం ) : -శేరిలింగంపల్లి సర్కిల్-20 పరిధిలోని ఆక్రమ నిర్మాణాలపై అధికారులు కఠిన చర్యలు తీసుకుంటున్నారు. జోనల్ కమిషనర్ ఉపేందర్రెడ్డి ఆదేశాల మేరకు సర్కిల్ పరిధిలోని ఆక్రమ నిర్మాణాలను గుర్తించిన అధికారులు ఏకంగా సీజ్ మంత్రం పాటిస్తున్నారు. శనివారం కొండాపూర్ డివిజన్ పరిధిలోని సిద్ధిక్నగర్లో పోలీసు బందోబస్త్ నడుమ ఏకంగా 10 అక్రమ నిర్మాణాలను సీజ్ చేశారు. ఇప్పటికే గత శనివారం 6 భవనాలను సీజ్ చేసిన విషయం తెలిసిందే. అక్రమ నిర్మాణాలను ఒక్కొక్కటిగా గుర్తించి సమస్యలు తలెత్తకుండా నోటీసులు జారీ చేసి సీజ్ చేస్తున్నట్లు టౌన్ప్లానింగ్ ఏసీపీ వెంకటరమణ తెలిపారు. అనుమతులు లేకుండా భవన నిర్మాణాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. అనుమతులు ఉన్నంత వరకు నిర్మాణాలు చేయాలని, అదనపు అంతస్తులు చేపట్టిన ఇదే తంతు కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ సెక్షన్ ఆఫీసర్ జీషన్, చైన్మెన్ ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# కొత్త గ్రామపంచాయతీల ఏర్పాటుకు ప్రతిపాదనలు

**- మాజీ ఏఎంసి ఛైర్మన్ బట్టు కిషన్ రెడ్డి...**



మాడ్గుల డిసెంబర్ 21 (నిజం చెపుతాం): ప్రజా పాలనలో ప్రజల సౌలభ్యం కోసం మండల కేంద్రంలోని పెద్ద మాడ్గుల, ఇర్విన్ గ్రామపంచాయతీలోని దిల్ వార్ ఖాన్ పల్లి మండలంలో రెండు కొత్త గ్రామ పంచాయతీల ఏర్పాటుకు మండల అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్టు అమనగల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, కోల్కుల పల్లి తాజా మాజీ ఎంపీటీసీ బట్టు కిషన్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలో ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రజలకు ఇచ్చిన హామీలకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన అన్నారు.

# జగిత్యాల జిల్లా ఫీల్డ్ అసిస్టెంట్ అధ్యక్షులుగా గడ్డం రమేష్



డిసెంబర్ 21 బుగ్గారం (నిజం చెపుతాం) తెలంగాణ ఫీల్డ్ అసిస్టెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా వివిధ మండలాల అధ్యక్షులు మరియు తదితర గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్ల సమక్షంలో: ఐ.ఎన్.టి. సి.యు అనుబంధ జగిత్యాల జిల్లా అధ్యక్షులుగా బుగ్గారం మండలం చిన్నపూరు గ్రామానికి చెందిన గడ్డం రమేష్.జిల్లా ప్రధాన కార్యదర్శిగా పొన్నం రాజా గౌడ్. జిల్లా కోశాధికారిగా కాసం సంతోష్ లను ఎన్నుకోవడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గౌడికర్ శ్రీనివాస్ . జిల్లా ఉపాధ్యక్షులు రామడుగు స్వరూప .గోనపల్లి మహేష్. మద్దెల నర్సయ్య.బొజ్జ ప్రకాష్ .బాలరాజు. మల్లేశం. లక్ష్మణ్. తిరుపతి ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులుపాల్గొన్నారు

# డిగ్రీ కళాశాల స్థాయిలో వ్యాయామ విద్యలో ప్రొఫెసర్ ర్యాంకు అందుకున్న సత్య భాస్కర్ రెడ్డి...




నారాయణపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 21 ( నిజం న్యూస్)డిగ్రీ కళాశాల స్థాయి వ్యాయామ విద్య లో నారాయణపేటకు చెందిన సత్య భాస్కర్ రెడ్డి అరుదైన ఘనత సాధించారు. తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ కు సంబంధించి వ్యాయామ విద్యలో మొట్టమొదటి గా ప్రొఫెసర్ పట్టా పొందారు. ఈయన గతంలో నారాయణపేట సూర్యలక్ష్మి డిగ్రీ కళాశాలలో వ్యాయామదర్శకులుగా పనిచేసేవారు. ప్రస్తుతం ఈయన పాలమూరు ఎన్ వి ఎస్ డిగ్రీ మరియు పీజీ కళాశాలకు బదిలీపై వెళ్లారు. శనివారము స్థానిక చిట్టెం నర్సిరెడ్డి మెమోరియల్ డిగ్రీ కళాశాలకు రావడంతో స్నేహితులు, విద్యార్థులు, క్రీడాకారులు మిఠాయిలు తినిపించి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఫిజిక్స్ డిపార్ట్మెంట్ నారాయణ గౌడ్, పె టా టీఎస్ జిల్లా అధ్యక్షుడు వెంకటప్ప, వ్యాయామదర్శకులు కతలప్ప, మౌలాలి, చక్రవర్తి, నవీన్, తులసి, తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ గణితశాస్త్ర దినోత్సవము...

శేరిలింగంపల్లి, డిసెంబర్ 21( నిజం చెపుతాం ):-శేరిలింగంపల్లి నియోజకవర్గం కొండాపూర్ డివిజన్ పరిధిలో గల మాదాపూర్ జిల్లా పరిషత్తు హైస్కూల్ నందు విద్యార్థిని, విద్యార్థులకు గణితశాస్త్ర దినోత్సవ అవగాహన కార్యక్రమాన్ని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గణితశాస్త్ర మేధావి శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పుష్పాంజలి తో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన అవగాహన కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. బసవలింగం అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన హైదరాబాదు కేంద్రీయ విశ్వవిద్యాలయం గణితశాస్త్ర ఆచార్యులు పి . చిరంజీవి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ భారతీయులు సున్నాను, దశాంశ పద్ధతిని ప్రపంచం గణితానికి అందించి గణిత విజ్ఞాన శాస్త్రాభివృద్ధి వేగం పుంజుకోవడానికి కారకులైనారు. ఆధునిక గణిత శాస్త్రవేత్తలు గణితంలో అనేక గ్రంధాలు రచించి గణితశాస్త్రనికి విశేషమైన సేవలు అందించారు. ఆధునిక గణితశాస్త్రవేత్తలలో శ్రీనివాస రామానుజన్ ప్రముఖులు. ఆయన చిన్న వయసులోనే ఆయిలర్ నియమాలు, త్రికోణమితికి చెందిన సమస్యలను సాధించేవారు. జి.ఎస్. కార్ రచించిన 'సినాప్సిస్ ఆఫ్ ఎలిమెంటరీ రిజల్ట్స్ ఇన్ ప్యూర్ మాథమెటిక్స్' అనే పుస్తకములోని ఆల్ జీబ్రా, అనలిటికల్ జామెట్రీకి చెందిన క్లిష్టమైన అనేక సిద్ధాంతాలను ఎవరి సహాయము లేకుండానే రామానుజన్ నేర్చుకున్నారు. బెర్నౌలి సంఖ్యలు, ఆయిలర్ స్థిరాంకము, ఎలిప్టిక్ ఇంటెగ్రల్స్, అనంత లబ్ధాలు, అనంత శ్రేణులపై రామానుజన్ చేసిన పరిశోధనల వల్ల జి. హెచ్. హార్డీ ఆయనను కేంబ్రిడ్జి యూనివర్సిటీకి ఆహ్వానించారు. హార్డీ, రామానుజన్ కలిసి నిరూపించున సిద్ధాంతాలు బహుళ ప్రాచుర్యాన్ని పొందాయి. ఇందుకుగాను శ్రీనివాస రామానుజన్ 'ఫెలో ఆఫ్ ట్రినిటీ కాలేజీ'గా ఎన్నికైన తొలి భారతీయునిగా, 'ఫెలో ఆఫ్ రాయల్ సొసైటీ'గా ఎన్నికైన రెండవ భారతీయునిగా గౌరవం పొందారు. రామానుజన్ భారతదేశానికి తిరిగి వచ్చాక ఈయన జీవిత చరమాంకంలో 'మాక్ తీటా ప్రమేయాల' మీద పరిశోధనలు చేశారు. ఆ పరిశోధనలు ఈనాటి స్ట్రింగ్ సిద్ధాంత సంబంధిత విషయాలపై మెరుగైన అవగాహనకు ఉపయోగ పడుతున్నవి. వీరి జీవితాన్ని ఆధారంగా చేసుకొని ఒక చలనచిత్రం నిర్మింపబడినది. ఆయన జీవితచరిత్ర 'ద మ్యాన్ హు న్యూ ఇన్ఫినిటీ' అనేక భాషలలో తర్జుమా అయింది. తెలుగులో ఆ పుస్తకాన్ని పి.వి. అరుణాచలం 'అనంతం తెలిసిన వ్యక్తి' అనే పేరుతో తర్జుమా చేశారు. శ్రీనివాస రామానుజన్ గణితశాస్త్రానికి చేసిన సేవలను గుర్తించి భారతప్రభుత్వం ఆయన గౌరవార్థం ఆయన జన్మదినమైన డిసెంబరు 22 ను 2012 నుండి జాతీయ గణితశాస్త్ర దినోత్సవముగా ప్రకటించి అమలు చేయుచున్నారు అని తెలిపారు. గణితం అన్ని శాస్త్రాలకు తల్లి వంటిది. గణితశాస్త్రం లేకుండా ప్రపంచం ఏ రంగంలోను ముందంజ వేయలేదు. గణితం మన దైనందిన సమస్యల పరిష్కారంతో పాటు శాస్త్ర, సాంకేతిక, ఆర్థిక, వైద్య, సైబర్ భద్రత, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్సి, ఇంజనీరింగ్, వ్యాపార రంగాలలో మరియు సామాజిక స్థితిగతులను గుర్తించి లెక్కవేయడం ఇలా బహుముఖ రంగాలలో ఉపయోగపడుతూ ఉంది. నేటి విద్యార్థులు రామానుజం జీవితాన్ని ఆదర్శంగా తీసికొని గణితశాస్త్రంలో రాణించాలి అని కోరారు. గణితశాస్త్రంలో ఉపాధి అవకాశాలు కూడా ఎక్కువగా ఉన్నాయి అని తెలిపారు. విద్యార్థులు చెడు అలవాట్లకు (ధూమపానం,



మద్యపానము, మాదకద్రవ్యాల వినియోగం, సోషల్ మీడియా) దూరంగా ఉంటూ విలువలతో కూడిన గుణాత్మక విద్యను అభ్యసించి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించి దేశాభివృద్ధిలో పాలుపంచుకోవాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, అధ్యాపకులు నరోత్తమ రెడ్డి, సత్యనారాయణ, మధుసూదన్ రెడ్డి, అనిల్ కుమార్, మహేందర్ మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కొత్తపల్లి కోటేశ్వరరావు (ఫార్మర్ డిప్యూటీ రిజిస్ట్రార్, అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ) తదితరులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యం...

**- సేల్స్ ఫోర్స్ సాఫ్ట్వేర్ సంస్థ బాధ్యులు దీప్, గౌరవ్**

సంగా రెడ్డి నారాయణ ఖేడ్ ప్రతినిధి డిసెంబర్ 21(నిజం చెపుతాం )ప్రతి ఒక్కరు ఉన్నత విద్యావంతులైతే సమాజ అభివృద్ధిలో తమ వంతు భాగస్వామ్యం అందించే ఆస్కారం ఉంటుందని అలాంటి ఉన్నత విద్యావంతులను తీర్చిదిద్దేది విద్యాలయాలని సేల్స్ ఫోర్స్ సాఫ్ట్వేర్ సంస్థ బాధ్యులు దీప్, గౌరవ్ సెవోద్గం ఫౌండేషన్ బాధ్యులు సంతోష్ చంద్రశేఖర్ ఆచార్య అన్నారు శనివారం నాడు నిజాంపేట్ ర్యాలమడుగు నారాయణఖేడ్ జిల్లా పరిషత్ బాలుర మరియు బాలికల ఉన్నత పాఠశాలలోని 500 మంది విద్యార్థులకు ఆంగ్ల నిఘంటువులు పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్మూల ప్రాంతంలోని విద్యార్థులు శారీరికంగా మానసికంగా సుద్రుడంగా ఉంటారని వారి విద్య ఉన్నతి కోసం దాతల నిరంతర సహకారం అందిస్తే వారు ప్రయోజకులవుతారని అందుకోసం వివిధ సాఫ్ట్వేర్ స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని వారు కోరారు . తమ సంస్థ మరియు సేవోద్గం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ ఆంగ్ల




నిఘంటువులను నాలుగు ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు పంపిణీ చేశామని రాబోవు రోజులో ఈ ప్రాంతంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామన్నారు. పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులను ఉన్నతగా తీర్చిదిద్దే ఉపాధ్యాయులు గొప్పవారన్నారు ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు యాదగిరి, దేవి సింగ్ యాదవ్ రెడ్డి సేవోద్గం ఫౌండేషన్ బాధ్యులు చంద్రశేఖర్ ఆచార్య, ఉపాధ్యాయులు వెంకట్రావు రాజశేఖర్ రాజయ్య వినయ్ కుమార్, హమీద్, మారుతి సెల్ స్పోర్ట్స్ సాఫ్ట్వేర్ ఉద్యోగులు సేవోద్గం ఫౌండేషన్ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు

# ధ్యానం, యోగా చేయడం వలన మానసికంగా శారీరకంగా ప్రశాంతత. ఆర్ ఎస్ ఐ. శివశంకర్..

**- ధ్యానం, యోగ దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలి.**

నారాయణపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 21 ( నిజం న్యూస్)ప్రపంచ ధ్యాన దినోత్సవం సందర్భంగా శనివారం నారాయణపేట జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో పతాంజలి యోగ సమితి సభ్యులు ఆర్ముడు రిజర్వ్ పోలీసులకు యోగ ధ్యానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ఐ శివశంకర్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా నిత్యం బిజీ బిజీగా ఉండే అధికారులు, సిబ్బంది నిత్యం ధ్యానం, యోగా సాధన తో తమ ఆరోగ్యం పై పట్టు సాధించవచ్చు అన్నారు. ధ్యానం చేయడం వల్ల శారీరకంగా



మానసికంగా ప్రశాంత లభిస్తుందని, ఆరోగ్యంగా ఉన్నప్పుడే విధులు సక్రమంగా నిర్వర్తించగలమని తెలిపారు. కావున ధ్యానాన్ని యోగాన్ని దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని తెలిపారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆర్గనైజర్ గద్దె అంజనేయులు మాట్లాడుతూ మనమందరం కలిసికట్టుగా జీవితాలను మార్చుదాం అని ప్రతి ఒక్కరూ ప్రతి రోజు ధ్యానం, యోగ చేయాలని ధ్యానం చేయడం వల్ల కలిగే ఉపయోగాల గురించి, ధ్యానం ఏ విధంగా చేయాలి, ఎప్పుడు చేయాలి, నియ నిబంధనలు తదితర అంశాల గురించి అధికారులకు సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్మ్డ్ రిజర్వు పోలీసులు, పతాంజలి యోగ సమితి సభ్యులు యశ్వంత్, రాజు తది తరులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి...

**- బీజేపీ నేత నాగురావు నామాజి.**

నారాయణపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 21 ( నిజం న్యూస్)గత పది రోజులుగా నారాయణపేట జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్క్ ధర్నా సెంటర్లో సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల శిబిరాన్ని శనివారం బిజెపి రాష్ట్ర నాయకుడు నాగురావు నామాజి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి రఘురామయ్యా గౌడ్,రఘువీర్ యాదవ్,వెంకట్రాములు, కెంచి శ్రీనివాసులు, టీడీపీ నేత ఓంప్రకాష్ లు వారికి సంఘీభావాన్ని తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నేత నాగురావు నామాజీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసే విధానంలో రాష్ట్ర ప్రభుత్వాలకి పూర్తి స్వేచ్ఛనిచ్చాయని కావున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని అంతవరకు వారికి పేస్కేల్ అమలు చేయాలని అలాగే ఈ కస్తూర్బా పాఠశాలలో బడుగు బలహీన వర్గాల పిల్లలు మరియు అనాధ పిల్లలు చదువుకుంటారని ఉద్యోగుల ఉద్యమంతో విద్యార్థినిలు గత కొన్ని రోజులుగా చదువుకు దూరం అయ్యారని కావున ఆ పిల్లలకు చదువు అందే విధంగా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే కావున సమ్మె లో ఉన్న సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసే విషయంలో తొందరగా ఒక నిర్ణయం తీసుకోవాలని కోరారు.బీజేపీ నారాయణపేట జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులు చాలీచాలని జీతాలతో విధులు నిర్వహిస్తున్నారని వారు శ్రమ దోపిడీకి గురవుతున్నారని కావున ప్రభుత్వం వారి యొక్క డిమాండ్లను సమీక్షించి వారిని రెగ్యులరైజ్ చేయాలని కోరారు అలాగే ఇన్ని రోజులుగా వాళ్ళు సమ్మె చేస్తున్న పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందని ఆయన అన్నారు.పదవ రోజు సమ్మెలో ఉన్న ఉద్యోగులకు అయ్యవారి పల్లి మాజీ సర్పంచ్ రాఘవేందర్ రెడ్డి మధ్యాహ్న భోజన వసతి కల్పించారు.ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు పెద్దమొత్తంలో పాల్గొన్నారు.




# మ్యాథ్స్ డే నిర్వచించిన నారాయణ పాఠశాల







నారాయణపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 21 ( నిజం న్యూస్)నారాయణ పాఠశాలలో నేడు గణిత శాస్త్ర దినోత్సవం నిర్వహించారు ఆదివారం పాఠశాల సెలవు ఉన్నందున ఒక్క రోజు ముందుగా పాఠశాలలో విద్యార్థుల ఉత్సాహంగా నిర్వహించారు. శ్రీనివసరమనిజన్ జన్మదినం సందర్భంగా గణిత శాస్త్ర దినాన్ని ప్రతి సంవత్సరం 22 డిసెంబరు నాడు నిర్వహిస్తారు. ఈ కార్ర్యమంలో పాఠశాల ప్రిన్సపాల్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు.




# గిత్యాల ఆల్ఫోర్స్ స్కూల్లో ఘనంగా మ్యాథమెటిక్స్ డే సంబరాలు




జగిత్యాల, డిసెంబర్ 21( నిజం చెపుతాం ) జగిత్యాల జిల్లా కేంద్రంలోని విద్యానగర్ ఆల్ఫోర్స్ స్కూల్లో జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పిల్లలు తయారుచేసిన గణిత పరికరాలను చూసి తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్,టీచర్స్ మరియు తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేశారు.